www.truepointnews.com
ESTD 2024
PointNewsDaily
pointnewsdaily
ARN No: T/TG/2024/1040
Vol.I ISSUE 273
*Air Surcharge Extra Applicable

# పాయింట్

Published From : Vijaywada - Hyderabad - Delhi - Bengaluru
ఆదివారం 13, జూలై, 2025 | పేజీలు :12

# వైసీపీ వ్యూహం వికసిస్తుందా? వికటిస్తుందా?

### 2014 – 2019లోనూ ఇదే తంతు
### పాత ఫార్ములా వర్క్ అవుట్ అవుతుందా?

**సుమంత్ జంగం టీపీఎన్ ప్రతినిధి:**



దూకుడు చూపించాలి.. ఏమీ లెక్క చేయకూడదు.. ఏమనుకుంటే అదే మాట్లాడేయాలి.. సినిమాల పేర్లతో హింస కూడా బొమ్మల్లో చూపించాలి.. అది కింది స్థాయి కార్యకర్తలు, నేతలతో చేయించి.. పెద్దస్థాయి వాళ్లతో అయితే ఏంటి? ఇందులో తప్పేంటి? అనిపించాలి. ఇదే వ్యూహం ఇప్పుడు వైసీపీ ఫాలో అవుతుంది. రప్పారప్పాతో మొదలైంది ఇది. చీకట్లో కన్ను కొట్టి.. తెలియకుండా వేసేయాలి దాకా వెళ్లింది. ఇలా చేస్తే గాని కూటమి ప్రభుత్వం పెడుతున్న కేసులకు భయపడకుండా ఉంటారు... అలాగే పార్టీని వదిలి వెళ్లిపోయే నేతలను చూసి కంగారు పడకుండా ఉంటారు.. ఇదే స్ట్రాటజీ. ఈ స్ట్రాటజీ పని చేస్తుందా?

**కొంతవరకు పని చేసిందా?**

అంటే కొంతవరకు పని చేసిందనే చెప్పాలంటున్నారు కొందరు రాజకీయ విశ్లేషకులు. మన పని అయిపోయింది.. ఇక మళ్లీ వస్తామో రామో .. ఎదురు తిరిగితే కేసులు పెడతారేమో.. ఇలాంటి భయాలను వైసీపీ కేడర్ దాదాపు 70 శాతం వరకు వదిలేసింది. జగన్ దూకుడు చూసి.. అడ్డంగా తిరిగి మాట్లాడే విధానం చూసి వారికి ధైర్యం వచ్చింది. అవును ఇంతకన్నా ఏం చేస్తారు.. మళ్లీ మన ప్రభుత్వం వస్తుంది.. అప్పుడు చూసుకుందాం అనే ధోరణిలోకి వెళ్లిపోయారు. ఇది ప్రస్తుతానికి బాగున్నట్లు వైసీపీకి కనపడినా.. అసలు సమస్య వేరే ఉంది.

**2014 – 2019 లోనూ ఇదే తంతు**

2014లో ఓడిపోయినప్పటి నుంచి కూడా వైసీపీ ఇదే విధంగా వెళ్లింది. ఏదో ఒక అంశం దొరకగానే దానిని పెద్ద ఇష్యూ చేయడం.. దాని కోసం నిజాలతో పాటు అబద్ధాలు కూడా చెప్పేయడం లాంటివి చేసుకొచ్చారు. జరిగేది రూపాయి అయితే ఏదో వంద రూపాయల్లో జరిగిపోతున్నట్లు కలర్ ఇవ్వడం లాంటి వ్యూహాలు ఫాలో అయ్యారు. సోషల్ మీడియాను బాగా యాక్టివేట్ చేసి ఐప్యాక్ ముందు పెట్టి.. చాలా ప్రచారాలు చేశారు. టీడీపీ ప్రభుత్వంపై వ్యతిరేకత రావడంతో.. అవన్నీ వర్కవుట్ అయ్యాయి. ప్రజలు 2019లో జగన్ కు అవకాశం ఇచ్చేశారు.

**అసలు నష్టం వేరే**

201419లో అన్నీ నమ్మిన జనం.. 2019 తర్వాత మేలుకున్నారు. అందుకే పర్సంటేజీలు మారాయి.. ఓటింగ్ మారింది.. జగన్ ఓడిపోయారు. అదేమంటే 11 సీట్లు అయినా 40 శాతం ఉందంటున్నారు. మరి టీడీపీ కూడా 2019లో అంతేగా 21 ఉన్నా అదే రేంజులో పర్సంటేజి ఉంది. మళ్లీ జగన్ గెలవాలంటే పది శాతం అయినా షిఫ్టింగ్ అవ్వాలి. అది జరగాలంటే ఈ ఎత్తుల జిత్తులు వర్కవుట్ అయ్యేలా లేవని విశ్లేషకులు అంటున్నారు. పైగా ఈ వైఖరితోనే చిరాకు పడ్డ జనమంతా అబ్బా ఈ జగన్ మారలేదు.. మళ్లీ వస్తే .. ఆ ట్రంప్ మళ్లీ వచ్చి ఎంత రచ్చ చేస్తున్నాడో అలాగే ఉంటుందని కామెంట్లు చేస్తున్నారు. ట్రెండ్ ఇలాగే ఉంటే.. పది శాతం షిఫ్ట్ అవదు.. అప్పుడు రేపు సీట్లు కాస్త పెరుగుతాయేమో గాని అధికారం చేతికి రాదు. అధికారం కోసం కాకుండా నిజాయితీగా జనం కోసం పని చేయడం.. తప్పులు చేసిన సొంత మనుషులను వెనకేసుకురాకుండా ఉండటం.. కేసులు పెట్టి అరెస్టులు అయినా ఏమీ చేయలేదని బొంకే వ్యవహారాలు మానుకోవడం లాంటివి చేస్తేనే అది వర్కవుట్ అవుతుందని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. కూటమి ఎక్కడ ఫెయిలవుతుందో అది సరిగ్గా చెప్పగలిగేలా ఉండాలి.. తాము కూడా ఫెయిలైన విషయాలే ముందుకు వస్తే తప్పు చేశామని ఒప్పుకుని ఇప్పుడు సరి చేయండని అడిగేలా ఉండగలగాలి అంటున్నారు. మరి జగన్ ఏం చేస్తారో చూడాలి?

**మళ్లీ అదే పాత ఫార్ములా**

ఇప్పుడు 2024లో ఓడిపోయిన దగ్గర నుంచి మళ్లీ అదే ఫార్ములా ఫాలో అవుతున్నట్లు కనిపిస్తోంది. అసలైన ప్రజల సమస్యలు కాకుండా.. పబ్లిసిటీ వచ్చేవి.. లేదంటే ఉద్రిక్తత రేపేవి చూసుకుంటున్నారు. ప్రజల సమస్యను తెలుసుకోవడానికి కాకుండా టెన్షన్ క్రియేట్ చేసి.. రాష్ట్రమంతటి దృష్టి దానిపై పడేలా చేసి.. వైసీపీ ఇంకా బలంగానే ఉందనే విషయం చెప్పాలని ప్రయత్నిస్తున్నారు. తమకు 40 శాతం ఓటింగ్ ఉందనే విషయాన్ని నొక్కి చెబుతున్నారు. నిజంగానే ఆ 40 శాతం మాత్రం వైసీపీ పికప్ అవుతుంది.. జగనన్న పని అయిపోలేదు.. మళ్లీ వస్తాడు అనే ఆలోచనల్లోకి వెళుతున్నట్లే కనపడుతున్నారు. ఇక్కడి వరకు అయితే వైసీపీ సక్సెస్ అయింది.



## టీటీడీలో అన్యమత ఉద్యోగుల లెక్క తేలుస్తాం

- బండి సంజయ్ వ్యాఖ్యలతో అన్యమత ఉద్యోగులపై ఎంక్వైరీ
- 590 మంది వేదపండితులకు నెలకు రూ.3వేలు భృతి

**తిరుపతి:**

తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారి భక్తులకు మెరుగైన సేవలను అందించేందుకు తమ ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపడుతోందని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో 590మంది వేద పండితులు నిరుద్యోగులుగా ఉన్నారని.. వారికి నెలకు రూ.3 వేల భృతి ఇవ్వాలని నిర్ణయించినట్లు మంత్రి ఆనం తెలిపారు. తిరుమల మిగతా 2లో..



## మాజీ మంత్రి పేర్నినానిపై కేసు

- హింసను ప్రేరేపించాలా మాట్లాడారంటూ టీడీపీ ఫిర్యాదు
- అవనిగడ్డ పోలీస్ స్టేషన్‌లో కేసు

**అవనిగడ్డ:**

వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నానిపై కేసు నమోదు అయింది. పామర్రు, అవనిగడ్డ నియోజకవర్గాల్లో జరిగిన వైసీపీ సమావేశాల్లో ఆయన చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు ఈ కేసుకు కారణమయ్యాయి. పేర్ని నాని తన ప్రసంగంలో, "రప్పా రప్పా అని కేకలు వేయడం కాదు... చీకట్లో కన్ను కొడితే పని అయిపోవాలి. ఏదైనా చేయాలంటే నిశ్శబ్దంగా చేయండి, అరవకండి" అని అన్నారు. ఈ ప్రసంగం సోషల్ మీడియాలో వైరల్ మిగతా 2లో..




## రాష్ట్రానికి స్వచ్ఛ సర్వేక్షణ అవార్డులు

**అమరావతి:**

ఏపీలోని 5 నగరాలు 'స్వచ్ఛ సర్వేక్షణ్' అవార్డులకు ఎంపికయ్యాయి. కేంద్ర ప్రభుత్వం తాజాగా ఈ ఏడాది 'స్వచ్ఛ సర్వేక్షణ్' అవార్డులను ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి, రాజమండ్రి నగరాలు పరిశుభ్రత విషయంలో ఉత్తమ ప్రదర్శన కనబరిచినందుకు ఈ అవార్డులకు ఎంపికయ్యాయి. ఇందులో విశాఖ నగరానికి 'స్పెషల్ కేటగిరీ మినిస్టీరియల్' అవార్డు దక్కగా... విజయవాడ, గుంటూరు, తిరుపతి నగరాలు 'స్వచ్ఛ సూపర్ లీగ్ సిటీస్' కేటగిరీలో ఎంపికయ్యాయి. రాజమండ్రి నగరం రాష్ట్రస్థాయి మినిస్టీరియల్ అవార్డుకు ఎంపికైంది. ఈ నెల 17 న ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మిగతా 2లో..



## ఢిల్లీకి సీఎం చంద్రబాబు

### ఈ నెల 15, 16వ తేదీల్లో కేంద్రమంత్రులతో భేటీలు
### రాష్ట్రంలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర నిధులపై చర్చ

**అమరావతి:**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. ఈ నెల 15, 16వ తేదీల్లో దేశ రాజధాని ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ సహా వేర్వేరు కార్యక్రమాలకు ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. రాష్ట్రంలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర నిధులపై సీఎం వారితో చర్చించనున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయ, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ తదితరులతో సీఎం తన ఢిల్లీ పర్యటనలో భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా వేర్వేరు అంశాలపై సీఎం కేంద్ర మంత్రులతో చర్చించనున్నారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన పనుల గురించి కూడా ఆయా మంత్రిత్వ శాఖతో సీఎం చర్చలు జరుపనున్నారు.

జులై 15వ తేదీ ఉదయం అమరావతి నుంచి ఢిల్లీ వెళ్లనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్యాహ్నం కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ కానున్నారు. అదే రోజు కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్, ఢిల్లీ మెట్రో రైల్ ఎండీలతోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు. సాయంత్రం 4.30 గంటలకు ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం లైబ్రరీలో జరుగనున్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని సీఎం ప్రసంగించనున్నారు. జులై 16వ తేదీన కేంద్ర కార్మిక ఉపాధి కల్పనా మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. అనంతరం నార్త్ బ్లాక్ లో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా భేటీ కానున్నారు. సాయంత్రం భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించే బిజినెస్ కాన్ఫరెన్స్ కు ముఖ్యమంత్రి హాజరవుతారు. 17వ తేదీ ఉదయం 9.30 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ నుంచి అమరావతి బయలుదేరుతారు.




## గుడివాడలో ఫ్లెక్సీ వార్.. టెన్షన్ టెన్షన్

### వైసీపీ ఫ్లెక్సీలు చించేసిన టీటీపీ
### బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ సమావేశం ఏర్పాటు చేసిన వైసీపీ

**లింగవరం:**

గుడివాడలో తీవ్ర ఉద్రిక్తత పరిస్తితి ఏర్పడింది. వైసీపీ, టీడీపీ మధ్య ఫ్లెక్సీ వార్ మరింత ముదిరింది. పరస్పరం వ్యతిరేకించుకుంటూ ఇరు కార్యకర్తలు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఇది చినికి చినికి వార్‌గా మారింది. వైసీపీ ఫ్లెక్సీలను టీడీపీ కార్యకర్తలు చించివేశారు. అనంతరం ఆందోళనకు దిగారు. దీంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ క్రమంలో నాగవరప్పాడు దగ్గర జడ్పీ చైర్ పర్సన్ హారిక కారు ధ్వంసం చేశారు. వైసీపీ సమావేశానికి కే కన్వెన్షన్ వైపు వెళ్తుండగా ఆమె కారును అడ్డుకున్నారు. అనంతరం కారుపై దాడి చేశారు. దీంతో వైసీపీ మిగతా 2లో..

# జనసేన నుంచి వినూత బహిష్కరణ.. డ్రైవర్ హత్యకు కారణం అదేనా?

- డ్రైవర్ హత్య కేసులో వినూత దంపతులు
- పార్టీ నుంచి బహిష్కరించిన జనసేన
- చైన్నై సమీపంలోని నదిలో రాయుడి మృతదేహం
- సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితుల గుర్తింపు
- వినూత దంపతులు, మరో ముగ్గురి అరెస్ట్

**శ్రీకాళహస్తి:**



జనసేన పార్టీ ఇన్ చార్జ్ కోటా వినూత డ్రైవర్ హత్య కేసు సంచలనంగా మారింది. ఈ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న వినూతను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్టు జనసేన ప్రకటించింది. ఇందుకు సంబంధించిన లేఖను పార్టీ అధిష్టానం విడుదల చేసింది. గత కొంతకాలంగా ఆమెను పార్టీకి దూరంగా ఉంచినట్టు వెల్లడించింది. చెన్నైలో జరిగిన ఓ హత్య కేసులో ఆమెపై ఆరోపణలు పార్టీ దృష్టికి వచ్చాయని.. ఈ క్రమంలో వినూత కోటను పార్టీ నుంచి బహిష్కరించినట్టు జనసేన ప్రకటించింది.

**వినూత దగ్గర పీఏ, డ్రైవర్ గా రాయుడు**

వినూత, చంద్రబాబు దంపతుల వద్ద శ్రీకాళహస్తి నియోజకవర్గం బొక్కలసంపాలెం గ్రామానికి చెందిన యువకుడు సీహెచ్ రాయుడు గత 15 ఏళ్లుగా డ్రైవర్‌గా, పీఏగా పనిచేస్తున్నాడు. అయితే జూన్ 21న డ్రైవర్ రాయుడు చేసిన ద్రోహానికి విధుల నుంచి తొలగిస్తున్నట్లు ఇటు పేపర్‌లో, సోషల్ మీడియాలో వినూత పోస్టు చేశారు. ఇక మీదట శ్రీనివాసులుకి, తమకు ఎలాంటి సంబంధం లేదని ప్రకటించారు.

**వినూత సహా ఐదుగురు అరెస్ట్**

డ్రైవర్ రాయుడు హత్య కేసులో జనసేన పార్టీకి చెందిన కోట వినూత దంపతులతోపాటు మరో ముగ్గురు.. మొత్తం ఐదుగురి పాత్ర ఉందని గుర్తించి వారిని అరెస్ట్ చేసినట్టు చైన్నై పోలీసులు ప్రకటించారు. ముందుగా ఈనెల 8న డ్రైవర్ రాయుడి డెడ్ బాడీ చెన్నై సమీపంలోని కూవం నదిలో పోలీసులకు దొరికింది. యువకుడి చేతి మీద జనసేన గుర్తుతో పాటు వినూత పేరు ఉండడంతో చెన్నై పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. ఈ కేసు వివరాలను చెన్నై పోలీస్ కమిషనర్ అరుణ్ వివరాలు వెల్లడించారు. సెవెన్ హిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాలువ వద్ద నాలుగు రోజుల క్రితం మృతదేహం కనిపించిందని.. ఈ నెల 8న చెన్నైలోని ఎంఎస్ నగర్ హౌసింగ్ బోర్డ్ వెనుక ఉన్న కూవం నది కాలువలో రాయుడు మృతదేహాన్ని గుర్తించామన్నారు. నిందితులు కారులో శవాన్ని తీసుకువచ్చి అక్కడ పడేసినట్లు సీసీ ఫుటేజ్ ఆధారంగా గుర్తించామని చెప్పారు. అక్కడ కనిపించిన కారు వివరాల ఆధారంగా నిందితుల వివరాలను గుర్తించామని తెలిపారు.

**ప్రత్యర్థులకు సమాచారం ఇచ్చాడనే హత్య?**

మరోవైపు డ్రైవర్ రాయుడు ఇటీవల కాలంలో ప్రత్యర్థుల దగ్గర డబ్బు తీసుకుని సమాచారం వారికి ఇస్తున్నారన్న కారణంతో అతడిని విధుల నుంచి తొలగించామని వినూత దంపతులు చైన్నై పోలీసుల విచారణలో చెప్పినట్టు సమాచారం. అయితే సీసీ ఫుటేజీ సహా పక్కా ఆధారాలు చూపించడంతో హత్య నేరాన్ని అంగీకరించినట్టు తెలుస్తోంది. వినూత దంపతులు పక్కాగా ప్లాన్ చేసి మరో ముగ్గురి సహాయంతో కాళహస్తిలోని గోడాన్‌లో రాయుడిని టార్చర్ చేసి చంపారు. అనంతరం రాయుడి మృతదేహాన్ని వారి వాహనంలోనే చెన్నై దగ్గరకు తీసుకెళ్లి పడేసినట్టు పోలీసులు గుర్తించారు.

శ్రీకాళహస్తి ఘటనపై చెన్నై నగర పోలీస్ కమిషనర్ అరుణ్ మీడియాతో మాట్లాడారు. సెవెన్ హిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాలువ దగ్గర నాలుగు రోజుల క్రితం మాకు ఒక మృతదేహం లభించిందని చెప్పారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామన్నారు. సీసీ ఫుటేజ్ ద్వారా మృతదేహాన్ని తీసుకువచ్చిన కారును గుర్తించామన్నారు. జనసేన పార్టీకి చెందిన వినూత కోటతో పాటు మొత్తం ఐదుగురు ఈ హత్యలో పాల్గొన్నారు.. వీరు నేరాన్ని అంగీకరించారని చెప్పారు. తమ రాజకీయ ప్రత్యర్థులకు డ్రైవర్ రాయుడు కీలక సమాచారాన్ని రహస్యంగా చేరవేసేవాడనే కారణంగానే అతన్ని హత్య చేసినట్లు నిందితులు చెప్పారన్నారు పోలీస్ కమిషనర్. వైద్య అవసరాల కోసం తరచుగా చెన్నైకి వచ్చేవారని, ఈ రూటు బాగా తెలిసినందువల్లే మృతదేహాన్ని ఇక్కడ వరకు తీసుకొచ్చి పడేసామని నిందితులు విచారణ చెప్పారన్నారు.

ఈ కేసులో మరింత దర్యాప్తు జరగాల్సి ఉందన్నారు పోలీస్ కమిషనర్.



# రాష్ట్రంలో నిరంకుశ పాలన -జగన్

- నిరసనలు తెలిపితే అక్రమ కేసులా?
- తన ప్రతి పర్యటనలో అక్రమ కేసులు పెడుతున్నారని ఆగ్రహం
- చంద్రబాబు ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేసిన మాజీ సీఎం

**తాడేపల్లి:**

కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలను పోలీసు వ్యవస్థను అడ్డు పెట్టుకుని నులిమేస్తున్నారని ఎక్స్ వేదికగా మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజాస్వామికమైన ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతోందని అన్నారు. చంద్రబాబు నిరంకుశ పాలనలో ప్రజల హక్కులు అణచివేయబడుతున్నాయని దుయ్యబట్టారు. చట్టానికి లోబడి నిరసనలు తెలిపినా అక్రమ కేసులు ఎదుర్కోవాల్సి వస్తోందని జగన్ మండిపడ్డారు. "గుంటూరు మిర్చి యార్డులో రైతుల పరామర్శకు వెళ్లినప్పుడు ఒక కేసు పెట్టారు. రామగిరిలో లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లినప్పుడు తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డిపై కేసు పెట్టారు. పొదిలిలో పొగాకు రైతులను పరామర్శించేందుకు వెళితే మూడు కేసులు పెట్టి 15 మందిని అరెస్ట్ చేశారు. పల్నాడులో పోలీసు వేధింపులకు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళితే ఐదు కేసులు నమోదు చేశారు. 131 మందికి నోటీసులు జారీ చేశారు. సినిమా పోస్టర్ ప్రదర్శించిన యువకుడిని జైల్లో పెట్టారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

బంగారుపాళ్యంలో మామిడి రైతులను పరామర్శించడానికి వెళితే ఐదు కేసులు పెట్టి 20 మందిని కస్టడీలోకి తీసుకున్నారని జగన్ మండిపడ్డారు. వారిని అరెస్ట్ చేసినట్టు చూపించలేదని, కోర్టులో హాజరు పరచలేదని అన్నారు. తన ప్రతి పర్యటనలో అక్రమ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెక్ పోస్టులు ఏర్పాటు చేసి రైతులను రానీయకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ఇందుకోసం పోలీసు వ్యవస్థను వాడుకోవడం సరికాదని అన్నారు.

# ఆగస్టు 8 నుంచి ఏపీఎల్ సీజన్4

- ఏపీఎల్ సీజన్ -4 మారుమూల ప్రాంతాల క్రికెట్ క్రీడాకారులకు చక్కటి అవకాశం
- ఈ నెల 14 వ తేదీన రాడిషన్ బ్లూ లో ఏపీఎల్ సీజన్ -4 క్రికెట్ ప్లేయర్స్ అక్షన్
- పీఎల్ మ్యాచులు ఆర్గనైజ్ చేసిన టీమ్ తోనే ఏపీఎల్ -4 నిర్వహణ
- ఏసీఏ ఆధ్వర్యంలో త్వరలో వుమెన్ టీ- ట్వంటీ లీగ్ ఏర్పాటు




**వైజాగ్ :**

గతంలో నిర్వహించిన ఏపీఎల్ మూడూ సీజన్ల కంటే ఏపీఎల్ సీజన్ 4ను చాలా ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్నట్లు ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు , ఏసీఏ సెక్రటరీ, రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు చెప్పారు. ఆంధ్రా ప్రీమియర్ లీగ్ సీజన్4 కి సంబంధించి పూర్తి వివరాలు తెలియజేసేందుకు ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ రావు వెంకట సుజయ్ కృష్ణరంగారావు ,ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ , రాజ్య సభ ఎంపీ సానా సతీష్ బాబు శనివారం నగరంలోని ఏసీఏ వి.డి.సి.ఎ ఇంటర్నెషనల్ క్రికెట్ స్టేడియం లో మీడియా సమావేశం నిర్వహించారు. . క్రికెట్ లో కొత్త టాలెంట్ ను ప్రోత్సహించడానికి ఆంధ్రా ప్రీమియర్ లీగ్ ఒక చక్కటి వేదిక గా నిలుస్తుందని చెప్పారు.

ఆగస్టు 8 నుంచి ప్రారంభం కానున్న ఏపీఎల్ సీజన్4 మ్యాచ్ లు ఐపీఎల్ తరహాలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు. గ్రామీణ ప్రాంతాల్లో వున్న క్రికెట్ ప్లేయర్స్ టాలెంట్ ను వెలికి తీయటానికి ఏపీఎల్ వంటి టోర్నమెంట్ లు దోహదపడతాయన్నారు. గతంలో ఫ్రాంచైజీల ఫీజు 75 లక్షలు వుండగా, ఆ ఫీజు రూ.2 కోట్లకు పెరిగిందన్నారు. ఏపీఎల్ 4 కి 7 ఫ్రాంచైజీ లు ముందుకొచ్చాయని, గతంలో 6 ఫ్రాంచైజీలు మాత్రమే వున్నాయన్నారు. ఏపీఎల్ 3 సీజన్ లో 430 మంది ప్లేయర్స్ వేలంలో పాల్గొనగా, ఇప్పుడు 520 మందికి పూల్ పెంచడం జరిగిందన్నారు. వేలం లో పాల్గొనే ప్లేయర్స్ ను 4 కేటగిరీలో విభజించినట్లు చెప్పారు. ఇందులో గ్రేడ్ ఏ లో 21 మంది, గ్రేడ్ బి లో 112 మంది, గ్రేడ్ సి 378 మంది వుంటారని వివరించారు. ఇండియా క్రికెట్ టీమ్ లో, ఐపీఎల్ లో ఆడిన ప్లేయర్స్ సుమారు 9 మంది టాప్ సీడ్ లో వుంటారన్నారు. ఏపీఎల్ సీజన్ 4 కి సంబంధించిన ప్లేయర్స్ అక్షన్ ఈ నెల 14 వ తేదీన రాడిషన్ బ్లూ లో జరుగుతుందన్నారు. మెయిన్ ప్లేయర్స్ ను ఫ్రాంచైజ్ లు రిటేయిన్ చేసుకున్నాయన్నారు.. గత సీజన్ లో 15 మ్యాచ్ లు జరగ్గా, ఈ సీజన్ లో 21 లీగ్ మ్యాచ్లు, 4 ప్లే ఆఫ్స్ మొత్తం 25 మ్యాచులు జరుగుతాయన్నారు.ఈ ఐపీఎల్ లో వైభవ్ సూర్యవంశీ లాంటి యంగ్ ప్లేయర్స్ ఏ విధంగా ప్రతిభ కనబరిచారో అలాంటి ప్లేయర్స్ నీ వెలికితీసేందుకు ఏపీఎల్ చక్కటి ప్లాట్ ఫామ్ గా ఉపయోగపడుతుందన్నారు. డొమిస్టిక్ క్రికెట్ మ్యాచులు ఆడకుండా ఎంతో మంది క్రికెట్ ప్లేయర్స్ ఐపీఎల్ లో చక్కటి ప్రతిభ చూపించి ఇండియా క్రికెట్ టీమ్ లో స్థానం సంపాదించారు. అలాగే ఏపీఎల్ లో కూడా ప్రతిభ చూపించిన క్రికెట్ ప్లేయర్స్ కు ఆంధ్రా క్రికెట్ టీమ్ ఆడే రంజీ మ్యాచ్ లో అవకాశం కల్పిస్తామన్నారు. ఈ ఏపీఎల్ మ్యాచులు ఒక ప్రముఖ ఛానెల్ లో లైవ్ ప్రసారం చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

అనంతరం ఏసీఏ సెక్రటరీ, రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు మాట్లాడుతూ ఏపీఎల్ సీజన్ 4 లో జరగబోయే 25 మ్యాచులు వైజాగ్ స్టేడియంలోనే జరుగుతాయన్నారు. వచ్చే ఏడాది మంగళగిరి, వైజాగ్ , కడప స్టేడియాల్లో ఏపీఎల్ మ్యాచులు ప్రాంతాల వారీగా నిర్వహిస్తామన్నారు. ఏపీఎల్ లో క్రికెట్ ప్లేయర్స్ కి ఆడే ఛాన్స్ ఎక్కవగా రావటం కోసం మ్యాచులు పెంచటం జరిగిందని, అలాగే ఏపీఎల్ లో ఆడే క్రికెట్ ప్లేయర్స్ ను ప్రోత్సహించేందుకు కొత్తగా నాలుగైదు అవార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఐపీఎల్ నిర్వహించిన టీమ్ తో ఏపీఎల్ 4 ఆర్గనైజ్ చేయిస్తున్నట్లు చెప్పారు. ప్రైజ్ మనీ కూడా భారీగానే వుంటుందన్నారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ తరుపున రాబోయే ఐపీఎల్ సీజన్ లో వైజాగ్ కి మరిన్నీ మ్యాచులు తీసుకు రావటానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. వైజాగ్ క్రికెట్ గ్రౌండ్ లో మార్చి నెలలో రెండు ఐపీఎల్ మ్యాచ్ లు ఆడిన క్రికెట్ ప్లేయర్స్ అందరూ స్టేడియం బాగుందని చెప్పటంతో ఎక్కువ మ్యాచులు రావటానికి అవకాశం వుందన్నారు. ఈ స్టేడియంలో ఐసీసీ వుమెన్ వరల్డ్ కప్ కి సంబంధించి 5 క్రికెట్ మ్యాచులు, డిసెంబర్ లో ఇండియా వర్సెస్ సౌతాఫ్రికా వన్డే మ్యాచ్, జనవరిలో ఇండియా వర్సెస్ న్యూజిలాండ్ టీ ట్వంటీ మ్యాచ్ జరగనున్నట్లు తెలిపారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ లోని మహిళ క్రికెట్ ప్లేయర్స్ ను కూడా ప్రోత్సహించాలనే ఉద్దేశ్యం తో ఏసీఏ తన సొంత నిధులతో ఆంధ్రా క్రికెట్ వుమెన్ టీట్వంటీ లీగ్ మ్యాచులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ షెడ్యూల్ త్వరలో విడుదల చేస్తామన్నారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ క్రికెట్ ప్లేయర్స్ కు అన్ని రకాల సదుపాయలు కల్పించి క్రికెట్ లో రాణించేందుకు ప్రోత్సాహం అందిస్తుందన్నారు. ఈ ఏడాది ఏసీఏ నుంచి ఐపీఎల్ కి ఏడెనిమిది మంది క్రికెట్ ప్లేయర్స్ వెళ్లటం జరిగిందని, వచ్చే ఏడాది ఐపీఎల్ కి 15 మందిని పంపించాలనే లక్ష్యంతో ఏసీఏ కృషి చేస్తోందన్నారు. ఈ సమావేశంలో ఏసీఏ ఉపాధ్యక్షుడు పి.వెంకట రామ ప్రశాంత్, ఏసీఏ కోశాధికారి దండమూడి శ్రీనివాసరావు , కౌన్సిలర్ దంతు గౌరు విష్ణు తేజ్ లతో తదితరులు పాల్గొన్నారు.

# సెల్ఫీ పేరుతో భర్తను నదిలో తోసిన భార్య! వీడియో వైరల్!!



బావా! సెల్ఫీ దిగుదామా అంటూ భార్య వయ్యారం ఒలకబోసింది. అయ్యో అదెంత సేపు పని అంటూ పోలోమని ఫాలో అయ్యాడు ఆ అమాయక భర్త. భార్య చెప్పిందని ఆశతో ఫోన్ తీసుకుని నది దగ్గరగా వెళ్లి మరీ ఫోటోలకు ఫోజులిచ్చాడు. ఇంతలో భార్య ఊహించని ట్విస్ట్ ఇచ్చింది. గ్రామానికి సమీపంలో ప్రవహిస్తున్న కృష్ణా నది వద్ద భర్త తాయప్పను సెల్ఫీ తీసుకుందామని భార్య చిన్ని నదికట్ట వద్దకు తీసుకెళ్లింది. సెల్ఫీ దిగుదామని పిలిచి, భర్తను నదిలో తోసిన సంఘటన రాయచూరు జిల్లా శక్తినగర్ మండలం కాద్లూరులో కలకలం రేపుతోంది. అక్కడ సెల్ఫీ తీసుకునే నెపంతో భర్తను భార్య కావాలనే నదిలో తోసేసింది.

అసలే..అతనికి ఈతకూడా రాదు. నదిలో నీళ్ల ప్రవాహం కూడా ఎక్కువగా ఉంది. దీంతో అతను కొద్దిదూరం కొట్టుకుని పోయాడు. ఊహించని ఈ దాడి కారణంగా తాయప్ప నదిలో కొట్టుకుపోతూ బయటపడేందుకు తీవ్రంగా యత్నించాడు. ఇంతలో అతని లక్ బాగుండీ.. కాళ్లతో నిలబడేందుకు బండరాళ్లు దొరికాయి . వాటిని పట్టుకున్నాడు. గట్టిగాఅరుస్తుండటంతో ఆ మార్గంలో వెళ్తున్న వారు కొంత మంది అతడి వైపుకి తాడు విసిరారు. అయితే సమయస్ఫూర్తితో స్పందించిన గ్రామస్థులు తాడు సహాయంతో తాయప్పను నది నుంచి బయటకు నెమ్మదిగా లాగి ప్రాణాలు కాపాడారు. ఈ క్రమంలో అతను తాడు, మనుషుల సాయంతో బ్రిడ్జి మీదకు వచ్చాడు. ఆ తర్వాత తన భార్య తనను హత్య చేసేందుకు ప్రయత్నించిందని ఆమెతో గొడవకు దిగాడు.

తీరా బయటకి వచ్చాక ఎలా పడిపోయావని అడిగ్గానే ఆ భర్త జరిగిన తతంగమంతా పూసగుచ్చినట్లు తన కుటుంబసభ్యులకు ఫోన్ లో వివరిస్తున్న వార్త వీడియో చూసిన నెటిజన్లు ఖంగుతింటున్నారు. ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్గా మారింది.తనను నదిలో తోసిందని ఆరోపిస్తున్న తాయప్ప, ఇది పథకం ప్రకారం పన్నిన కుట్రగా భావిస్తున్నాడు. తన భార్యే ప్రస్తుతం ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఎందుకు ఆమె ఇలాంటి పని చేసిందన్న దానిపై విచారణ కొనసాగుతోంది. మనుషుల మధ్య నమ్మకం రోజురోజుకూ తగ్గిపోతున్న సమాజంలో, భార్య భర్తల మధ్య జరిగే సంఘటనలు కొన్నిసార్లు ఆశ్చర్యకరమే కాకుండా ప్రమాదకరంగా కూడా మిగులుతున్నాయనడానికి ఈ ఘటన ఓ నిదర్శనం.

# గుడివాడలో ప్లెక్సీ వార్.. టెన్షన్ టెన్షన్

**మొదటిపేజీ తరువాయి**

కార్యకర్తలు కూడా నాగవరప్పాడు జంక్షన్ వద్దకు వెళ్లేందుకు యత్నించారు. అటు టీడీపీ నేతలు కూడా కన్వెన్షన్ వైపు దూసుకెళ్లారు. దీంతో పోలీసులు ఇరు పార్టీల కార్యకర్తలను అడ్డుకున్నారు. ఈ వివాదం సర్దుమనిగేవరకూ గుడివాడలో భారీ బందోబస్తు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా పోలీసులు భారీగా మోహరించారు. 144 సెక్షన్ విధించారు. నాగవరప్పాడు జంక్షన్ వద్దకు వైసీపీ, టీడీపీ కార్యకర్తలెవరూ రావొద్దని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ క్రమంలో గుడివాడలో ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న భయాందోళనకు సాధారణ ప్రజల్లో నెలకొంది.

సీఎం చంద్రబాబుకు వ్యతిరేకంగా గుడివాడ నియోజకవర్గంలోని లింగవరంలో నియోజకవర్గ స్థాయి సమావేశం జరిగింది. మాజీ మంత్రి కొడాలి నానికి చెందిన కె.కన్వెన్షన్ ఇందుకు వేదికైంది. అదే సమయంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీ ర్యాలీగా నాగవరప్పాడు సెంటర్‌కు చేరుకున్నాయి. ఈ క్రమంలో నాగవరప్పాడు సెంటర్‌లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. వైసీపీ సమావేశానికి ఆహ్వానం పలుకుతూ నాగవరప్పాడు సెంటర్‌లో ఆ పార్టీ నేతలు ప్రత్యేక బ్యానర్లు ఏర్పాటు చేశారు. ఆ సమయంలో టీడీపీ నాయకులు.. 'జై తెలుగు దేశం... గుడివాడ గడ్డ రామన్న అడ్డా..' అని నినాదాలు చేస్తూ గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చిత్రపటానికి పాలాభిషేకాలు చేశారు. టీడీపీ ర్యాలీలోంచి కొందరు నాయకులు వైసీపీ బ్యానర్లను చించేశారు. దీంతో అక్కడ ఘర్షణ వాతావరణం నెలకొంది. కొడాలి నానికి చెందిన కె. కన్వెన్షన్‌లోకి వెళ్లేందుకు టీడీపీ శ్రేణులు ప్రయత్నించారు. విషయం తెలుసుకున్న వైసీపీ నేతలు కె.కన్వెన్షన్ నుంచి బయటకు వచ్చేందుకు ప్రయత్నించారు. అక్కడే ఉన్న డీఎస్పీ ధీరజ్ వినీల్ నేతృత్వంలోని పోలీసులు వారు బయటకు రాకుండా నిలువరించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో నాగవరప్పాడు సెంటర్‌లో పోలీసు బలగాలు మోహరించాయి.




# సిట్ విచారణకు సాయిరెడ్డి డుమ్మా



- ముందుగా నిర్ణయించుకున్న కార్యక్రమాలు ఉన్నాయంటూ సిట్ కు సమాచారం
- విచారణకు వచ్చే తేదీని తెలియజేస్తానన్న విజయసాయి

1విజయవాడ:

ఏపీ లిక్కర్ స్కామ్ కేసు విచారణకు మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి డుమ్మా కొట్టారు. శనివారం ఉదయం 10 గంటలకు సిట్ ముందు విచారణకు విజయసాయి హాజరుకావాల్సి ఉంది. అయితే విచారణకు తాను హాజరుకాలేనని సిట్ అధికారులకు విజయసాయి సమాచారం అందించారు. తనకు ముందుగా నిర్ణయించుకున్న కార్యక్రమాలు ఉన్నందువల్ల విచారణకు హాజరుకాలేకపోతున్నానని... విచారణకు వచ్చే తేదీని తెలియజేస్తానని చెప్పారు. లిక్కర్ స్కాం కేసుకు సంబంధించి ఏప్రిల్ 18న విజయసాయి తొలిసారి సిట్ విచారణకు హాజరయ్యారు. ఆ సందర్భంగా కుంభకోణంలో కీలక సూత్రధారులు, పాత్రధారుల పేర్లను ఆయన వెల్లడించారు. ఇప్పటి వరకు ఈ కేసులో మొత్తం 11 మందిని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. వీరంతా ప్రస్తుతం రిమాండ్ లో ఉన్నారు. మరోవైపు విజయసాయి చేసిన ట్వీట్ వైరల్ గా మారింది. ఎవరైతే కర్మను చేస్తారో వారు అనుభవించక తప్పదు అనేవిధంగా భగవద్గీత శ్లోకాన్ని ఆయన పోస్ట్ చేశారు.

# మాజీ మంత్రి పేర్నినానిపై కేసు

**మొదటిపేజీ తరువాయి**

కావడంతో అవనిగడ్డ నియోజకవర్గంలోని టీడీపీ, జనసేన నాయకులు తీవ్రంగా విమర్శించారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ ఉద్రిక్తతలను పెంచి, హింసను రెచ్చగొట్టే అవకాశం ఉందని వారు హెచ్చరించారు. టీడీపీ నేత కనపర్తి శ్రీనివాసరావు ఈ వ్యాఖ్యలపై ఫిర్యాదు చేశారు. పేర్ని నాని వ్యాఖ్యలు శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఉన్నాయని 'రైస్ స్కామ్‌స్టర్'గా తన ఫిర్యాదులో పేర్కొన్నారు, ఆయన వ్యాఖ్యలు సమాజంలో అరాచకాన్ని సృష్టించవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కేసులో చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.



# టీటీడీలో అన్యమత ఉద్యోగుల లెక్క తేలుస్తాం



**మొదటిపేజీ తరువాయి**

తిరుపతి దేవస్థానం, దేవాదాయశాఖ సంయుక్తంగా నిర్వహించిన సమావేశంలో ఈమేరకు నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. సంయుక్త సమావేశంలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, ఇతర అధికారులతో సమీక్షించి తీసుకున్న నిర్ణయాలను మంత్రి ఆనం వివరించారు. గతంలో సీఎం చంద్రబాబుతో నిర్వహించిన సమీక్షలో ఆలయాలకు సంబంధించిన పలు సమస్యలు మా దృష్టికి వచ్చాయన్నారు. శ్రీవాణి ట్రస్టు నిధులపై నిర్ణయం తీసుకుంటామని బోర్డు చెప్పింది. విజయవాడ దుర్గ గుడికి మరో రోడ్డు వేసేందుకు టీటీడీ సహకారం కావాలన్నారు. టీటీడీ బోర్డులో అన్యమతస్థులు ఉన్న విషయం వాస్తవమన్నారు. బోర్డులో దాదాపు 1000 మంది అన్యమతస్థులు ఉన్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యల నేపథ్యంలో విచారణ కొనసాగుతోందన్నారు. టీటీడీ పరిధిలోని కళాశాలలు, పాఠశాలల్లో 192 పోస్టుల భర్తీపై చర్చించామని ఆనం వివరించారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతామని ఆనం చెప్పారు. సీఎం ఆమోదం పొందిన తర్వాత ఆ నిర్ణయాలను అమలు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని 160 ఆలయాల్లో భక్తులకు దర్శనాన్ని సులభతరం చేశామని, నాణ్యమైన ప్రసాదాలను అందిస్తున్నామని చెప్పారు. 300 ఆలయాలకు ధూప, దీప, నైవేద్యాలకు నిధులు మంజూరు చేశామని తెలిపారు. 200కు పైగా ఆలయాల పునర్నిర్మాణం కోసం కామన్ వెల్ఫేర్ ఫండ్ నుంచి నిధులు మంజూరు చేశామని వెల్లడించారు.

# రాష్ట్రానికి స్వచ్ఛ సర్వేక్షణ అవార్డులు

**మొదటిపేజీ తరువాయి**

మీదుగా మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఈఅవార్డులు అందుకోనున్నారు. 10 లక్షల కంటే ఎక్కువ జనాభా కేటగిరీలో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, 3లక్షల నుంచి 10 లక్షల లోపు కేటగిరీ లో గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, 50 వేల నుంచి 3 లక్షల జనాభా కేటగిరీలో తిరుపతి మునిసిపల్ కార్పోరేషన్ కు అవార్డులు దక్కాయి. స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా నిర్వహించే ఈ సర్వేలో పట్టణాల్లోని పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ, పౌరుల సహకారం, స్థిరమైన పరిష్కారాలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు. విశాఖపట్నం రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నగరాల పౌరులను, స్థానిక సంస్థలను అభినందించింది. స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రాష్ట్రంలో పరిశుభ్రతపై అవగాహనను మరింత పెంచేందుకు దోహదపడతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# ప్రజా సమస్యపై మంత్రి స్పందన.. గంటలో పరిష్కారం

- **ప్రజల సంక్షేమమే మా లక్ష్యం- మంత్రి సత్యకుమార్**
- **ధర్మవరంలో మంత్రి మూడు రోజుల పాదయాత్ర**
- **గాంధీనగర్‌లో పారిశుద్ధ్య సమస్య గంటల్లో పరిష్కారం**

**ధర్మవరం:**

ధర్మవరం పట్టణంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పాదయాత్ర చేస్తున్నారు. శనివారం ఉదయం పట్టణంలోని 18వ వార్డు గాంధీనగర్‌లో మంత్రి పాదయాత్రను కొనసాగించారు. ప్రజల మధ్య నడుచుకుంటూ వెళ్లి స్థానికుల నుండి సమస్యలు నేరుగా విన్నారు. వార్డులోని మహిళలు మరియు కాలనీవాసులు, రైల్వే గేట్ సమీప ప్రాంతంలో చెట్లు, చెత్త పేరుకుపోవడం వల్ల దుర్వాసన వ్యాపించడం, దోమల తీవ్రత



పెరగడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయని, చిన్నపిల్లలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని మంత్రికి కంప్లైంట్ చేశారు. సమస్యపై వెంటనే స్పందించిన మంత్రి సత్యకుమార్ యాదవ్, రెండు గంటలలోపు అక్కడ జెసిబి వాహనం పంపించి చెత్తను పూర్తిగా తొలగింపజేశారు. ప్రజల ఆరోగ్యం తమకు ముఖ్యమని, ఇలాంటి సమస్యలను నిర్లక్ష్యం చేయబోమని మంత్రి స్పష్టం చేశారు. అలాగే గాంధీ నగర్‌లో పార్కు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పాదయాత్రలో భాగంగా వచ్చిన ప్రజా విజ్ఞాపనను గంటల వ్యవధిలోనే పరిష్కరించినందుకు మంత్రి సత్యకుమార్ యాదవ్‌కి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆరోగ్యానికే తొలి ప్రాధాన్యత ఇస్తామని.. ఏ చిన్న సమస్య తలెత్తినా వెంటనే తనను సంప్రదించాలని ధర్మవరం పట్టణ ప్రజలకు సూచించారు. సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

# పేర్నినాని వ్యాఖ్యలపై టీడీపీ గరంగరం

- **పేర్నినానిపై కొనకళ్ల, బోడే ప్రసాద్ ఫైర్**
- **జగన్ దగ్గర మెప్పుకోసమే పేర్ని ఇలా మాట్లాడరంటూ మండిపాటు**
- **అవినీతి సొమ్ముతో పేర్నినాని విర్రవీగుతున్నాడని ఆగ్రహం**

**మంగళగిరి:**

చీకట్లో నరికేయండి అని వైసీపీ నేత పేర్నినాని చేసిన వ్యాఖ్యలను ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల సత్యనారాయణ ఖండించారు. మంగళగిరిలోని టీడీపీ ప్రధాన కార్యలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లడారు. గత ఎన్నికల ఫలితాల్లో జగన్ నిరంకుశ, అవినీతి పరిపాలనకు ప్రజలు గుణపాఠం చెప్పి.. ప్రతిపక్ష హోదా దక్కకుండా.. ఘోరంగా ఓడించారన్నారు. ఓడిపోయిన అవమానంతో, అసూయతో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక దుష్ప్రచారం చేస్తూన్నారని మండిపడ్డారు. రప్పా.. రప్పా.. చీకట్లో కన్నుకొడితే పని అయిపోవాలి.. తలలు లేచిపోవాలి.. అని పేర్ని నాని చేసిన వ్యాఖ్యలు దేనికి సంకేతం..? మాజీ మంత్రిగా, జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఉన్న పేర్ని నాని ప్రజాస్వామ్యన్ని రక్షించేవిధంగా మాట్లాడాలని సూచించారు. అంతేకానీ, హింసను ప్రేరేపించే విధంగా మాట్లాడటం దారుణంమన్నారు. చంద్రబాబు సారథ్యంలో ఉన్న కూటమి ప్రభుత్వంలో హింసను ఎట్టిపరిస్థితుల్లో ప్రోత్సహించరన్నారు. గత ప్రభుత్వంలో జగన్.. రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేసి.. అవినీతి మయంగా, ఆరాచకంగా మార్చారని ఫైర్ అయ్యారు. గతంలో టీడీపీ నాయకులను, కార్యకర్తలపై దాడులు చేసి, హత్యలు చేశారు. అది మీ సంస్కృతి.. ప్రజలు మీకు తగిన గుణపాఠం చెప్పారు.



పేర్ని నాని గతంలో అధికారం అడ్డుపెట్టుకొని అరాచకాలు చేశారన్నారు నారాయణ. నువ్వు ఎన్ని నేరాలు చేశావ్.. గోడౌన్ లో రేషన్ బియ్యం ఎక్కడికి పోయాయి? రంగనాయకుల గుడి 10 ఎకరాల స్థలానికి ఏమి సమాధానం చెబుతావు... బీచ్ పక్కన ఉన్న గుడిసెలను తగలబెట్టారు... దానికి ఏమి సమాధానం చెబుతావు... దమ్ముంటే అక్కడికి వెళ్లి మాట్లాడాలన్నారు. పేర్ని నాని ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో తమ్మిన వారి సత్రానికి చెందిన 1000 గజాల స్థలాన్ని అక్రమించుకున్నారు. పేర్ని నాని తండ్రి పేర్ని విష్ణు మూర్తి ఎనాడూ కూడా హింసను ప్రోత్సహించే విధంగా మాట్లాడలేదన్నారు. కానీ జగన్ దగ్గర మెప్పుపొందడం కోసం పేర్ని నాని పరుష పద జాలంతో మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు కొనకళ్ల నారాయణ..

పేర్నినాని వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టారు టీడీపీ ఎమ్మెల్యే బోడే ప్రసాద్. చీకట్లో కన్నుకొడితే పనైపోవాలని, తలలు నరికేయండని పేర్ని నాని చెబుతున్నారని మండిపడ్డారు. అభివృద్ధి, సంక్షేమం ద్వారా ప్రజల మన్ననలు పొందాలని చంద్రబాబు పదేపదే చెబుతుంటారని... వైసీపీ నేతలు మాత్రం తలలు నరకండి, హత్యలు చేయండి అని చెబుతున్నారని విమర్శించారు. వైసీపీ పాలనలో విధ్వంసం, హింస ఎలా ఉందో పేర్ని నాని వ్యాఖ్యల ద్వారా మరోసారి స్పష్టమయిందని చెప్పారు. అవినీతి సొమ్ముతో నాని విర్రవీగి వ్యవహరిస్తున్నారని... గత ఎన్నికల ఫలితాలను గుర్తుంచుకోవాలని అన్నారు. పల్నాడు జిల్లా పర్యటనలో వైసీపీ కార్యకర్త రప్పా రప్పా అనే ప్లకార్డు పట్టుకుంటే... మీడియా సమక్షంలో దాన్ని జగన్ సమర్థించారంటే ఆయన మానసిక పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతోందన్నారు. మాజీ సీఎంగా, ఒక పార్టీ అధినేతగా ప్రజాప్రతినిధులకు జగన్ ఇచ్చే స్ఫూర్తి ఇదేనా? అని ప్రశ్నించారు.



# జగన్, సాయిరెడ్డిపై దేవినేని ఉమ సెటైర్లు

- **జగన్ ను ప్రజలు లేవకుండా చేశారన్న దేవినేని ఉమ**
- **విజయసాయి భగవద్గీత శ్లోకాలు వల్లిస్తున్నారని ఎద్దేవా**

**విజయవాడ:**

వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డిపై మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. గతంలో 151 సీట్లు గెలిచామనే మదంతో జగన్ ఇష్టానుసారం వ్యవహరించారని... దీంతో 11 సీట్లతో ప్రజలు ఆయనను లేవకుండా చేశారని ఉమ ఎద్దేవా చేశారు. చీకట్లో కన్నుకొట్టే తప్పుడు పనులు చేయడం వల్లే ప్రజలు బుద్ధి చెప్పారని ఫైర్ అయ్యారు. తాజాగా పేర్ని నాని కూడా అలాంటి వ్యాఖ్యలే చేస్తున్నారని... ఏదైనా చేయాలంటే చీకట్లో కన్నుకొడితే అయిపోవాలని కార్యకర్తలను రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. పేర్ని నాని అభ్యంతరకర వ్యాఖ్యలపై పోలీస్ యంత్రాంగం సుమోటోగా కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వర్ రావు డిమాండ్ చేశారు. సొంత పార్టీ కార్యకర్త సింగయ్యను కారుతో తొక్కించిన జగన్... ఆ తప్పును కప్పిపుచ్చేందుకు సింగయ్య భార్యను బెదిరించి తప్పుడు ప్రకటన ఇప్పించారని విమర్శించారు. సోదరి వరుస అయ్యే మహిళా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పట్ల ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను జగన్ ఖండించకుండా సమర్థించారని మండిపడ్డారు. జగన్ మనసులోని మాటలనే పేర్ని నాని, ప్రసన్నకుమార్ రెడ్డి మాట్లాడుతున్నారని అన్నారు. కర్మఫలం అంటూ విజయసాయిరెడ్డి భగవద్గీత శ్లోకాలు వల్లిస్తున్నారని.... నీ దగ్గర పని చేసిన అధికారులే సిట్ విచారణలో నీ గుట్టు విప్పుతున్నారని దేవినేని ఉమా అన్నారు. శాసనసభపై, అంబేద్కర్ రాజ్యాంగంపై గౌరవం లేకుండా ఇష్టానుసారం ప్రవర్తిస్తే ప్రజలు హర్షించరు జగన్ రెడ్డి అని హెచ్చరించారు.

# పర్మిషన్ వచ్చాకే బనకచర్ల కట్టండి షర్మిల

- **బనకచర్ల కాదు.. ముందు జలయజ్ఞం కింద ఉన్న ప్రాజెక్టు పూర్తి చేయండి**
- **ఆర్కిటెక్చర్ విద్యార్థుల సమస్యలపై షర్మిల డెడ్‌లైన్**
- **తప్పు సరిదిద్దాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వానిది- షర్మిల**

**విజయవాడ:**

అనుమతులు వచ్చేకే బనకచర్లను కట్టాలని ఏపీ ప్రభుత్వానికి పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల సూచించారు. పోలవరం ప్రాజెక్ట్ ఎత్తు 45.7 నుంచి 41.15 తగ్గించి చేసిన అన్యాయంపై అటెన్షన్ డైవర్ట్ చేయడానికే బనకచర్ల ప్రాజెక్ట్ తీసుకొచ్చారని మండిపడ్డారు. బనకచర్లకు ఫారెస్ట్ అనుమతులు రావడం అసాధ్యం అని చంద్రబాబుకి తెలిసినా.. అడ్వాన్స్ మొబైలైజేషన్ కింద నిధుల సమీకరణ చేయడమే ఆయన



వెనకున్న అజెండా అని షర్మిల విమర్శించారు. పోలవరం గ్రావిటీ ప్రాజెక్ట్‌ను లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌గా మార్చారన్నారు. ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజలకు వెన్నుపోటు పొడిచినట్లే.'' అని వైఎస్ షర్మిల పేర్కొన్నారు.

కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందని కూటమి నాయకులు తొత్తులుగా మారారని వైఎస్ షర్మిల విమర్శించారు. ''రాష్ట్ర ప్రయోజనాలు కంటే వారి సొంత ప్రయోజనాలే ముఖ్యమైపోయాయన్నారు. పోలవరాన్ని, జలయజ్ఞం ప్రాజెక్టులను పక్కన పెట్టి బనకచర్ల అనుమతుల కోసం అంటూ కేంద్రం చుట్టూ తిరుగుతున్నారని ఫైర్ అయ్యారు. మరోవైపు కడపలోని వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. విజయవాడలో కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (సీఓఏ) అధికారులతో భేటీ అయిన షర్మిల, విద్యార్థుల భవిష్యత్తు కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కడప వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ విద్యార్థుల పక్షాన సీఓఏ అధికారులను విజయవాడలో కలవడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయంలో సీఓఏ అనుమతులు లేకుండా అడ్మిషన్లు చేశారు. ఇప్పుడు విద్యార్థులకు సర్టిఫికెట్లు రావడం లేదు. వందలాది మంది విద్యార్థుల జీవితాలు అగమ్యగోచరంగా మారాయి. సీఓఏ అనుమతులు లేకుండా లైసెన్సులు రావడం లేదు. విద్యార్థులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఈ విద్యార్థుల కష్టాలు నేను ప్రత్యక్షంగా చూశా. ఆనాడు అనుమతులు లేకుండా యూనివర్సిటీ ప్రారంభించడం పెద్ద తప్పు. ఈ తప్పు సరిదిద్దాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందన్నారు. రెండేళ్లుగా విద్యార్థులు పోరాటం చేస్తున్నా ఫలితం లేదు. వెంటనే సీఓఏ అనుమతులు తీసుకొని విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరారు. ఢిల్లీ స్థాయిలో సీఓఏను కలుస్తాం అని హెచ్చరించారు. ఒక నెల గడువు ఇచ్చాం. అధికారులు సానుకూలంగా స్పందించారు. ఈ తప్పును సరిద్దుతున్నాం అని హామీ ఇచ్చారు. నెల రోజుల్లో వైఎస్ఆర్ యూనివర్సిటీ విద్యార్థుల సమస్య పరిష్కారం కాకపోతే ఢిల్లీకి వెళతామని కాంగ్రెస్ పార్టీ తరపున హెచ్చరిస్తున్నాం" అని షర్మిల స్పష్టం చేశారు.

# వైసీపీ ఎమ్మెల్యేలకు మంత్రి గొట్టిపాటి సవాల్

- **దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి ప్రశ్నించాలంటూ ఛాలెంజ్**
- **జగన్ బయటకు వచ్చిన ప్రతీ సారి ఎవరికో ఒకరు బలి అవుతన్నారంటూ ఎద్దేవా**

**జీడీ నెల్లూరు:**

గంగాధర నెల్లూరులో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, మండిపల్లి రామ్ ప్రసాద్ పర్యటించారు. అన్నా క్యాంటీన్ కు భూమి పూజచేశారు. నెల్లేపల్లి గ్రామంలో ఎంపీ నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఎమ్మెల్యే థామస్‌తో కలిసి సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు మంత్రులు గొట్టిపాటి, మండిపల్లి. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు



చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. ఎన్నికల ముందు చెప్పిన ప్రతీ హామీని అమలు చేస్తున్నామని.. మేనిఫెస్టోను తూచా తప్పకుండా అమలు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. మామిడి రైతుల సమస్యలపై వైసీపీ అనవసర రాద్ధాంతం చేస్తోందని మండిపడ్డారు మంత్రి గొట్టిపాటి. కూటమి ప్రభుత్వం 80 శాతం మామిడి పంటను కొనుగోలు చేసిందని చెప్పారు. రైతుల పంటను రోడ్లపై పోసి, ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేసారని మాజీ సీఎం జగన్ పై ఫైర్ అయ్యారు. వైసీపీకి రైతులపై ఏమాత్రం చిత్తసుద్ధి ఉన్నా.. 11 మంది అసెంబ్లీకి వచ్చి సమస్యలపై పోరాడాలని సవాల్ చేశారు. గతంలో టీడీపీ ఎమ్మెల్యేల సంఖ్య తక్కువ ఉన్న ప్రజా తరపున పోరాడామని గుర్తు చేశారు. జగన్ రెడ్డి నెలకోసారి ప్యాలెస్ నుంచి బయటకు మోసపూరిత ధర్నాలు చేస్తున్నారని విమర్శించారు. బయటకొచ్చిన ప్రతీసారి కార్ల కింద కార్యకర్తలను, ట్రాక్టర్ల కింద రైతుల పంటను తొక్కిస్తున్నాడని ఎద్దేవా చేశారు మంత్రి గొట్టిపాటి.



# రైతు అవతారం ఎత్తిన ఎమ్మెల్యే అమిలినేని

- **నియోజకవర్గంలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం**
- **ప్రజలతో మమేకమవుతున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు**

**కళ్యాణదుర్గం:**

ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు రైతు అవతారం ఎత్తారు. నియోజకవర్గంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కళ్యాణదుర్గం మండలంలో పర్యటించారు. మండలంలోని ఎమ్ కొండాపురం గ్రామానికి వెళ్తుండగా రోడ్డు పక్కన వేరుశెనగ పంటలో కలుపు తీస్తున్న మహిళా కూలీలను పలకరించి వారితో పాటు కలుపును తొలగిస్తూ వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. మహిళలు ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలని కోరగా తప్పకుండా పరిశ్రమలు ఏర్పాటు చేసి ఆదుకుంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అనంతరం పక్కనే కంది పంటలో ఎద్దులతో మెట్ల గుంటకలు వేస్తున్న రైతు పొలంలోకి వెళ్లి తాను కూడా రైతునే అంటూ గుంటక తోలి కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దేశాన్ని మీ కుమారుడు కాపాడుతున్నాడు.. మిమ్మలను కాపాడే బాధ్యత నేను తీసుకుంటానని వారికి భరోసా కల్పించారు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు.




# రాజధాని నిర్మాణ పనుల్లో ప్రమాద నివారణకు చర్యలు

- గుత్తేదారులకు ఏడీసీ సీఎండీ ఆదేశాలు
- ప్రమాద పరిస్థితులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచన

**తుళ్లూరు:**

రాజధాని నిర్మాణ పనుల్లో పనిచేస్తున్న కార్మికులు, సాధారణ ప్రజలకు ఎటువంటి ప్రమాద పరిస్థితులు తలెత్తకుండా గుత్తేదారు సంస్థలు చర్యలు చేపట్టాలని అమరావతి అభివృద్ధి సంస్థ(ఏడీసీ) ఛైరపర్సన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి డి.లక్ష్మీపార్థసారథి ఆదేశాలు జారీచేశారు. శనివారం ఆర్వీఆర్ సంస్థ చేపడుతున్న ఎన్14, ఈ 8, ఈ 6, ఎన్ 7, 10, 11 రహదార్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అంతకు ముందు తుళ్లూరులోని ఆర్వీఆర్ క్యాంపును పరిశీలించి ప్రపంచ బ్యాంకు నిబంధనలను పాటిస్తూ కార్మికులకు ఆహారం, వసతి సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. రహదార్ల నిర్మాణ ప్రదేశాలలో ఆక్యుపేషనల్ హెల్త్ అండ్ సేఫ్టీ మేజర్స్ ను క్షేత్రస్థాయిలో పర్యటించి తనిఖీ చేశారు. ఆయా రహదార్లపై ప్రయాణించే వారికి ఎటువంటి ప్రమాదాలు వాటిల్లకుండా ఎక్కడికక్కడ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. నీటి కుంటలు, నిర్మాణ తవ్వకాల వద్ద రేడియం స్టిక్కర్లతో కూడిన హార్డ్ బ్యారికేడింగ్ సదుపాయాలు కల్పించాలన్నారు. అదేవిధంగా వర్షాకాలంలో చేపట్టవలసిన పనులను వేగవంతం చేయాలని గుత్తేదారు సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఏడీసీ ఛీఫ్ ఇంజినీరు ఆర్.గోపాలకృష్ణారెడ్డి, ఎస్ ఈ లు నరసింహమూర్తి, నరసింహారావు, వి.శ్రీనివాస్, ఈఈలు బసవేశ్వరరావు, రమేష్, వైకుంఠరావు, ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రూ. 600 కోట్ల ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిల విడుదల



- ఇప్పటికే రూ. 788 కోట్లు చెల్లించిన ప్రభుత్వం
- ఫీజుల కోసం స్టూడెంట్స్‌ను వేధిస్తే కఠిన చర్యలంటూ హెచ్చరిక

**అమరావతి:**

ఏపీలో ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిల కోసం 600 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం. 202425 ఏడాదికి సంబంధించి ఇప్పటికే మొదటి విడతగా ఫీజు రియంబర్స్ మెంట్ కు 788 కోట్లు చెల్లించిన ప్రభుత్వం.. త్వరలో మరో రూ.400 కోట్లు విడుదల చేస్తామని విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ తెలిపారు. దశలవారీగా బకాయిలన్నీ చెల్లిస్తామని, ఫీజులు చెల్లించాలని విద్యార్థులపై ఒత్తిడి తేవద్దని విద్యాసంస్థలకు స్పష్టం చేసింది ప్రభుత్వం.విద్యార్థులను ఇబ్బందిపెడితే కాలేజీలపై కఠిన చర్యలు ఉంటాయని ఏపీ ప్రభుత్వం హెచ్చరించింది.

# అర్ధవార్షిక నేర సమీక్ష

- ఆరు నెలల్లో చోటుచేసుకున్న నేరాలపై విశ్లేషణ
- టెక్నాలజీని అందుపుచ్చొని సత్వర పరిష్కారం చూపాలని సూచన

**తాడిగడప:**




కృష్ణా జిల్లా పోలీస్ యంత్రాంగం తాడిగడపలోని అన్నే కళ్యాణమండపంలో అర్ధవార్షిక నేరసమీక్షా సమావేశం నిర్వహించింది. నేర సమీక్ష సమావేశానికి ఏలూరు రేంజ్ ఐజిపి జి.వి.జి. అశోక్ కుమార్, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు, పిపీలు, ఏపీపీలు, ఇతర శాఖల అధికారులు హాజరయ్యారు. జిల్లాలో గత ఆరు నెలలుగా చోటు చేసుకున్న నేరాల విశ్లేషణ, దర్యాప్తు పురోగతి, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం, నేరాల నివారణకు తీసుకున్న చర్యలపై సమగ్ర సమీక్ష చేపట్టారు. గడిచిన ఆరు నెలల కాలంగా నమోదైన కేసులు, వాటి దర్యాప్తు , పరిష్కార తీరు సంతృప్తికరంగా ఉందన్నారు ఐజిపి జి.వి.జి. అశోక్ కుమార్. ఇదే పనితీరును మును ముందు కనపర్చి పోలీస్ శాఖ ప్రతిష్టను పెంపొందించాలని ప్రశంసించారు. న్యాయ శాఖ, ఫారిన్సిక్స్ సైన్స్, పోలీస్ శాఖ, ఇతర శాఖలన్నీ సమిష్టిగా కృషి చేసినప్పుడే బాధితులకు సకాలం సత్వర న్యాయం అందించగలమన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను అందుపుచ్చుకుంటూ కేసుల పురోగతి సాధిస్తూ స్నేహపూర్వక పోలీసింగ్ ప్రజలకు చేరువ చేయాలన్నారు. సమాజంలో జరుగుతున్న నేరాలపై ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించి వారికి ఏదైనా సమస్య వస్తే పోలీస్ శాఖ ఉందని నమ్మకాన్ని వారిలో కలిగించాలన్నారు.

గడిచిన ఆరు నెలల కాలంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బంది యొక్క పనితీరు సంతృప్తికరంగా ఉందని చెప్పారు జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు. ఇదే పనితీరు మునుముందు కొనసాగిస్తూ అందరి సమిష్టి కృషితో బాధితులకు న్యాయం చేసే దిశగా ముందడుగు వేయాలన్నారు. పోలీసుల రెగ్యులర్ బీట్ విధులు బలోపేతం చేయాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు, ప్రాంతాలపై నిఘా పెంచాలన్నారు. నేరాలు జరుగుతున్న ప్రాంతాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా అమర్చాలని ఆదేశించారు. స్థానికులు వ్యాపార సముదాయ యజమానులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వారు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే చర్యలు చేపట్టాలి. అలాగే జిల్లాలో మత్తుపదార్థాలపై స్పెషల్ డ్రైవ్‌లు - డ్రగ్స్, గుట్కా, నిషేధిత పదార్థాల విక్రయంపై నిరంతర దాడులు చేస్తూ ఎవరైనా వాటి విక్రయాలకు పాల్పడితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టి.. శక్తి టీమ్స్ తో ప్రతి ప్రదేశంలోనూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మహిళలు వారి సమస్యలను ధైర్యంగా చెప్పుకునే అవకాశాన్ని కల్పించాలన్నారు. స్కూలు, కాలేజీల సమీపంలో మైనర్లను తప్పుదోవ పట్టించే చర్యలను నియంత్రించాలి. అలాగే మైనర్లు వాహనాలు నడపకుండా ప్రత్యేక డ్రైవ్ చేయపడుతూ అవసరం మేరకు కేసులు నమోదు చేసి వారి తల్లిదండ్రులకు మైనర్లకు కౌన్సిలింగ్ నిర్వహించాలి. కేసుల చేదనలోనూ సమాచార వ్యవస్థను బలోపేతం చేసే అంశంలోనూ, అవగాహన కార్యక్రమాల నిర్వహణలోనూ, బందోబస్తు విధులను సమర్ధవంతంగా నిర్వహించినందుకు గాను, ఇతర రకాల విధులలో ఉత్తమ కృషిచేసిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి అభినందనలు తెలియచేసి వారికి మేమంటోలు అందజేశారు.




# తీవ్ర అనారోగ్యంలోను స్టేషన్‌కి వంశీ

- కోర్టు ఆదేశాల మేరకు పలు స్టేషన్‌లలో సంతకాలు చేసిన వంశీ
- ఇటీవలే అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వంశీ

**కృష్ణాజిల్లా :**

గన్నవరం పీఎస్ కి వెళ్లారు మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ. వంశీ రాకతో గన్నవరం పోలీస్ స్టేషన్ వద్ద ఆంక్షలు పెట్టారు పోలీసులు. స్టేషన్ వద్దకు ఎవ్వరినీ రానివ్వకుండా చర్యలు తీసుకున్నారు. ఈనెల 7న తీవ్ర జ్వరంతో విజయవాడలోని ఓ ప్రయివేటు హాస్పిటల్ లో చేరిన వంశీ.. గురువారం తీవ్ర అనారోగ్యానికి గురవడంతో చికిత్స పొందున్నారు. తీవ్ర అస్వస్థతలో కూడా కోర్టు ఆదేశాలు మేరకు పడమట, వీరవల్లి, హనుమాన్ జంక్షన్ ,గన్నవరం పోలీస్ స్టేషన్ లలో సంతకాలు చేశారు వంశీ. అనంతరం గన్నవరం పీఎస్ లో 142/2025 మైనింగ్ కేసులో విచారణకు హాజరయ్యారు వల్లభనేని వంశీ. అనారోగ్యంతో ఇబ్బంది పడుతూనే ఆయన పీఎస్‌లో బెంచీపై అలా కూర్చుని ఉండిపోయారు. చివరకు అధికారి ఇవాళ రాడని.. మళ్లీ విచారణ ఎప్పుడనేది లేఖ ద్వారా తెలియజేస్తామని చెప్పారు. ఈ పరిణామంతో ఆయన అనుచరులు ఒకింత అసహనానికి గురయ్యారు.




# మోసం చేయడంలో చంద్రబాబు రికార్డు- వైసీపీ

- కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతల ఫైర్
- మోసం చేయడంలో గిన్నిస్ రికార్డు అంటూ ఎద్దేవా

**అవనిగడ్డ:**

వైసీపీ అధినేత, వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అవనిగడ్డ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సింహాద్రి రమేష్ బాబు ఆధ్వర్యంలో లో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం జరిగింది. కృష్ణాజిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పేర్ని నాని, కృష్ణజిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పల హారిక, గుడివాడ నియోజకవర్గ సమన్వయకర్త దుక్కిపాటి శశిభూషణ్, పామర్రు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కైలే అనిల్, పెనమలూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దేవభక్తుని చక్రవర్తి, కృష్ణాజిల్లా పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు జెట్టి గురునాథం గార్లతో కలిసి పాల్గొన్నారు. మోసం చేయడంలో చంద్రబాబు గిన్నిస్ బుక్ రికార్డు సాధించారన్నారు వైసీపీ నేతలు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా.. ప్రశ్నించిన వైసీపీ నేతలు, కార్యకర్తలను రెడ్ బుక్ రాజ్యాంగం మేరకు కేసు పెడుతున్నారని మండిపడ్డారు. జగన్ ప్రభుత్వం రాగానే చర్యకు ప్రతి చర్య ఉంటుందని హెచ్చరించారు.



# విజయవాడలో ఈగల్ టీం యాక్షన్

- డి జి పి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఆపరేషన్ సేఫ్ క్యాంపస్

**విజయవాడ:**

డీజీపీ ఆదేశాల మేరకు యాక్షన్‌లోకి దిగిన ఈగల్ టీం విజయవాడలో దర్యాప్తు ముమ్మరం చేశారు. రాష్ట్ర పోలీసులు, ఈగల్ బృందాలు కలిసి ఈ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. గత వారం రోజులుగా పాన్ షాపులు, రిటైల్ దుకాణాలపై దాడులు చేస్తున్నారు. తనిఖీలు నిర్వహించి దుకాణదారులకు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. తనిఖీలలో దొరికిన దుకాణదారులపై ఏడున్నర లక్ష రూపాయలు ఫైన్లు వేయడం జరిగిందని ఈగల్ డైరెక్టర్ ఆకే రవి కృష్ణ చెప్పారు. కోట్పా చట్టం అనుసరించి పొగాకు ఉత్పత్తులను ఏ ప్రాంతాల్లోను విక్రయించకూడదన్నారు. విద్యాసంస్థలకు వంద మీటర్ల దూరంలో లోపల ఈపొగాకు ఉత్పత్తులను విక్రయించకూడదని చెప్పారు. ఈ పొగాకు సేవించి యువత పెడదారి పడి చనిపోతున్నారని తెలిపారు. పొగాకు విక్రయిస్తున్నట్లు అనుమానాలు వస్తే.. 1 9 7 2 కు సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు. పొగాకు రహిత విద్యా సంస్థలే లక్ష్యంగా ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దీనికి విద్యాసంస్థలందరూ ఈప్రొగ్రాంలో పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు.

# గ్రీన్ అమరావతే లక్ష్యంగా పనిచేయాలి

- శిక్షణ పూర్తిచేసుకున్న గార్డెనర్లకు సర్టిఫికెట్ల అందజేత

**తుళ్లూరు:**

ప్రజా రాజధాని అమరావతిని పచ్చని తోరణంలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా గార్డెనర్లు పనిచేయాలని అమరావతి అభివృద్ధి సంస్థ(ఏడీసీ) ఛైర్‌పర్సన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డి.లక్ష్మీపార్థసారథి సూచించారు. అమరావతి గ్రీనింగ్ ప్రాజెక్టుల్లో పనిచేయడానికి 29 గ్రామాల నుంచి ఎంపిక చేయబడిన మహిళలకు ఏపీ జీబీసీ ఆధ్వర్యంలో పచ్చదనం పెంపకంలో 21 రోజుల పాటు శిక్షణ ఇచ్చి శనివారం రాష్ట్ర సచివాలయ ప్రాంగణంలోని ఏపీ సీఆర్డీఏ నర్సరీలో సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ రాజధాని గ్రీన్ అమరావతిగా తీర్చిద్దడానికి మూడు లక్షల మొక్కలు అవసరం అని చెప్పారు. శిక్షణ పూర్తిచేసుకున్న మీరంతా మీ గ్రామాలలో చెట్లను గుర్తించి అధికారులకు తెలియజేలన్నారు.



సీఎం చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా వినూత్న జాతుల వృక్షజాలాన్ని అమరావతి నగరంలో పెంచే విధంగా ప్రతి గార్డెనర్ కృషిచేయాలన్నారు. భవిష్యత్తులో రాజధానిలో నివశించే ప్రతి మనిషికి ఒక చెట్టు ఉండే విధంగా అందరం పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా నూతన గార్డెనర్లు వారు స్వయంగా తయారుచేసిన ఆకర్షణీయమైన పుష్పగుచ్ఛాలను ఉన్నతాధికారులకు అందజేసి ఆకట్టుకున్నారు. అనంతరం సీఎండీ చేతుల మీదుగా శిక్షణ పూర్తిచేసుకున్న గార్డెనర్లకు సర్టిఫికెట్లు అందజేశారు.

# మత్తుపదార్థాలు అమ్మితే కఠిన చర్యలు మనోహర్



- **తక్షణ కేసులు నమోదు చేయండి.**
- **భయపడితే విధులను వదలండి.**

**తెనాలి:**

పోలీసులు నిర్లిప్త ధోరణిని అవలంబిస్తే, సమాజంలో హానికారులు, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి విధ్వంసంకి పాల్పడతారని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. శనివారం, తెనాలి పట్టణంలోని మంత్రి మనోహర్ కార్యాలయంలో సమీక్ష చేశారు. వివిధ పోలీసు స్టేషన్ల పోలీసు ఉన్నతాధికారులతో తెనాలి పట్టణంలోని తన కార్యాలయంలో మాట్లాడారు. తెనాలి పట్టణంలో గంజాయి,డ్రగ్స్ విక్రయించే వ్యక్తులను గుర్తించి వెంటనే కేసులను నమోదు చేయాలని సూచించారు. విద్యార్థులకు గంజాయిని అలవాటు చేస్తున్న వారిపై కేసులు నమోదు చేసి, ఆ వ్యక్తులపై పిడి చర్యలు, పట్టణ బహిష్కరణ మరియు గంజాయిని విక్రయించే వ్యక్తుల ఆస్తులను జప్తు చేయాలని సూచించారు. తెనాలి పట్టణంలో గంజాయి అమ్మకాలను పూర్తిగా నిలిపివేయాలని మంత్రి మనోహర్ తెలిపారు. పట్టణ ట్రాఫిక్ సమస్యలు , నేర సమాచార వ్యక్తుల వివరాలు పైన చర్చించారు. తెనాలి డిఎస్పి బి. జనార్ధన్ రావు తో పాటు తెనాలి పట్టణంలోని ఒకటి రెండు మూడు పోలీస్ స్టేషన్లతో పాటు కొల్లిపర ఎస్సైలు సీఐలు హాజరయ్యారు.

# కడప జిల్లాలో పోక్సో కేసులో నిందితుడు అరెస్ట్



- **పోలీసు స్టేషన్ పై దాడి కేసులో హైకోర్టు తీర్పుపై అప్పీల్ కు వెళ్తాం**
- **పులివెందుల డిఎస్పీ మురళి నాయక్**

**కడప :**

కడప జిల్లా వేంపల్లి పంచాయతీ పరిధిలోని చింతల మడుగుపల్లె గ్రామంలో ఈనెల 7వ తేదీన పకీరు పల్లె గ్రామానికి చెందిన సుమియా అనే బాలికపై లైంగిక దాడి కేసులో మడక బాబు అనే వ్యక్తిపై పోక్సో కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు పులివెందుల డిఎస్పి మురళి నాయక్ తెలిపారు. ఈ ఘటనలో అమ్మాయి ఆచూకీ లభించిన తర్వాత పోలీసుల విచారణలో సుమియా, మడక బాబు ఇద్దరూ ప్రేమించుకుంటున్నారనే విషయం తెలిసిందన్నారు. వారి మధ్య శారీరక సంబంధము గత మూడు సంవత్సరాలుగా సాగుతున్నాయని తెలిపారు. ఇద్దరూ ఇష్టపూర్వకంగా కలిసినప్పటికీ మైనర్ బాలిక కావడంతో పోక్సో కేసు నమోదు చేసినట్లు డి.ఎస్.పి తెలిపారు.

హైకోర్టు తీర్పుపై అప్పీల్ కు వెళ్తాం.... : ఈనెల 7వ తేదీన పోలీస్ స్టేషన్ పై, పోలీసులపై దాడి చేసిన కేసులో 12 మందితో పాటు సుమారు 150కి పైగా కేసు నమోదు చేశారు. ఈ కేసు కు సంబంధించి ఇద్దరు వ్యక్తులు హైకోర్టును ఆశ్రయించడంతో సంబంధించి 109 సెక్షన్ వర్తించదని నిందితులందరికీ 41ఏ కింద నోటీసులు ఇచ్చి సిసి ఫుటేజ్ లో ముద్దాయిలను గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని లీగల్ ఒపీనియన్ తీసుకొని వాటిపై అప్పిల్ కు వెళ్తామని, పోలీస్ స్టేషన్ పై దాడి వెనుక కొందరి అదృశ్య శక్తుల ప్రమేయం ఉందని డీఎస్పీ మురళినాయక్ అన్నారు. ఈ ఘటనలో ఎవరిని కూడా ఉపేక్షించే ప్రసక్తే లేదని అన్నారు.

# పొగాకు రైతులకు ప్రభుత్వం అండ కలెక్టర్, ఎమ్మెల్యే

- **బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోళ్లు వేగవంతం: కలెక్టర్, MLA**
- **కొత్తగా 18 పొగాకు కొనుగోలు కేంద్రాలు/రోజుకు 600 టన్నుల టార్గెట్**

**బాపట్ల:**



బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోళ్లను మరింత వేగవంతం చేసేందుకు బాపట్ల జిల్లా యంత్రాంగం పలు కీలక చర్యలు తీసుకోవాలని,, పొగాకు రైతులకు న్యాయం చేయాలనీ జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి సూచించారు. అధికారులతో శనివారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రైతులు ఎలాంటి నిరాశకు లోనకావద్దని ప్రభుత్వం రైతు పక్షాన నిలిచి, ప్రతి రైతు పండించిన పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. రైతులు అపోహలకు లోనవకూడదని, సరైన సమాచారం కోసం మండల, జిల్లా స్థాయి అధికారులను సంప్రదించాలని సూచించారు.

కొత్తగా 18 కొనుగోలు కేంద్రాలు ప్రారంభం.. ఇప్పటివరకు జిల్లాలో ఆరు కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉండగా జూలై 14న మరో మూడు కేంద్రాలు చిన్నగంజాం, మార్టూరు, అడుసువల్లిలో జూలై 16న సంతమాగులూరు, తమ్మవరం లో మొత్తం ఐదు నూతన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నారు. వచ్చే వారంలోనే మరో ఏడు కేంద్రాలను ప్రారంభించేందుకు అధికారులు సన్నహాలు సిద్ధం చేశారు. మొత్తం 18కేంద్రాలు అందుబాటులోకి వస్తే రోజుకు సగటున 600 టన్నుల పొగాకు కొనుగోలు లక్ష్యంగా అధికారులు పొగాకును కొనుగోలు చేయనున్నారు . రైతులకు షెడ్యూల్ వివరాలు నెల ముందుగానే ఫోన్ మెసేజ్ ద్వారా చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో స్టాక్ నిల్వ సమస్యలు తలెత్తకుండా తగిన గిడ్డంగుల ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో 24 గంటల భద్రత, సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు రెవిన్యూ మరియు పోలీస్ పర్యవేక్షణ తప్పనిసరి అని కలెక్టర్ తెలిపారు.

జూలై 16న ప్రైవేట్ కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన పొగాకు స్టాక్‌కు ఆడిట్ విధానాన్ని అమలు చేయనున్నారు. రైతుల వద్ద నుండి ప్రైవేట్ వ్యక్తులు కొనుగోలు చేసి ప్రభుత్వానికి విక్రయిస్తే క్రిమినల్ చర్యలు తప్పవని, అలాంటి చర్యలకు పాల్పడే అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వెంకట మురళి హెచ్చరించారు. పండుగుళ్ల ఆకు కొనుగోలుపై అధికారులు త్వరలోనే ప్రత్యేక నిర్ణయం తీసుకోనున్నారు.రైతులకు న్యాయమైన ధరల కోసం కేజీకి రూ.30 నుంచి రూ. 40 వరకు నిర్ణయించే అవకాశముందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ డియం కరుణ శ్రీ, జిల్లా వ్యవసాయశాఖ అధికారి రామకృష్ణ, మార్కటింగ్ శాఖ ఏడి రమేష్, ఆర్డీవోలు గ్లోరియ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# భారీగా పీడీఎస్ బియ్యం స్వాధీనం

- **ఒడిశాకు అక్రమంగా తరలిస్తున్న PDS బియ్యం పట్టివేత**

**పి.కోనవలస:**

పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండలం పి.కోనవలస చెక్ పోస్ట్ వద్ద ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా కొత్తూరు మండలం కడుమ గ్రామం నుండి ఒడిశాకు తరలిస్తున్న అక్రమ రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు పోలీసులు. ఈ రేషన్ బియ్యం ఒడిశా నవరంగాపూర్ కు AP39 UU4289 లారీలో తరిస్తున్నట్లు గుర్తించారు. లారీలో 34,800 కిలోల బరువున్న 700 బస్తాల PDS బియ్యం ఉన్నట్లు గుర్తించారు. సీజ్ చేసిన పీడిఎస్ బియ్యం ఖరీదు దాదాపు 15,83,400/ విలువ ఉంటుందని అంచనా వేసారు. ఈ పిడిఎస్ బియ్యం కొత్తూరు మండలం కడుమ గ్రామంనకు చెందిన రైస్ మిల్ యజమాని గోవిందరావు అక్రమంగా ఒడిశాకు రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. ఈ పిడిఎస్ బియ్యం కడుమ, పరిసర గ్రామాలలోని తెల్ల రేషన్ కార్డుల లబ్ధిదారుల నుండి సేకరించి ఒడిశా రాష్ట్రంలోని నవరంగాపూర్ లో అమ్ముతున్నట్లు లారీ డ్రైవరు విచారణలో తేలిందన్నారు. దీంతో విజిలెన్స్ అధికారులు 700 బస్తాల పిడిఎస్ బియ్యం మరియు లారీని స్వాధీనం చేసుకుని సివిఎస్‌డిటికి అప్పగించారు. EC చట్టం 1955 లోని 6(ఎ) & 7(1) సెక్షన్ల కింద గోవిందరావు మరియు మానేపల్లి వెంకటేష్ (లారీ డ్రైవర్)లపై కేసులు నమోదు చేశారు.

# ఉపాధి హామీ వేతనాలు వెంటనే చెల్లించాలి



**సింగవరం:**

నిడదవోలు నియోజక వర్గంలో ఉపాధి హామీ కూలీల వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జువ్వల రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు సింగవరంలో ఉపాధి కూలీలను కలిసిన సందర్భంగా రెండు మూడు నెలలు పనిచేసిన వేతనాలు ఇవ్వటం లేదని ఒక వేళ ఇచ్చినా వెయ్యా పదిహేను వందలు రూపాయలు ఇచ్చి అధికారులు చేతులు దులుపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు నెలలు తరబడి పనిచేసినా పూర్తి స్థాయిలో వేతనాలు ఇవ్వకపోతే కూలీలు ఎలా బ్రతుకుతారని రాంబాబు ప్రశ్నించారు. ఎన్. ఎం. ఎం. యస్ యాప్ ద్వారా మస్టర్ వెయ్యటం ద్వారా కూలీలు చాలా ఇబ్బందులు పడుతున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. పని దినాలు పెంచి కనీస వేతనం 600రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పని ప్రాంతంలో మరణిస్తే 10లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, పనిచేసిన వారికి పే స్లిప్పులు జాబు కార్డులు ప్రభుత్వమే ఇవ్వాలని పోస్ట్ ఆఫీస్ ల ద్వారా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.


# మెడికవర్ ఆసుపత్రిలో ఊపిరితిత్తులకు అరుదైన చికిత్స

- **ప్రధాన శ్వాస నాళానికి స్టంట్ వేసి ప్రాణాపాయం తప్పించిన వైద్యులు**

**నెల్లూరు :**

ఊపిరితిత్తులకు సంబంధించి అరుదైన చికిత్స అందించి 22 ఏళ్ళ యువతి ప్రాణాలను మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు కాపాడారు. జిల్లా చరిత్రలో తొలిసారిగా ఒక ప్రత్యేక శ్వాసనాళ చికిత్స చేసి, 22 ఏళ్ల యువతికి నూతన జీవితం అందించారు. దీనికి సంబంధించి నెల్లూరు రూరల్ చింతారెడ్డిపాళెం మెడికల్ హాస్పిటల్లో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ పల్మోనాలజిస్ట్ డా. కాటంరెడ్డి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ కడప జిల్లాలోని బద్వేల్ ప్రాంతానికి చెందిన యువతికి తీవ్రమైన ఊపిరితిత్తి సమస్య, నిరంతరం దగ్గుతో హాస్పిటల్ కు తీసుకువచ్చారన్నారు. పరీక్షల్లో ఆమె ఎడమ ఊపిరితిత్తి ప్రధాన నాళం టీబీ తర్వాత వచ్చిన సంక్లిష్టత వల్ల దాదాపు పూర్తిగా మూసుకుపోయి ఉండడాన్ని గమనించామన్నారు. తమ వైద్య బృందం ఎంతో నైపుణ్యంతో, ఖచ్చితత్వంతో కూడిన చికిత్సను చేయడంతో మొదట మూసుకుపోయిన ఆ నాళాన్ని రీకెనలైజేషన్ ద్వారా విజయవంతంగా తిరిగి తెరిచామన్నారు. ఆ తరువాత ఆ మార్గం ఎల్లప్పుడూ తెరిచి ఉండేలా సిలికాన్ స్టెంట్ ను జాగ్రత్తగా అమర్చడంతో, తక్షణమే ఆమె ఎడమ ఊపిరితిత్తికి గాలి అంది, శ్వాస సమస్య నుండి ఆమె గొప్ప ఉపశమనం పొందారన్నారు. నెల్లూరులో అత్యాధునిక ఎయిర్వే చికిత్సను మొదటిసారి చేయడం ఎంతో గర్వంగా ఉందని కౌశిక్ రెడ్డి తెలిపారు. ఈ ప్రక్రియకు అత్యంత ఖచ్చితత్వం, ప్రత్యేక పరికరాలు అవసరమని పెద్ద నగరాలకు వెళ్లకుండానే ఇక్కడే ఇలాంటి ఉన్నత స్థాయి చికిత్సను అందించగలుగుతున్నందుకు చాలా సంతోషిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఆ యువతి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఊపిరి పీల్చుకుంటూ ఆరోగ్యంగా ఉందన్నారు. ఈ అద్భుతమైన విజయంతో మెడికవర్ హాస్పిటల్ నెల్లూరు జిల్లాలో ఊపిరితిత్తులు, శ్వాసనాళ సంబంధిత అత్యాధునిక చికిత్సలను అందించడంలో విశ్వసనీయ కేంద్రంగా నిలుస్తోందన్నారు. ఈ మీడియా సమావేశంలో క్లస్టర్ హెడ్ జి రంజిత్ రెడ్డి, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సెంటర్ హెడ్ లావణ్య, క్యాన్సర్ హాస్పిటల్ సెంటర్ హెడ్ పవన్, డాక్టర్ రంగనాథన్ తదితరులు పాల్గొన్నారు



# స్మార్ట్ మీటర్లపై కాంగ్రెస్ ధర్నా

- **నిడదవోలులో ధర్నాకు దిగిన కాంగ్రెస్ నేత భద్రం దొర**
- **స్మార్ట్ మీటర్ భవిష్యత్తులో పెనుభారంగా మారుతోందని వెల్లడి**

**నిడదవోలు:**

నిడదవోలు నియోజకవర్గం కోఆర్డినేటర్ మేడవరపు భద్రం దొర ఆధ్వర్యంలో డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ కార్యాలయం దగ్గర స్మార్ట్ మీటర్ల వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు. స్మార్ట్ మీటర్ల వల్ల భవిష్యత్తులో ప్రజలకు పెనుబారంగాను మారుతుందని ఈ ప్రక్రియను వెంటనే రద్దు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు భద్రందొర. అదాన్ని జోబి నింపడం కోసమే ప్రభుత్వం పని చేస్తుందని ప్రజల కోసం కాదన్నారు. అదాని కోసమే ఈ స్మార్ట్ మీటర్లను ప్రవేశపెట్టారని ఆరోపించారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి చిన్నం మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లను ధ్వంసం చేయాలని ప్రగల్బాల్ పలికారు.. కానీ ఇప్పుడు అధికారంలోకి రాగానే రెండు నెలలకే మాటమార్చారని మండిపడ్డారు. ఇప్పుడు స్మార్ట్ మీటర్లు ఇళ్లకు బిగించడం వేగవంతం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. గాలి మాటలు చెప్పిన ఈ ప్రభుత్వం గానీ గత వైసిపి గాని నరేంద్ర మోదీ కాళ్ళ దగ్గర మోకరిల్లడం తప్ప ప్రజల కోసం కాదనన్నారు. స్మార్ట్ మీటర్ల ప్రక్రియను వెంటనే రద్దు చేసుకోకపోతే ఈ నిరాహార దీక్షను గ్రామాల స్థాయికి తీసుకెళ్తామని హెచ్చరించారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఉద్యమం తీవ్ర తరం చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. ఈకార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు



# ప్రేమపై కోర్సు..
## అవును ఉండాల్సిందే..!



ఇంజనీర్, డాక్టర్ లేదా టీచర్ కావడానికీ కోర్సులు ఉంటాయి. మరి ప్రేమించడానికేంటి? ఇది వినడానికి విచిత్రంగా అనిపించవచ్చు కానీ వాస్తవానికి చాలా అవసరం. చదువు మనకు ఉద్యోగానికై సిద్ధం చేస్తే, ప్రేమపై కోర్సు మన జీవితానికి సిద్ధం చేస్తుంది. దీన్ని గుర్తించిన ఢిల్లీ యూనివర్సిటీ, విద్యార్థుల కోసం ప్రేమపై ప్రత్యేక సిలబస్‌తో కోర్సు ప్రవేశపెట్టింది. నేటి పరిస్థితిలో, ప్రేమపై గందరగోళంతో జీవిస్తున్న యువతకు ఇది అత్యంత అవసరం.

**ప్రేమ – శాశ్వతమైన శక్తి**

ప్రేమ అనేది సదాకాలికమైన విషయం. ప్రతి ఒక్కరూ దీనిని అనుభవిస్తారు - స్నేహం, కుటుంబం లేదా రొమాన్స్ రూపంలో. ప్రేమ వల్లే బలమైన బంధాలు, దీర్ఘకాలిక పెళ్లిళ్లు ఏర్పడతాయి. ప్రేమ జీవితాన్ని మారుస్తుంది. కానీ దీని గురించి సరిగ్గా అర్థం చేసుకోకపోతే, బాధకీ, నష్టానికీ కారణమవుతుంది. నేటి యువత ప్రేమ అంటే ఏమిటో పూర్తిగా అర్థం చేసుకోలేకపోతున్నారు. భ్రమలే ఎక్కువ, నిజమైన ప్రేమ అర్థం కాకపోవడం వల్ల అస్థిరత, భావోద్వేగ సమస్యలు తలెత్తుతున్నాయి.

**జెన్ Z – కొత్త ప్రేమ పదజాలం**

నేటి ప్రేమకి జెన్ Z తనదైన పదజాలాన్ని కల్పించింది: సిట్యుయేషన్‌షిప్, ఘోస్టింగ్, బెంచింగ్, బ్రెడ్‌క్రంబింగ్ లాంటి పదాలు ఇవాళ్టి ప్రేమలోని భావోద్వేగ రాహిత్యాన్ని సూచిస్తున్నాయి. ప్రేమను శారీరక లేదా ఆర్థిక మార్పిడి వరకు పరిమితం చేస్తున్నారు. భావోద్వేగం, మానసిక అనుబంధం తక్కువైపోతుండటమే యువత ఈ ప్రేమలో విఫలమవడానికీ, బాధపడటానికీ ప్రధాన కారణం.

**ప్రేమ – ఒక శక్తివంతమైన ప్రేరణ**

నిజమైన ప్రేమ ఒక వ్యక్తిని ప్రేరేపించే శక్తిగా మారుతుంది. ఉదాహరణకు, ఒక గ్రామీణ యువకుడు పోలీస్ ఆఫీసర్ గౌరవాన్ని చూసి ఐపీఎస్ కావాలని నిశ్చయించుకున్నాడు. కోచింగ్ సమయంలో కలిసిన యువతితో ఏర్పడ్డ ప్రేమానుభంధం అతనికి భావోద్వేగ మద్దతుగా మారింది. తన ఆర్థిక స్థితిని దృష్టిలో పెట్టుకొని కష్టపడి విజయాన్ని సాధించి, చివరికి ఆమెను పెళ్లిచేసుకున్నాడు – ఈ కథ 12th ఫెయిల్ చిత్రంగా ప్రేరణనిస్తుంది. మరో వ్యక్తి భార్య జ్ఞాపకార్థంగా కొండను కోసి రోడ్డు వేశాడు. ఇవన్నీ ప్రేమ ఎంతటి శక్తివంతమైన ప్రేరణగా మారుతుందో చూపుతున్నాయి. హార్వర్డ్ యూనివర్సిటీ పరిశోధనల ప్రకారం, ప్రేమతో కూడిన బంధాలు ఉన్నవారు ఎక్కువ ఆనందంగా, ఆరోగ్యంగా జీవిస్తారు. కానీ యువత ఈ ప్రేమ శక్తిని కొంతకాలం నెమ్మదిగా నాశనం చేసుకుంటూ తాత్కాలిక అవసరాలకు వాడుతున్నారు.

**అపరిపక్వ ప్రేమ గోతులు**

కళాశాల విద్యార్థులు తక్కువలోపే ప్రలోభాలకు లోనై, పాటలు, బహుమతులతో మొదలై, అవసరాలు తీరిన తర్వాత మోసం చేసే ప్రేమలో పడతారు. దీన్ని లవ్ బాంబింగ్ అంటారు. ఈ తతంగం మనోభంగానికి దారితీస్తుంది. మరో ప్రమాదకర మాయాజాలం క్యాట్‌ఫిషింగ్ - నకిలీ సోషల్ మీడియా ఖాతాల ద్వారా ఇతరులను మోసం చేయడం. 40 సంవత్సరాలపైబడినవారూ దీనికి గురవుతున్నారు. ఇంకా గ్యాస్‌లైటింగ్ అనే మానసిక నియంత్రణ పద్ధతిలో, ఒక వ్యక్తి మరోవారిని భావోద్వేగంగా ఒత్తిడికి గురిచేస్తూ వారిని విడివిడిగా చేస్తారు, అవమానిస్తారు. ఇవన్నీ తెలియకపోవడం వల్లే జీవితాలు నాశనమవుతున్నాయి.

మరి నిజమైన ప్రేమ అంటే ఏమిటి?

ప్రేమ అనే భావనను మనోవైద్యులు సంవత్సరాలుగా అర్థం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. మనిషి ప్రేమలో పడటం వెనుక కారణం ఏంటి? నిజమైన ప్రేమ అంటే ఏమిటి? లైకింగ్ థియరీ, కలర్ వీల్ థియరీ, అటాచ్‌మెంట్ థియరీ, ట్రయాంగిల్ థియరీ వంటి సిద్ధాంతాలు ప్రేమను వివరిస్తాయి. కానీ ఇవాళ్టి యువత వీటిలో ఏదీ తెలుసుకోలేదు. అందుకే ప్రేమలో పదే పదే తప్పులు చేస్తున్నారు.

**నేటి పరిస్థితుల్లో అవగాహన అవసరం**

డేటింగ్ యాప్స్, డిజిటల్ కమ్యూనికేషన్ పెరిగిన ఈ రోజుల్లో సంబంధాలు మరింత క్లిష్టమయ్యాయి. ఆన్లైన్ స్టాకింగ్, భావోద్వేగ నొక్కులు, తేలికపాటి విడిపోనలు - ఇవన్నీ యువతను వేధిస్తున్నాయి. కానీ ఇలాంటి విషయాలపై మాట్లాడే వేదికలు - ఇంట్లోనూ, కళాశాలలలోనూ - లేవు. దారి తప్పిన నిర్ణయాలు, భావోద్వేగ నష్టాలు - ఇవన్నీ మార్గదర్శనం లేకపోవడం వల్లే జరుగుతున్నాయి. కోర్ట్ అనే సినిమాలో చూపించినట్లుగా, చట్టాలు చేయడం సరిపోదు - అవి నేర్పించాలి. అదే ప్రేమ విషయంలోనూ వర్తిస్తుంది. ప్రేమ పట్ల హెచ్చరికలు ఇవ్వడం కంటే ప్రేమను ఎలా అర్థం చేసుకోవాలి, పెంపొందించుకోవాలి, విఫలమైన ప్రేమతో ఎలా నెగ్గుకోవాలి, స్వార్థపూరిత సంబంధాలను ఎలా గుర్తించాలో నేర్పాలి.

**ప్రేమను జీవన నైపుణ్యాలుగా నేర్పాలి**

మన పిల్లలకు నడవడం, మాట్లాడటం, తినడం, ఇతరులతో వ్యవహరించడం నేర్పిస్తాం. అలానే ప్రేమించడం నేర్పించకూడదా? ప్రేమపై సరైన అవగాహన ఉండడం వల్ల యువత భావోద్వేగ విపత్తుల నుంచి తప్పించుకోగలుగుతారు. ప్రేమ శక్తిని సానుకూలంగా ఉపయోగించుకొని విజయవంతమైన జీవితం నిర్మించగలుగుతారు. ప్రేమపై ఒక సదుపాయమైన కోర్సు ద్వారా మనం భావోద్వేగ పరిపక్వత గల, బాధ్యతాయుతమైన తరం తయారు చేయగలుగుతాం.



బీ కృష్ణ, సీనియర్ సైకాలజిస్ట్
99854 28261

## ఓ సినిమా క్లాస్ రూమ్‌నే మార్చేసింది..!

# ఆ రాష్ట్రంలో ఇక బ్యాక్ బెంచీలు లేవు..!!





అనగనగా ఓ సినిమా..ఆ సినిమా స్ఫూర్తితో కేరళ రాష్ట్రంలో క్లాస్ రూం స్టైల్ మారిపోయింది. కొల్లం జిల్లాలోని ఆర్.వి.వి సెకండరీ హయ్యర్ స్కూల్‌కు విద్యార్థులు వెళ్లి క్లాస్‌రూమ్‌లోకి అడుగు పెట్టి ఆశ్చర్యపోయారు. ఎందుకంటే అక్కడ బెంచీలు ఒకదాని వెనుక ఒకటి లేవు. బెంచీలన్నీ రౌండ్‌గా వేసున్నాయి. పాపినిశ్శేరిలోని స్కూల్, అదూర్‌లోని స్కూల్, తూర్పు మంగడ్‌లోని స్కూల్, పాలక్కాడ్‌లోని స్కూల్... ఈ స్కూళ్లన్నింటిలోనూ విద్యార్థులకు ఇదే ఆశ్చర్యం. కారణం... అక్కడ కూడా క్లాస్‌లలో బెంచీలు ఒకదాని వెనుక ఒకటి లేవు. చుట్టూ వేసి ఉన్నాయి. గత నెల రోజులుగా కేరళలోని ఒక్కోబడి ఒక్కోబడి ఈ మార్పు చేసుకుంటూ వస్తోంది.


**ఈ మార్పుకు కారణం 'శనార్థి శ్రీకుట్టన్' సినిమా**

కేరళ రాష్ట్రంలో ఉన్నట్టుండి అక్కడ తరగతి గదులలో బ్యాక్ బెంచీలన్నీ రౌండ్ బెంచీలవడానికి కారణం రిలీజైనప్పుడు ఎవరూ పట్టించుకోని ఒక సినిమా. నెల క్రితం ఓటీటీలోకి వచ్చాక అందరూ దాన్నే చూస్తున్నారు. ఆ చూసే వారిలో విద్యార్థులు, టీచర్లు, పాఠశాల కరెస్పాండెంట్‌లు, తల్లిదండ్రులు ఉన్నారు... వారందరినీ ఆ సినిమా కదిలించింది. అందుకే వారందరూ క్లాస్‌రూమ్‌లో బ్యాక్‌బెంచ్ ఉండకూడదని నిశ్చయించుకున్నారు. నిజమే. క్లాస్‌రూమ్‌లో బ్యాక్‌బెంచ్ ఎందుకు? అంటూ ఆ సినిమా స్ఫూర్తితో క్లాస్ రూమ్ స్టైల్ మార్చేశారు.

సినిమా కథ...క్లుప్తంగా చెప్పాలంటే కె.ఆర్. నారాయణన్ అప్పర్ ప్రైమరీ స్కూల్, కారెట్టు, తిరువనంతపురం. ఈ పల్లెటూరు స్కూల్లోని ఏడో తరగతి సి సెక్షన్‌లో జరిగే సినిమా కథే 'శనార్థి శ్రీకుట్టన్'. శ్రీకుట్టన్ అనే కుర్రవాడు ఇంట్లోని పరిస్థితుల వల్ల రోజూ స్కూల్‌కి లేట్‌గా వస్తుంటాడు. తను వచ్చేసరికి ముందు బెంచీలన్నీ ఫిల్ అవడం వల్ల తప్పని పరిస్థితుల్లో బ్యాక్‌బెంచ్‌లో కూచుంటుంటాడు. వాడికి ముగ్గురు ఫ్రెండ్స్. వీళ్లంతా అల్లరి గ్యాంగ్ అని క్లాస్‌లో ఫ్రంట్ బెంచ్‌లో కూచునేవారి అభిప్రాయం. నిజానికి ఏ క్లాస్ రూం అయినా లాస్ట్ బెంచ్ స్టూడెంట్స్ పై సహజంగా అందరికీ ఉండే అభిప్రాయం కూడా ఇదే. క్లాస్‌కు వచ్చే ఒక ఉపాధ్యాయుడైతే వీరి మీద పగపడతాడు. వీరు దేనికీ పనికి రారన్నది ఆ స్కూల్ టీచర్ల అభిప్రాయం. ఇక్కడే కథ మలుపు తిరుగుతుంది. శ్రీకుట్టన్ స్కూల్ ఎలక్షన్‌లో నిలబడాలనుకుంటాడు. వీడి మీద పోటీగా ఫ్రంట్ బెంచ్‌లో కూచునే అంబడి అనే కుర్రవాడు నిలబడతాడు. ఎవరు గెలుస్తారు అనేది కథ. క్లాసురూముల్లో వివక్ష ఎన్ని రూపాల్లో ఉంటుంది... వివక్షకు కారణమైన నిర్మాణం ఎలా ఉంటుంది... క్లాస్‌రూమ్‌లోనే వివక్ష పాటించిన విద్యార్థి బయటకు వెళ్లాక పాటించడని గ్యారంటీ ఏమిటీ... పైకి ఇదే కథ అనిపించినా దీనిని ముందు నుంచే మార్చాలి అని దర్శకుడు వినేష్ విశ్వనాథ్ చెప్పదలుచుకున్నాడు...చాలా బాగా చెప్పాడు.

**1996లో కేంద్రం చెప్పినా...**

క్లాస్‌రూమ్‌లో విద్యార్థుల సీటింగ్ వారిలో వివక్షకు కారణం కాకూడదని, పిల్లల తెలివితేటలు... ఆర్థిక స్థితి... ప్రవర్తనను ఆధారంగా ముందు బెంచీలకు కొందరిని, వెనుక బెంచీలకు కొందరిని పరిమితం చేయకూడదని 1996లో కేంద్ర ప్రభుత్వం ఆరు రాష్ట్రాలను మోడల్‌గా తీసుకుని మార్పులకై ప్రతిపాదించింది. అయితే ఆ మార్పులను ఎవరూ పట్టించుకోలేదు. మన దేశంలో స్కూళ్లు మొదలైనప్పటి నుంచి 'మొద్దు'లుగా భావించే పిల్లలను వెనుక కూచోబెట్టడం టీచర్లకు అలవాటైపోయింది. వెనుక కూచుని వెనుకబడితే మళ్లీ వారిదే తప్పుగా నిలబెట్టడం కూడా ఆనవాయితీనే. విద్యార్థిగా పొందే గౌరవం వెనుక బెంచీ విద్యార్థులకు చాలామందికి ఉండదు. ఈ పరిస్థితి మారాలని ఒక వెనుకబెంచీ కుర్రాడిని హీరోగా చేసి అతనిలోని తెలివితేటలను, చురుకుదనాన్ని చూపుతూ నిరూపించాడు దర్శకుడు ఈ సినిమాలో. అందుకే అది కేరళ బడుల్లో కదలిక తెచ్చింది. ఇక దేశం మొత్తం ఇలాంటి సినిమాలో ఆలోచనలు వచ్చి




మార్పు తేవాల్సి ఉంటుంది. మార్పు మంచిదైతే అందరికీ మంచే కదా?



# రాజకీయాలు చాలా ఖరీదైనవి

**టీపీఎన్, న్యూఢిల్లీ :**


బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈసారి రాజకీయాలపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాజకీయాలు చాలా ఖరీదైనవిగా మారాయని చెప్పారు. నిజాయితీపరులైన నాయకులకు జీతం సరిపోదని చెప్పారు. తమతో ఉండే సిబ్బందికి జీతాలు ఇచ్చిన తర్వాత ఎంపీలకు పెద్దగా ఏమీ మిగలదని తెలిపారు. ప్రజాప్రతినిధులకు, పీఏలతో 3 నుంచి 4 కార్లతో ప్రజలను కలిసేందుకు ఆయా నియోజకవర్గాలకు వాహనాల్లో వెళ్లేందుకు లక్షల్లో ఖర్చు అవుతుందన్నారు. నియోజకవర్గంలోని ఒక్కో ప్రదేశం 300 నుంచి 400 కిలోమీటర్ల దూరం ఉండటమే అందుకు కారణమన్నారు. అందుకే రాజకీయాలు ఖర్చుతో కూడుకున్నవని అభిప్రాయపడ్డారు. అందుకే చాలా మంది ఎంపీలకు వ్యాపారాలు ఉన్నాయి. మరికొందరు న్యాయవాదులుగా పనిచేస్తున్నారు.



# విద్యా శాఖలో అవినీతిపై గడ్కరీ తీవ్ర విమర్శలు

**టీపీఎన్, నాగ్‌పూర్ :**

విద్యా శాఖలో అవినీతిపై నితిన్ గడ్కరీ కూడా తీవ్ర విమర్శలు చేశారు. ఉపాధ్యాయుల నియామకం లేదా ఆమోదం కోసం లంచాలు చెల్లించాల్సిన పరిస్థితి వచ్చిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా శాఖ అధికారులు ఏమి చేస్తారో నాకు అంతా తెలుసు. మొదట వారు డబ్బు అడుగుతారు, తరువాత అదే అధికారులు జైలుకు వెళతారన్నారు. నాగ్‌పూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ మాట్లాడుతూ, అధికారం, సంపద, జ్ఞానం, అందం ఒక వ్యక్తిని అహంకారిగా మారుస్తాయని అన్నారు. ఈ నాలుగు విషయాలు ఒక వ్యక్తికి లభించినప్పుడు, అతను తరచుగా అహంకారి అవుతాడని ఆయన అన్నారు. అలాంటి వ్యక్తి తనను తాను చాలా గొప్పగా భావించడం ప్రారంభించి, తన ఇష్టాన్ని ఇతరులపై రుద్దడానికి ప్రయత్నిస్తాడు. దీని ద్వారా ఎవరూ గొప్పవారు కారని గడ్కరీ స్పష్టంగా చెప్పారు.ఇంత అవినీతి వ్యవస్థలో రోడ్లు ఎలా నిర్మిస్తారని ప్రజలు తనను తరచుగా అడుగుతారని అన్నారు. దీనికి ఆయన సమాధానం ఏమిటంటే, కొంతమంది సమస్యలను అవకాశాలుగా మారుస్తారు ..కొంతమంది అవకాశాలను సమస్యలుగా మారుస్తారని తెలిపారు.



# ఢిల్లీలో భారీ వర్షాలు..
## అప్రమత్తంగా ఉండాలన్న వాతావరణశాఖ

**టీపీఎన్, న్యూఢిల్లీ :**

దేశ రాజధాని ఢిల్లీలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వానలు పడుతున్నాయి. ఈ మేరకు వాతావవరణశాఖ అధికారులు ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు. రాబోయే రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని..ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్లు చెరువులను తలపించాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అటు ఢిల్లీ ప్రభుత్వం కూడా ముందస్తుగా అన్ని చర్యలు చేపట్టింది. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వాతావరణ అంచనా ప్రకారం ఆదివారం పాక్షికంగా ఆకాశం మేఘావృతమై ఉంటుందని, చాలా తేలికపాటి నుంచి మోస్తరు వర్షం పడుతుందని, ఉరుములు , మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఢిల్లీలో గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు వరుసగా 35 నుండి 37°C వరకు..25 నుండి 27°C మధ్య ఉంటాయని అంచనా వేసింది.

# కర్నాటక ప్రమాదకర గుహలో 40 ఏళ్ల రష్యన్ మహిళ

**టీపీఎన్, గోకర్ణ :**





కర్ణాటకలోని మారుమూల గుహలో ఇద్దరు పిల్లలతో నివసిస్తున్న 40 ఏళ్ల రష్యన్ మహిళను రక్షించారు పోలీసులు. ఉత్తర కన్నడ జిల్లా కుంటా తాలూకాలోని రామతీర్థ కొండలలోని మారుమూల గుహ నుంచి దాదాపు రెండు వారాల పాటు ఒంటరిగా నివసించిన రష్యన్ మహిళ నీనా కుటినాను గుర్తించారు..ఆరు నుంచి నాలుగు సంవత్సరాల వయస్సు గల ఆమె ఇద్దరు చిన్న పిల్లలు కూడా సేఫ్ గా బయటపడ్డారు.

కర్ణాటక రాష్ట్రంలోని గోకర్ణ సమీపంలో రామతీర్థ కొండపై ఉన్న ఒక ప్రమాదకరమైన గుహలో రష్యన్ మహిళ, ఆమె ఇద్దరు చిన్న కూతుళ్లతో నివసిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

దట్టమైన అడవులు , నిటారుగా ఉన్న గుహలో వారు ఆశ్రయం పొందారు. లోపల, మోహి రుద్ర విగ్రహాన్ని ఉంచి, ప్రకృతి మధ్య ఆధ్యాత్మిక శాంతిని కోరుతూ పూజ, ధ్యానంలో గడిపారు . ఆమె ఏకైక సహచరులు ఆమె ఇద్దరు చిన్న పిల్లలు మాత్రమే అని తెలిపారు. ఈ సంఘటన జులై 9 సాయంత్రం 5 గంటల సమయంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ నేతృత్వంలోని బృందం గస్తీ సందర్భంగా వెలుగులోకి వచ్చింది. ఈ మహిళను 40 ఏళ్ల నీనా కుటీనా అలియాస్ మోహి అని గుర్తించారు. ఆమె తన ఆరేళ్ల కుమార్తె ప్రేమ, నాలుగేళ్ల కుమార్తె అమాతో కలిసి ఈ గుహలో దాదాపు రెండు వారాల పాటు ఒంటరిగా నివసిస్తోంది. ఇటీవల కొండచరియలు విరిగిపడిన తర్వాత, శుక్రవారం సాధారణ గస్తీ సమయంలో గుహ వెలుపల బట్టలు వేలాడుతూ ఉండటం పోలీసు అధికారులు గమనించడంతో రష్యన్ మహిళ కుటుంబాన్ని రక్షించారు. సర్కిల్ పోలీస్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ అతని అధికారుల బృందం రామతీర్థ కొండలోని దట్టమైన పొదలు గుండా వెళ్ళగా, గుహలో మోహి ,ఆమె ఇద్దరు పిల్లలను కనుగొన్నారు.రామతీర్థ కొండలోని గుహ వెలుపల చీర, ఇతర బట్టలు ఆరబెట్టడానికి వేలాడదీసి ఉండటాన్ని మా పెట్రోలింగ్ బృందం గుర్తించిందని ఉత్తర కన్నడ పోలీసు సూపరింటెండెంట్ ఎం. నారాయణ తెలిపారు. వారు అక్కడికి వెళ్ళినప్పుడు, మోహితో పాటు ఆమె పిల్లలు ప్రేయ, అమా కనిపించారని చెప్పారు. భయంకరనమైన అడవిలో వారు ఎలా బయటపడ్డారు. ఏమి తిన్నారు అనేది చాలా ఆశ్చర్యంగా ఉందన్నారు. అడవిలో ఉన్న సమయంలో ఆమెకు లేదా పిల్లలకు ఏమీ జరగలేదన్నారు. నీనా కుటీనా రష్యా నుంచి భారతదేశానికి 2017లో బిజినెస్ వీసాపై వచ్చింది. అయితే, ఆమె వీసా 2017 ఏప్రిల్ 17న ముగిసినట్లు తేలింది. 2018లో ఆమె గోవాలోని ఎఫ్ఆర్ఆర్ఓ కార్యాలయం నుంచి ఎగ్జిట్ పర్మిట్ పొంది నేపాల్‌కు వెళ్లి, 2018 సెప్టెంబర్ 8న మళ్లీ భారత్‌లోకి ప్రవేశించింది. దీంతో ఆమె వీసా నిబంధనలను ఉల్లంఘించినట్లు అధికారులు గుర్తించారు. ఈ గుహ గత జులై 2024లో భారీ భూకంపం సంభవించిన ప్రమాదకర ప్రాంతంలో ఉంది. అలాగే విషసర్పాలు, ఇతర ప్రమాదకర వన్యప్రాణులు సంచరించే ప్రదేశం కావడం వల్ల ఇక్కడ నివసించడం అత్యంత ప్రమాదకరం. నీనా... గోవా నుంచి గోకర్ణకు ఆధ్యాత్మిక శాంతి కోసం వచ్చినట్లు పోలీసులకు తెలిపింది. ఆమె ఈ అడవి గుహలో ధ్యానం, ప్రార్థనల కోసం ఒంటరిగా జీవించాలని నిర్ణయించుకున్నట్లు చెప్పింది. పోలీసులు, అటవీ శాఖ అధికారుల సంయుక్త ఆపరేషన్‌లో నీనా పాస్‌పోర్ట్, వీసా పత్రాలను గుహ సమీపంలో కనుగొన్నారు. వీసా ఉల్లంఘన కారణంగా ఆమెను, ఆమె కూతుళ్లను కర్వార్‌లోని మహిళల సంరక్షణ కేంద్రానికి తరలించారు, అక్కడ వారు ప్రస్తుతం రక్షణాత్మక కస్టడీలో ఉన్నారు. జూలై 14న బెంగళూరులోని శాంతినగర్ ఎఫ్ఆర్ఆర్ఓ కార్యాలయంలో వారిని హాజరుపరచనున్నారు, ఆ తర్వాత వారిని రష్యాకు డిపోర్ట్ చేసే అవకాశం ఉంది. ఈ సంఘటన గోకర్ణ ప్రాంతంలో స్థానికులు, అధికారులలో ఆశ్చర్యం కలిగించింది. ఆధ్యాత్మికత కోసం వచ్చిన విదేశీయురాలు ఇంత ప్రమాదకర ప్రాంతంలో నివసించడం, వీసా ఉల్లంఘనలు చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# ఎయిండియా ప్రమాదంపై నివేదిక విడుదల

- **తుది నివేదిక వచ్చాకే తేలుతుంది: రామ్మోహన్ నాయుడు**

**టీపీఎన్, న్యూఢిల్లీ :**



ఎయిరిండియా ప్రమాదంపై వెలుడిన ప్రాథమిక నివేదికపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారావు రామ్మోహన్ నాయుడు స్పందించారు. తుది నివేదిక వెలువడే వరకు ఎలాంటి నిర్ణయానికి రావొద్దని సూచించారు. ఇటీవల అహ్మదాబాద్‌లో కూలిపోయిన ఎయిర్ ఇండియా విమానం ప్రాథమిక దర్యాప్తు నివేదికను AAIB విడుదల చేసింది. ఈ నివేదికలో కాక్‌పిట్‌లోని ఇద్దరు పైలట్ల మధ్య జరిగిన సంభాషణ కూడా ఉంది, అందులో ఒకరు "మీరు ఇంధన స్విచ్‌ను ఎందుకు ఆఫ్ చేసారు" అని అంటున్నట్లు వినిపించింది. ఇంధన స్విచ్ ఆపివేయడం వల్ల, విమానం దాని థ్రస్ట్‌ను కోల్పోయి కొన్ని సెకన్ల తర్వాత కూలిపోయిందని భావిస్తున్నారు.

**15 పేజీల నివేదికను విడుదల**

దాదాపు 15 పేజీల నివేదికను విడుదల చేసింది. విమాన ప్రమాదానికి సంబంధించిన చివరి క్షణాలకు సంబంధించిన తొలి అధికారిక వివరాలను ఈ నివేదికలో పొందుపరిచారు. అదే సమయంలో విమానంలో రెండు ఇంజిన్లు ఫెయిల్ కావడానికి గల కారణాలపై ఈ నివేదిక కొత్త ప్రశ్నలను లేవనెత్తుతోంది. చివరి నిమిషంలో కాక్ పిట్ లో ఉన్న ఒక పైలట్ ఇంజిన్ కు ఇందన ప్రవాహాన్ని ఎందుకు నిలిపివేశారని మరో పైలట్‌ను అడగగా..తాను నిలిపివేయలేదని మరో పైలట్ సమాధానమిచ్చినట్టుగా రికార్డింగ్ లో తేలింది.

**పైలట్ల సంఘం ఆగ్రహం**

ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం కేసులో ప్రాథమిక నివేదికపై పైలట్ల సంఘం తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తింది. దర్యాప్తు గోప్యత ఉల్లంఘనపై సంఘం అసంతృప్తి వ్యక్తం చేసింది. పైలట్లను దోషులుగా పరిగణించి దర్యాప్తు నిర్వహిస్తున్నారని సంఘం ఆరోపించింది. దర్యాప్తులో తమను పరిశీలకులుగా చేర్చాలని కూడా వారు డిమాండ్ చేశారు.



# యమునా వంతెనపై నుంచి దూకి దంపతులు మృతి,..!


ప్రయాగ్‌రాజ్‌లోని కొత్త యమునా వంతెనపై నుండి మహోగ్రరూపంగా ప్రవహిస్తున్న యమునా నదిలోకి దూకి ఒక ప్రేమ జంట ఆత్మహత్య చేసుకుంది. ఇద్దరూ ఉదయం 7:30 గంటలకు ఒకరినొకరు చేతులు పట్టుకుని నదిలోకి దూకారు. అక్కడ ఉన్న వ్యక్తులు ఈ సంఘటనను తమ మొబైల్ ఫోన్లలో రికార్డ్ చేశారు, ఇది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన ఒక విషాద సంఘటన అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. నగరంలోని కొత్త యమునా వంతెనపై నుండి ఒక ప్రేమ జంట ఒకరినొకరు పట్టుకుని ఉప్పొంగుతున్న యమునా నదిలోకి దూకింది. ఈ దృశ్యాన్ని అక్కడ ఉన్న వ్యక్తులు తమ మొబైల్ ఫోన్‌లలో రికార్డ్ చేశారు, ఇది ఇప్పుడు సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతోంది. ఈ సంఘటన ఉదయం 7:30 గంటల ప్రాంతంలో జరిగింది.పోలీసులు వెంటనే మోటార్ బోట్‌తో వచ్చి నదిలో గాలించారు. కానీ వరద ప్రవాహం కారణంగా వారిద్దరినీ రక్షించలేకపోయారు. పోలీసులు ఒక రెస్క్యూ ట్యూబ్ విసిరి అమ్మాయిని కాపాడటానికి ప్రయత్నించారు. కానీ వరద ప్రవాహం కారణంగా రక్షించలేకపోయారు. ఈ సంఘటన తర్వాత, నదిలో తేలుతున్న ఒక స్కూల్ బ్యాగ్ కనిపించింది, అందులో మార్కుల జాబితా, డైరీ ఉన్నాయి. దీని ఆధారంగా ఆ బాలికను ప్రయాగ్‌రాజ్‌లోని సిర్సా (మేజా) నివాసి రామ్ అసరే కుమార్తె జ్యోతి గుప్తాగా గుర్తించారు. ఆమె ప్రస్తుతం తన అమ్మమ్మ ఇంట్లో నివసిస్తోంది. ఆమె తండ్రి ముంబైలో నివసిస్తున్నారు. ఆ యువకుడిని ఆచూకీ ఇంకా గుర్తించలేదు.

# మద్యం మత్తులో బస్సు డ్రైవర్ ర్యాష్ డ్రైవింగ్..!

**టీపీఎన్, పందర్‌పూర్ :**

మహారాష్ట్రలో ప్రభుత్వ బస్సు డ్రైవర్ ,కండక్టర్ పూటుగా మద్యం సేవించారు. ఈ క్రమంలో డ్రైవర్ బస్సును నడుపుతుండగా పలుమార్లు డివైడర్లను ఢీకొట్టేందుకు ప్రయత్నించారు ఈ విషయాన్ని గమనించిన ప్రయాణికులు వెంటనే బస్సును ఆపివేసి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. పంధర్‌పూర్ నుండి అకోట్‌కు వెళ్తున్న ST బస్సు డ్రైవర్ , కండక్టర్ మద్యం తాగి ఉన్నట్లు గుర్తించారు. ఈ సంఘటన బీడ్ జిల్లాలో జరిగింది. ఇద్దరూ మద్యం తాగి ఉండటం వల్ల బస్సులోని 37 మంది ప్రయాణికుల ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని కొంతదూరం ప్రయాణించారు. డ్రైవర్, కండక్టర్ కారణంగా బస్సులోని ప్రయాణికుల ప్రాణాలు పోయేవని వాపోయారు. MH146140 నంబర్ గల ఈ బస్సు అకోట్ డిపో నుండి వార్కారీకి ప్రయాణికులతో బయల్దేరింది. బస్సు డ్రైవర్ సంతోష్ రహతే, కండక్టర్ సంతోష్ ఝులతే డ్యూటీ సమయంలో మద్యం సేవించి ఉన్నారు. దారిలో బస్సు బీడ్ జిల్లా సరిహద్దుకు చేరుకున్నప్పుడు, డ్రైవర్ బస్సును సరిగ్గా నడపలేకపోతున్నాడని , కండక్టర్ తన సీటుపై పడుకుని ఉండటాన్ని ప్రయాణికులు గమనించారు. అనుమానం వచ్చిన ప్రయాణికులు బస్సును ఆపి బీడ్ రవాణా శాఖకు, స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని డ్రైవర్ ,కండక్టర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ప్రాథమిక విచారణలో ఇద్దరూ మద్యం సేవించినట్లు అంగీకరించారు. వారిని వైద్య పరీక్షల కోసం పంపారు. నివేదిక వచ్చిన తర్వాత, సస్పెన్షన్ తొలగింపుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.








# జపాన్ పరిశోధకుల అద్భుతం

- **సెకనులో మొత్తం నెట్‌ఫ్లిక్స్ డాటా డౌన్‌లోడ్!**

జపనీస్ సైంటిస్ట్ లు కళ్లు చెదిరే వేగంతో పని చేసే ఇంటర్నెట్ టెక్నాలజీని అభివృద్ధి చేశారు. మన దేశంలో సగటు ఇంటర్నెట్ వేగం కన్నా సుమారు 16 మిలియన్ రెట్ల వేగంతో ఈ ఇంటర్నెట్ సేవలు అందుతాయి. అంటే ఈ జపనీస్ ఇంటర్నెట్ సెకండ్‌కు 1.02 పెటాబిట్స్ వేగంతో పని చేస్తుంది. ఇది గ్లోబల్ డాటా షేరింగ్, క్లౌడ్ కంప్యూటింగ్‌ను పునర్నిర్వచించే మైలురాయి వంటి విజయం. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్స్ టెక్నాలజీ, సుమిటోమో ఎలక్ట్రిక్ అండ్ ఇంటర్నేషనల్ రీసెర్చర్స్ కలిసి ఈ విజయాన్ని సాధించాయి. స్టాండర్డ్ సైజ్‌డ్ ఫైబర్ ఆప్టిక్ కేబుల్‌స్‌ను ఉపయోగించి, సెకన్‌కు 1.02 పెటాబిట్స్ వేగంతో డాటాను 1,808 కి.మీ. దూరానికి ట్రాన్స్‌మిట్ చేసి చూపించారు. ఈ ఇంటర్నెట్ ద్వారా మొత్తం నెట్‌ఫ్లిక్స్ డాటాను ఒకే ఒక సెకన్‌లో డౌన్‌లోడ్ చేయవచ్చునని నిపుణులు చెప్తున్నారు. లక్షలాది 8కే అల్ట్రా హెచ్‌డీ వీడియోలను ఏకకాలంలో స్ట్రీమ్ చేయవచ్చునని అంటున్నారు.




# జన్మతః పౌరసత్వ రద్దుపై స్టే

అమెరికా పౌరసత్వం లేని విదేశీ వలసదారులకు జన్మించిన పిల్లలకు జన్మతః పౌరసత్వాన్ని రద్దు చేస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జారీచేసిన వివాదాదాస్పద ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ సుప్రీంకోర్టులో విచారణకు రానున్నది. ట్రంప్ జారీచేసిన ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వును న్యూ హ్యాంప్‌షైర్‌లోని ఫెడరల్ కోర్టు నిలిపివేసింది. కోర్టు ఉత్తర్వు దేశవ్యాప్తంగా వర్తిస్తుంది. అమెరికాలో చట్టవిరుద్ధంగా లేక తాత్కాలిక వీసాలతో నివసిస్తున్న వారికి పుట్టిన పిల్లలకు జన్మతః పౌరసత్వం లభించే చట్టాన్ని రద్దు చేస్తూ ఈ జనవరిలో ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీచేశారు. దీన్ని సవాల్ చేసిన పిటిషన్‌పై ఫెడరల్ జడ్జి గురువారం స్టే ఉత్తర్వులు జారీచేశారు.



# రష్యా నుంచి చముమురు కొనుగోలు చేస్తే 500% సుంకం?

- **భారత్, చైనాకు ట్రంప్ హెచ్చరికలు**

ఉక్రెయిన్ యుద్ధంపై పుతిన్ పై ట్రంప్ ఇటీవల బహిరంగంగా తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇప్పుడు రష్యా నుండి చమురు, గ్యాస్ లేదా యురేనియం వంటి ఇంధన ఉత్పత్తులను కొనుగోలు చేసే భారతదేశం ,చైనా వంటి దేశాలపై 500% సుంకం (దిగుమతి సుంకం) విధించే ప్రతిపాదనను తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు ఆయన సూచించారు. రష్యా ఇంధన ఆదాయాన్ని ఆపడం ద్వారా ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించాలని అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై ఒత్తిడి తీసుకురావడం అమెరికా యొక్క లక్ష్యం. ఇది పూర్తిగా నా నిర్ణయం. వారు (కాంగ్రెస్) బిల్లును ఆమోదించినా ఆమోదించకపోయినా, నేను దానిని అమలు చేస్తానని ఘాటుగా వ్యాఖ్యలు చేశారు ట్రంప్.




# చైనా అత్యంత శక్తివంతమైన ఆయుధం..

- **30 నిమిషాల్లో న్యూయార్క్ నగరం నాశనం**

చైనా ఇటీవల DF5B అనే లాంగ్ రేంజ్ క్షిపణిని ప్రవేశపెట్టింది. ఇది బహుళ అణు వార్‌హెడ్‌లను మోసుకెళ్లగలదు. ప్రతి వార్‌హెడ్ యొక్క పేలుడు శక్తి హిరోషిమాపై వేసిన బాంబు కంటే 200 రెట్లు ఎక్కువ బలంగా ఉంటుంది.ఈ క్షిపణి 12,000 కిలోమీటర్ల దూరం ప్రయాణించగలదు. అంటే దీనిని బీజింగ్ నుండి ప్రయోగిస్తే, మీ ఆన్‌లైన్ ఫుడ్ ఆర్డర్ వచ్చేలోపు న్యూయార్క్ చేరుకోవచ్చు.
ఈ వార్‌హెడ్‌లు 3 నుండి 4 మెగాటన్ల శక్తి విడుదల చేస్తాయి. ఇది కిలోటన్లు కాదు, మెగాటన్లు. అంటే మొత్తం నగరాన్ని తుడిచిపెట్టేంత విధ్వంసక శక్తి. ఇది కొత్త టెక్నాలజీ కాదు. DF 5B చాలా సంవత్సరాలుగా ఉంది. చైనా ప్రపంచానికి ఇది ఇప్పటికీ చాలా ముఖ్యమైనదని గుర్తు చేస్తోంది.
DF5B అనేది ఒక ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి (ICBM). ఇది బహుళ అణు వార్‌హెడ్‌లను మోసుకెళ్లగల సామర్థ్యం కలిగి ఉంటుంది. ప్రతి వార్‌హెడ్ యొక్క పేలుడు శక్తి హిరోషిమాపై వేసిన బాంబు కంటే ప్రమాదకరమైనది. DF5B 12,000 కిలోమీటర్ల దూరం ప్రయాణించగలదు. అంటే దీనిని బీజింగ్ నుండి ప్రయోగిస్తే, అది కేవలం 30 నిమిషాల్లో న్యూయార్క్ చేరుకోగలదు.
ఇంత తక్కువ సమయంలో ఒక నగరం మొత్తం నాశనం అవుతుందనే ఆలోచనే భయంగా ఉంది. ఈ వార్‌హెడ్‌ల శక్తి 3 నుండి 4 మెగాటన్లు. మెగాటన్ అంటే అది భారీ పేలుడుకు కారణమవుతుంది, అది మొత్తం నగరాన్ని తుడిచిపెట్టగలదు. హిరోషిమాపై వేసిన బాంబు శక్తి కేవలం 15 కిలోటన్లు మాత్రమే. అది ఎంత నష్టాన్ని కలిగించిందో మనందరికీ తెలుసు. DF5B యొక్క వార్‌హెడ్‌లు దాని కంటే 200 రెట్లు ఎక్కువ శక్తివంతమైనవి.

**పాత సాంకేతికత, కొత్త సందేశం**

DF5B కొత్త టెక్నాలజీ కాదు. చైనా చాలా సంవత్సరాలుగా దీనిని కలిగి ఉంది. కానీ ఇప్పుడు చైనా ఇప్పటికీ చాలా బలంగా ఉందని ప్రపంచం ముందు ఉంచడం ద్వారా సందేశాన్ని ఇస్తోంది. అది తన సైనిక శక్తిని చూపించాలనుకుంటోంది. ఈ క్షిపణిని ప్రవేశపెట్టడం ప్రపంచవ్యాప్తంగా ఆందోళనను పెంచింది. చైనా అటువంటి ఆయుధాలను ప్రదర్శించడం ద్వారా తన శక్తిని ప్రదర్శిస్తోంది. ఎలాంటి సవాలునైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉందని ఇతర దేశాలకు సందేశాన్ని ఇస్తోంది.

**ఇది ప్రమాదమా?**

DF5B యొక్క పరిధి మరియు శక్తిని బట్టి చూస్తే, ఇది ఒక భారీ ముప్పు అని స్పష్టంగా తెలుస్తుంది. న్యూయార్క్ వంటి పెద్ద నగరాన్ని నాశనం చేయగల సామర్థ్యం ఉన్న ఈ క్షిపణి ప్రపంచానికి ఒక హెచ్చరిక. ఇది రక్షణ కోసం మాత్రమే అని చైనా చెబుతున్నప్పటికీ, చాలా దేశాలు దీనిని దాడి ఆయుధంగా చూస్తున్నాయి.

# పాకిస్థాన్‌కు తలనొప్పిగా మారిన బలూచిస్థాన్ స్వాతంత్ర్య ఉద్యమం




మన దాయాది దేశం పాకిస్థాన్ గత కొన్ని నెలలుగా అనేక సమస్యలతో సతమతమవుతోంది. ఇటీవలి 'ఆపరేషన్ సిందూర్' ద్వారా తీవ్ర నష్టాలను చవిచూసింది. ఆర్థిక సంక్షోభం, ఉగ్రవాద సమస్యలతో పాటు, ఇప్పుడు బలూచిస్థాన్‌లో స్వాతంత్ర్య ఉద్యమం కొత్త సవాలుగా మారింది. బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) తమ 'ఆపరేషన్ బాంబ్' మరియు 'హెరాఫ్ 2.0' ద్వారా పాకిస్థాన్ సైన్యంపై దాడులను తీవ్రతరం చేసింది. ఈ ఉద్యమం పాకిస్థాన్‌కు రాజకీయ, ఆర్థిక సంక్షోభంగా పరిణమిస్తోంది.

**ఆపరేషన్ బాంబ్, హెరాఫ్ 2.0**

బీఎల్ఏ తమ 'ఆపరేషన్ బాంబ్' కింద పంజ్‌గూర్, కీచ్ ప్రాంతాల్లో బలమైన దాడులు చేసింది. 'హెరాఫ్ 2.0'లో సైనిక స్థAVరాలు, రవాణా మార్గాలను లక్ష్యంగా చేసుకుంది. గతంలో జఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు హైజాక్‌తో సహా బీఎల్ఏ దాడులు దేశవ్యాప్త దృష్టిని ఆకర్షించాయి. సమన్వయ దాడులు, ఆధునిక ఆయుధాల వినియోగం ఈ ఉద్యమం బలాన్ని సూచిస్తున్నాయి. ఇవి పాకిస్థాన్ సైన్యానికి తీవ్ర సవాలుగా మారాయి.

**సహజ వనరులు ఉన్నా అభివృద్ధి లోపం**

బలూచిస్థాన్ పాకిస్థాన్‌లో అతిపెద్ద ప్రావెన్స్, దేశ భూభాగంలో 43 శాతం ఆక్రమిస్తుంది. ఒకవేళ బలూచిస్థాన్ విడిపోతే, పాకిస్థాన్‌కు గణనీయమైన నష్టం జరుగుతుంది. ఈ ప్రాంతంలో వాయుగ్యం, బంగారం, రాగి వంటి సహజ వనరులు సమృద్ధిగా ఉన్నప్పటికీ, స్థానికులు పేదరికం, అభివృద్ధి లోపంతో బాధపడుతున్నారు. చైనా-పాకిస్థాన్ ఆర్థిక కారిడార్ (సీపీఈసీ)ను బలూచ్ నాయకులు దోపిడీగా భావిస్తున్నారు, ఇది ఉద్యమానికి ఇంధనంగా మారింది. స్థానికులకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించకపోతే, ఈ ఉద్యమం మరింత ఊపందుకునే అవకాశం ఉంది.

**ఆధునిక యుద్ధ తంత్రాలు**

బీఎల్ఏకు చెందిన మజీద్ బ్రిగేడ్, ఫతేహ్ స్క్వాడ్‌లు ఆత్మాహుతి దాడులు, మహిళా యోధులతో సహా ఆధునిక యుద్ధ తంత్రాలను అనుసరిస్తున్నాయి. 2022-2025 మధ్య మహిళా ఆత్మాహుతి దాడులు ఉద్యమం తీవ్రతను చాటిచెబుతున్నాయి. ఈ దాడులు పాకిస్థాన్‌పై రాజకీయ, సైనిక ఒత్తిడిని పెంచుతున్నాయి.

**విదేశీ జోక్యం ఆరోపణలు**

బీఎల్ఏకు భారత్, ఆఫ్ఘనిస్థాన్, ఇరాన్ మద్దతు ఇస్తున్నాయని పాకిస్థాన్ ఆరోపిస్తోంది. అయితే, బీఎల్ఏ తమ ఉద్యమం స్వతంత్రమని, స్థానిక గ్రీహితలే దీనికి ఇంధనమని చెబుతోంది. ఈ ఆరోపణలకు ఘనమైన ఆధారాలు లేనప్పటికీ, స్థానిక యువత మద్దతు ఉద్యమాన్ని బలపరుస్తోంది. విదేశీ జోక్యం ఆరోపణలు రాజకీయ దుష్ప్రచారంగా కనిపిస్తున్నాయి.

**పాకిస్థాన్ సైన్యం చర్యలు**

పాకిస్థాన్ సైన్యం తిరుగుబాటును అణచివేయడానికి భారీ ఆపరేషన్‌లు చేపడుతోంది. 2025లో కచ్చీలో 27 మంది తిరుగుబాటుదారులను చంపినట్లు పేర్కొంది. అయితే, బలవంతపు అదృశ్యాలు, మానవ హక్కుల ఉల్లంఘనలు బలూచ్ ఆగ్రహాన్ని మరింత పెంచుతున్నాయి, ఉద్యమాన్ని బలోపేతం చేస్తున్నాయి.

# శుభాంషు శుక్లా రిటర్న్ జర్నీ అప్పుడే..
# వారం రోజులు క్వారైంటన్



శుభాన్షు శుక్లా రిటర్న్ జర్నీకి ముహూర్తం ఫిక్స్ అయ్యింది. ఈనెల 14న అంతరిక్ష కేంద్రం నుండి బయలుదేరి 15న కాలిఫోర్నియా సమీపంలోని సముద్రంలో దిగుతారు.
జులై 15న శుభాన్షు శుక్లా తిరిగి రావడం భారత దేశానికి గర్వకారణం అవుతుంది. శుభాన్షు శుక్లా తిరిగి రావడం భారతదేశ అంతరిక్ష కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేస్తుంది. నాసా ప్రత్యక్ష ప్రసారం చేయనుంది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ISS)ను సందర్శించిన తొలి భారతీయుడు గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా, ఆకాశ్ గంగా అనే విజయవంతమైన మిషన్ తర్వాత భూమికి తిరిగి రావడానికి సిద్ధమవుతుండటంతో, భారతదేశం తన అంతరిక్ష యాత్రలో చారిత్రాత్మక మైలురాయిని సాధించనుంది. శుభాన్షు శుక్లా మరో ముగ్గురు సిబ్బంది జూన్ 25న ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్ నుండి బయలుదేరారు. వారు జూన్ 26న అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నారు. వాతావరణం ల్యాండింగ్‌కు అనుకూలంగా ఉంటే, పైలట్ శుభాన్షు ఎగురవేసిన డ్రాగన్ క్యాప్సూల్ గ్రేస్ జూలై 15న సురక్షితమైన నీటిలో దిగుతుంది. ల్యాండింగ్ జూలై 15, 2025న భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3:00 గంటలకు జరగవచ్చు. శుభాన్షు శుక్లా కాలిఫోర్నియా తీరంలో ల్యాండ్ అయిన వెంటనే వ్యోమగాములను ఏడు రోజుల పాటు క్వారంటైన్ను తరలించనున్నట్లు అధికారులు తెలిపారు. వారం రోజుల పాటు ఇస్రోకు చెందిన వైద్యాధికారులు వ్యోమగాములను ఆరోగ్యం, ఫిట్ నెస్ ను నిరంతరం పర్యవేక్షిస్తారని అన్నారు. అంతరిక్షం నుంచి భూమికి బయల్దేరే ముందు కూడా వారికి పలు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. క్వారంటైన్ లో ఉన్న వారం రోజుల్లో అంతరిక్ష యాత్ర వల్ల వ్యోమగాముల శరీరాలపై పడిన ప్రభావాన్ని వైద్యాధికారులు అధ్యయనం చేస్తారని తెలిపారు. వారి బాడీలో రక్త ప్రవాహం, హృదయనాళాలు, మెదడు పనితీరును అంతరిక్ష యాత్ర ఎలా ప్రభావితం చేసిందనే విషయాలను పరిశీలిస్తారన్నారు.




## టాటా ఎలక్ట్రిక్ కార్లపై బంపర్ ఆఫర్

ఇండియాలో కార్ల వినియోగం బాగా పెరిగింది. పెట్రోల్ అలాగే డీజిల్ ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో... చాలామంది ఎలక్ట్రిక్ వాహనాలకు మొగ్గు చూపుతున్నారు. దీనికి తగ్గట్టుగానే కంపెనీలు రకరకాల కార్లను లాంచ్ చేస్తున్నాయి. ఇలాంటి నేపథ్యంలో టాటా మోటార్స్ అదిరిపోయే శుభ వార్త చెప్పింది. తమ ఎలక్ట్రిక్ కార్ల పై డిస్కౌంట్ ప్రకటించింది. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం.. 15% సేల్స్ తగ్గాయని.. ఈసారి డిస్కౌంట్ ప్రకటించింది. ఇందులో భాగంగానే హారియర్ ఎలక్ట్రిక్ కారుపై లక్ష రూపాయల వరకు డిస్కౌంట్ అందించేందుకు సిద్ధమైంది. అయితే ఇందులో కొన్ని మోడల్స్ పైనే ఈ ఆఫర్ ఉంది. కొన్ని నగరాలకు మాత్రమే ఈ ఆఫర్లు పరిమితం చేసింది. అదే సమయంలో టాటా టియాగో ఎలక్ట్రిక్ కారు లాంగ్ రేంజ్ మోడల్ పైన 40,000 వరకు డిస్కౌంట్ అందిస్తున్నారు.
వినియోగదారులు తమ పాత కారును అమ్మేస్తే 20,000 డిస్కౌంట్ కూడా ఇవ్వనున్నారు. ఎక్స్చేంజ్ బోనస్ కింద 20,000 పొందే అవకాశాలు ఉన్నట్లు ప్రకటన చేసింది. టాటా నెక్సన్ EV పైన 30 వేల ఎక్స్చేంజ్ బోనస్ అందిస్తున్నారు. అదనంగా ఆరు నెలల పాటు టాటా పవర్ చార్జింగ్ స్టేషన్ లో 1000 యూనిట్ల ఉచిత చార్జింగ్ కూడా ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. టాటా కరువు ఎలక్ట్రానిక్ కారుపై... 50 వేల వరకు ఎక్స్చేంజి బోనస్ కూడా అందిస్తున్నారు. ఈ ఆఫర్ కొన్ని రోజుల వరకు మాత్రమే ఉంటుందని ప్రకటన చేశారు.

## ముంబైలో టెస్లా షోరూం ప్రారంభం



**టీపీఎన్, ముంబై :**
టెస్లాకార్లు భారత్ రోడ్లపై పరుగులు పెట్టేందుకు రెడీ అయ్యాయి. అంతర్జాతీయ ఈవీ కార్ల దిగ్గజం టెస్లా..భారత్‌లో అడుగుపెట్టబోతున్నది. దేశంలో తన తొలి షోరూంను వచ్చేవారంలో ప్రారంభించబోతున్నట్టు తెలుస్తున్నది. ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్ నెలకొల్పిన తన తొలి ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ఈ నెల 15న ప్రారంభించబోతున్నది. ఎలాన్ మస్క్ నాయకత్వంలో నడుస్తున్న టెస్లా..ఈ షోరూం ప్రారంభోత్సవానికి ఎంపిక చేసిన వ్యక్తులకు మాత్రమే ఆహ్వానాలు పంపింది.

# ఆచితూచి అడుగు వేయండి

**టీపీఎన్, ముంబై :**
దేశీయ స్టాక్‌మార్కెట్లు ఈ వారం మిశ్రమంగా చలించొచ్చు. అంతర్జాతీయ పరిణామాలు, అమెరికాతో వాణిజ్య ఒప్పందం వంటివి సూచీల గమనాన్ని నిర్దేశిస్తాయి. చివరి స్వింగ్ హై నుంచి 9 సెషన్లలో నిఫ్టీ దాదాపుగా 587 పాయింట్లే మేర పతనమైంది. 25,000 పైన సూచీకి బలమైన మద్దతు ఉంది. ఇప్పటికే స్వల్పకాలంలో ఎక్కువగా పతనమవ్వడం, కొనుగోళ్ల మద్దతు దొరికితే మళ్లీ బుల్ రంకెల్ వేయొచ్చు. ప్రస్తుతం ఎఫ్ఎంసీజీ, ఎంఎన్‌సీ, బ్యాంకింగ్, ఫైనాన్స్ షేర్లు బలంగా ఉన్నాయి. ఐటీ, మీడియా, కన్జూమర్ డ్యురబుల్స్, మెటల్, ఆటో షేర్లలో స్వల్పకాల బలహీనత కనిపిస్తోంది.




**స్టాక్ రికమెండేషన్స్**
ఎస్బీఐ లైఫ్: 52వారాల కనిష్ఠం నుంచి 33 శాతం మేర ఎగిసిన ఈ షేర్లు ప్రస్తుతం 52 వారాల గరిష్ఠ స్థాయిని తాకేందుకు సిద్ధమవుతున్నాయి. మూమెంటమ్, రిలేటివ్ స్ట్రెంత్ బలంగా ఉన్నాయి. చివరి 3 నెలల్లో ఈ కౌంటర్ 23 శాతం మేర రాబడి అందించింది. గత శుక్రవారం రూ.1835 వద్ద ముగిసిన ఇందులో ఇన్వెస్టర్లు రూ.1950 టార్గెట్ ధరతో రూ.1800 శ్రేణిలో పొజిషన్ తీసుకోవాలి. రూ.1740 వద్ద స్టాప్‌లాస్ పెట్టుకోవాలి.

**కొటక్ బ్యాంకు:**
సుదీర్ఘకాలం సైడ్‌వేస్‌లో చలించిన ఈ షేర్లు ప్రస్తుతం జీవితకాల గరిష్ఠాన్ని తాకేందుకు దూకుడు కనబరుస్తున్నాయి. బేస్ పైన బేస్ ఏర్పడటం సానుకూల అంశం. దీనిని బ్రేకౌట్ చేసేందుకు రెడీగా ఉంది. బ్యాంకింగ్ రంగానికి మూమెంటమ్ రాగానే ఇది మెరుగైన రాబడి ఇవ్వొచ్చు. నిఫ్టీతో పోలిస్తే మెరుగ్గా రాణిస్తోంది. గత శుక్రవారం రూ.2220 వద్ద ముగిసిన ఈ కౌంటర్లో ఇన్వెస్టర్లు రూ.2320 టార్గెట్ ధరతో రూ.2200 శ్రేణిలో ప్రవేశించాలి. రూ.2150 వద్ద స్టాప్‌లాస్ ఉంచుకోవాలి.

**జైడస్ లైఫ్:**
కొన్ని నెలలుగా డౌన్‌ట్రెండులో కొనసాగిన ఈ షేర్లు ప్రస్తుతం రివర్సల్ అవుతున్నాయి. హయ్యర్ లోస్ ఫామ్ చేస్తూ 52వారాల కనిష్ఠం నుంచి 23శాతం మేర ఎగిసింది. గత శుక్రవారం నాటి నష్టాల మార్కెట్లోనూ ఈ షేర్లు 0.68% మేర లాభపడి 979 వద్ద ముగిశాయి. ఇన్వెస్టర్లు రూ.1050 టార్గెట్ ధరతో రూ.960 శ్రేణిలో ఈ కౌంటర్లో ప్రవేశించాలి. రూ.910 వద్ద స్టాప్‌లాస్ పెట్టుకోవాలి.


**జేఎస్‌డబ్ల్యూ ఇన్ఫ్రా:**
జీవితకాల గరిష్ఠం తర్వాత 40% మేర దిద్దుబాటుకు లోనైన ఈ షేర్లు ప్రస్తుతం దూకుడు కనబరుస్తున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి రివరల్స్ మొదలైనప్పటి నుంచి మంచి రాబడి అందిస్తున్నాయి. ప్రస్తుతం ఇందులో ఒడుదొడుకులు తగ్గాయి. రిలేటివ్ స్ట్రెంత్ పెరుగుతోంది. గత శుక్రవారం రూ.317 వద్ద ముగిసిన ఈ కౌంటర్లో మదుపరులు రూ.385 టార్గెట్ ధరతో రూ.310 శ్రేణిలో పొజిషన్ తీసుకోవాలి. రూ.300 వద్ద స్టాప్‌లాస్ తప్పనిసరి.

**ఎటర్నల్:**
52వారాల కనిష్ఠం నుంచి 5% ఎగిసిన ఈ షేర్లు ప్రస్తుతం స్వల వ్యవధి బ్రేకౌట్‌కు రెడీ అయ్యాయి. గత శుక్రవారం నాటి పతనంలో ఈ షేర్లు తట్టుకొని లాభాల్లో ముగిశాయి. రిలేటివ్ స్ట్రెంత్ క్రమంగా పెరుగుతోంది. రేంజ్ కాంట్రాక్షన్ కనిపిస్తోంది. ప్రస్తుతం రూ.263 వద్ద చలిస్తున్న ఈ కౌంటర్లో ఇన్వెస్టర్లు రూ.290 టార్గెట్ ధరతో రూ.260 శ్రేణిలో ప్రవేశించాలి. రూ.250 వద్ద స్టాప్‌లాస్ పెట్టుకోవాలి.

మూర్తి నాయుడు పాదం
నిఫ్ట్ మాస్టర్
స్టాక్ మార్కెట్ అనలిస్ట్
+91 988 555 9709

# 2026లో భారత్ వాణిజ్య లోటు $300 బిలియన్లు : ICICI బ్యాంక్ నివేదిక

**టీపీఎన్, ముంబై :**
ICICI బ్యాంక్ తాజా అంచనాల ప్రకారం, 202526 ఆర్థిక సంవత్సరంలో భారత్ వాణిజ్య లోటు $300 బిలియన్లకు పెరిగే అవకాశం ఉంది. ఇది గత సంవత్సరాలతో పోలిస్తే మరింత పెరుగుదల. 202425లో వాణిజ్య లోటు $287 బిలియన్లు కాగా, 202324లో ఇది $245 బిలియన్లు. తాజా అంచనాల ప్రకారం, ఇది **జీడీపీలో సుమారు 7%**ను సూచిస్తుంది.
బ్యాంక్ తెలిపిన ప్రకారం, వాణిజ్య లోటు పెరుగుతున్న ప్రధాన కారణం నాన్‌ఆయిల్ ఎగుమతుల బలహీనత. ఇవి వేగంగా పెరుగుతున్న దిగుమతులతో పోలిస్తే సరిపడలేకపోతున్నాయి. అంతేకాక, బలమైన దేశీయ ఆర్థిక వృద్ధి కారణంగా దిగుమతుల పరిమాణం పెరుగుతుంది, దీని వలన ఎగుమతులుదిగుమతుల మధ్య తేడా మరింత విస్తరిస్తోంది.
అయితే, ఈ లోటుతోపాటు ఒక సానుకూల



అంశం కూడా ఉంది. సర్వీసుల ఎగుమతులు మరియు ప్రవాస భారతీయుల రెమిటెన్సులు వంటి స్థిరమైన ఆదాయాలు, కరెంట్ అకౌంట్ లోటును (CAD) **జీడీపీలో 0.7% (దాదాపు $30 బిలియన్లు)**గా నియంత్రించగలవని ICICI అంచనా వేస్తోంది. కరెంట్ అకౌంట్ లోటులో వాణిజ్య లోటుతో పాటు పెట్టుబడి ఆదాయాలు, రెమిటెన్సులు వంటి ఇతర విదేశీ ఆదాయాలు కూడా ప్రభావం చూపుతాయి.
వాణిజ్య లోటు అంటే, దేశం దిగుమతి చేసుకునే వస్తువుల విలువ, ఎగుమతుల విలువ కంటే అధికంగా ఉన్నప్పుడు ఏర్పడే పరిస్థితి. భారత్‌లో ఇది ఒక పదేపదే ఎదురయ్యే సమస్యగా మారింది. ముఖ్యంగా చమురు రంగం తప్ప మిగిలిన రంగాల్లో ఎగుమతుల పోటీతత్వం మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉంది.
ఈ నేపథ్యంలో, నాన్‌ఆయిల్ ఎగుమతులను ప్రోత్సహించడం, దిగుమతులపై ఆధారాన్ని తగ్గించడం ద్వారా **దేశం మొత్తం బహిరంగ ఆర్థిక స్థిరత్వం (బ్యాలెన్స్ ఆఫ్ పేమెంట్స్)**ను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని బ్యాంక్ నివేదిక స్పష్టం చేసింది. వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశీయ ఆర్థిక వ్యవస్థ నేపథ్యంలో, రాబోయే రోజుల్లో ఈ వాణిజ్య అసమతుల్యతలను సమర్థవంతంగా ఎదుర్కోవడం చాలా కీలకమని హెచ్చరించింది.

# సానుకూల గ్లోబల్ సంకేతాలతో భారత స్టాక్ మార్కెట్ స్థిర ప్రారంభం..!



**టీపీఎన్, ముంబై :**
సానుకూల అంతర్జాతీయ సంకేతాలు, అలాగే PSU బ్యాంకులు మరియు ఐటీ రంగాల్లో ప్రారంభంలో ఉన్న కొనుగోళ్ల ఆసక్తి కారణంగా, భారత స్టాక్ మార్కెట్ సోమవారం స్థిరంగా ప్రారంభమైంది. ఉదయం 9:27 IST సమయంలో, BSE సెన్సెక్స్ స్వల్పంగా 1.35 పాయింట్లు పెరిగి 84,057.55 వద్ద ట్రేడవుతుండగా, NSE నిఫ్టీ కూడా 6.50 పాయింట్లు లేదా 0.03% పెరిగి 25,644.30 వద్ద కొనసాగింది. నిఫ్టీ బ్యాంక్ 15.15 పాయింట్ల లాభంతో 57,459.05 వద్ద కొనసాగింది. మార్కెట్ విశ్లేషకుల ప్రకారం, పశ్చిమాసియాలో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు తగ్గుతుండడం, అలాగే బ్రెంట్ క్రూడ్ ధరలు బ్యారెల్‌కు $67కి పడిపోవడం వంటి అంశాలు మార్కెట్ మనోభావాలకు మద్దతు ఇవ్వడంలో కీలకంగా నిలిచాయి. అమెరికాచైనా, అమెరికాభారత్ మధ్య వాణిజ్య చర్చల్లో సానుకూలత కనబడుతున్నట్టు వచ్చిన నివేదికలు పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంచుతున్నాయి. జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజిస్ట్ డాక్టర్ వీకే విజయకుమార్ మాట్లాడుతూ, గత రెండు వారాల మార్కెట్ ర్యాలీలకు HDFC బ్యాంక్, ICICI బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, లార్సెన్ & టౌబ్రో వంటి లార్జ్ క్యాప్ స్టాక్స్ ప్రధాన కారణమని తెలిపారు. ఇవి బలమైన సంస్థాగత కొనుగోళ్లకు కేంద్రంగా నిలిచాయని ఆయన పేర్కొన్నారు.


**మిడ్క్యాప్ మరియు స్మాల్‌క్యాప్ స్టాక్‌లు కూడా లాభాలు నమోదు చేశాయి.**
- నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 220.90 పాయింట్లు (0.37%) పెరిగి 59,606.05 వద్దకు చేరింది.
- నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 153.35 పాయింట్లు (0.81%) పెరిగి 19,130.15 వద్ద స్థిరపడింది.

**సెన్సెక్స్‌లో నష్టపోయిన టాప్ షేర్లు:**
- M&M
- కోటక్ మహీంద్రా బ్యాంక్
- భారతి ఎయిర్‌టెల్
- HDFC బ్యాంక్
- NTPC
- అల్ట్రాటెక్ సిమెంట్

**లాభాల్లో కొనసాగిన షేర్లు:**
- ట్రెంట్
- SBI
- లార్సెన్ & టౌబ్రో
- ఆక్సిస్ బ్యాంక్
- హిందుస్తాన్ యూనిలీవర్

డాలర్ ఇండెక్స్ బలహీనత విదేశీ పెట్టుబడిదారులకు లాభదాయకంగా మారింది. రిటైల్ పెట్టుబడిదారుల్లో కొనసాగుతున్న ఆశావాదం దేశీయ పెట్టుబడుల ప్రవాహాన్ని సమర్థిస్తోంది. నిపుణుల సూచన ప్రకారం, ప్రస్తుత బుల్లిష్ మార్కెట్ ట్రెండ్‌ను దృష్టిలో ఉంచుకుని పెట్టుబడి కొనసాగించడం సమంజసం. అయితే, మార్కెట్ ఇప్పటికే ఎక్కువగా విలువపడినందున కొత్త పెట్టుబడులు చేపడుతున్నప్పుడు జాగ్రత్త అవసరమని హెచ్చరిస్తున్నారు.

**జూన్ 27న:**
- విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (FIIs) ₹1,397.02 కోట్ల విలువైన ఈక్విటీలను కొనుగోలు చేశారు.
- దేశీయ సంస్థాగత పెట్టుబడిదారులు (DIIs) ₹588.93 కోట్ల విలువైన షేర్లను విక్రయించి నికర విక్రేతలుగా నిలిచారు.






# దేశంలో కొత్త బ్యాంకులు?

**టీపీఎన్, న్యూఢిల్లీ :**
దేశంలో కొత్త బ్యాంకులు రాబోతున్నాయి. దశాబ్దకాలం తర్వాత రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మళ్లీ బ్యాంకింగ్ లైసెన్సులను జారీ చేయబోతున్నట్టు తెలుస్తున్నది. దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధికి దోహదపడేలా బ్యాంకింగ్ రంగ విస్తరణపై కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్బీఐ చర్చిస్తున్నట్టు చెప్తున్నారు. 2014 తర్వాత మరోసారి నూతన బ్యాంకుల కోసం ఆర్బీఐ లైసెన్సులు ఇచ్చే వీలుందని ఓ కథనంలో బ్లూంబర్గ్ తెలిపింది. అయితే అటు ఆర్థిక శాఖ నుంచిగానీ, ఇటు ఆర్బీఐ నుంచిగానీ దీనిపై ఎలాంటి స్పందనా రాలేదు.



# మే 2025లో 9 నెలల కనిష్ఠానికి భారత పారిశ్రామిక వృద్ధి

**టీపీఎన్, న్యూఢిల్లీ :**
భారతదేశ పారిశ్రామిక ఉత్పత్తి వృద్ధి **మే 2025లో కేవలం 1.2%**కు పరిమితమైందని జాతీయ గణాంక కార్యాలయం (NSO) వెల్లడించింది. ఇది గత 9 నెలల కనిష్ఠ స్థాయిగా నిలిచింది. విద్యుత్ ఉత్పత్తి మరియు గనుల రంగాల్లో తీవ్ర మందగమనం ఈ వృద్ధి తగ్గుదలకు ప్రధాన కారణాలుగా గుర్తించబడింది.
ఈ గణాంకం ఏప్రిల్‌లో నమోదైన 2.6% వృద్ధితో పోలిస్తే గణనీయమైన క్షీణతను చూపుతోంది. అంతేకాక, ఏప్రిల్ గణాంకాన్ని మునుపటి అంచనా 2.7% నుంచి దిగువకు సవరించారు.
ఇండెక్స్ ఆఫ్ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ (IIP) ప్రకారం, విద్యుత్ ఉత్పత్తి 5.8% క్షీణించగా, గనుల ఉత్పత్తి 0.1% తగ్గుదలను ఎదుర్కొంది. ఈ రంగాలలోని బలహీనత పారిశ్రామిక ఉత్పత్తిపై ప్రభావాన్ని చూపుతోంది. అయితే, తయారీ రంగం మాత్రం కొంత ఉపశమనాన్ని ఇచ్చింది. యంత్రాలు, ప్రాథమిక లోహాలు, నాన్ మెటాలిక్ ఖనిజాలు వంటి ఉపరంగాల్లో వృద్ధితో కలిపి తయారీ రంగం 2.6% వృద్ధిని నమోదు చేసింది. కానీ ఇది గత సంవత్సరం మే నెలలో నమోదైన 5.1% వృద్ధితో పోలిస్తే తక్కువగా ఉంది.
రంగాల వారీగా విశ్లేషిస్తే:
- వినియోగ వస్తువుల ఉత్పత్తి బలహీనంగా కొనసాగుతోంది — ఇది వినియోగ డిమాండ్‌లో మందగమనాన్ని సూచిస్తోంది.
- క్యాపిటల్ గూడ్స్ మరియు మౌలిక సదుపాయాల ఉత్పత్తి మాత్రం కొంత హోరుతెచ్చాయి, అయితే ఇవి మొత్తం పారిశ్రామిక వృద్ధిపై మరింత బలమైన ప్రభావాన్ని చూపలేకపోయాయి.

మేలో IIP సూచీ విలువ 156.6గా ఉండగా, ఇది మే 2024లోని 154.7తో పోలిస్తే స్వల్ప పెరుగుదలే అయినప్పటికీ, వృద్ధి రేటు మందగించింది. ఇది అంతర్జాతీయ అనిశ్చిత పరిస్థితులు మరియు దేశీయ డిమాండ్ లోపం మధ్య పారిశ్రామిక పునరుద్ధరణ సుస్థిరతపై సందేహాలను కలిగిస్తోంది.
ఈ వృద్ధి మందగమనం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) యొక్క ద్రవ్య విధాన నిర్ణయాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇప్పటికే అధిక ద్రవ్యోల్బణ ఒత్తిళ్ల మధ్య, ఆర్బీఐ వృద్ధిని ఎలా ప్రోత్సహించాలి అన్నదానిపై చర్చలు కీలకంగా మారే అవకాశం ఉంది.

# చిరుద్యోగి టు సీఈఓ జర్నీ..



ప్రియా నాయర్.. వ్యాపార ప్రపంచంలో ఈమె తెలియనివారుండరు. 2014 లో చాలా రాష్ట్రాల్లో కరెంటు కోతలెక్కువ. ఇంటర్నెట్ పరిచయమే లేదు. టీవీల్లేని పల్లెటూర్లే ఎక్కువగా ఉండేవి. హెచ్‌యూఎల్ దేశంలోనే పేరున్న ఫాస్ట్ మూవింగ్ కన్జ్యూమర్ గూడ్స్ సంస్థ. దీని వినియోగదారులు ఎక్కువగా గ్రామీణులే. మరి వారికి కొత్త ఉత్పత్తులను పరిచయం చేయడమెలా? అప్పుడే ఓ కొత్త క్యాంపెయిన్‌కి శ్రీకారం చుట్టారు ప్రియ. తక్కువ ధరకే వస్తుండటంతో బేసిక్ ఫోన్ అందరి ఇళ్లల్లో కనిపించడం మామూలైంది. దీంతో పాట, జోక్, చిన్న సీన్స్ వినాలనుందా... మా నంబరుకి ఒక్క మిస్డ్ కాల్ ఇవ్వండి అని ప్రచారం మొదలుపెట్టారు. డబ్బులెలాగూ ఖర్చవ్వవు అని చాలామంది ట్రై చేశారు. మిస్డ్ కాల్ ఇస్తే తిరిగి కాల్ రావడమే కాదు... చెప్పినట్టుగానే ఎంటర్‌టైన్‌మెంట్ ఉండేది. కాకపోతే మధ్యలో యాడ్‌లూ వస్తాయి. అప్పట్లోనే మూడు కోట్ల మందికి చేరువైందీ క్యాంపెయిన్. అంతేకాదు పల్లెలకి రిన్, క్లోజ్‌అప్, వీల్ వంటి ఎన్నో ఉత్పత్తులు పరిచయమయ్యాయి. ఆస్కార్ ఆఫ్ అడ్వర్టైజ్‌మెంట్ గా చెప్పే కేన్స్ లయన్స్ ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ క్రియేటివిటీ నుంచి మూడు గోల్డెన్ లయన్స్ అవార్డులూ వచ్చాయి. ఒకప్పుడు ఇది చాలామంది బిజినెస్ విద్యార్థులకు బిజినెస్ లెసన్ కూడా. ప్రియ వాళ్లది మలయాళం ఫ్యామిలీ. కానీ ఆమె పెరిగిందంతా ముంబయిలో. బీకాం, సింబయాసిస్ ఇన్‌స్టిట్యూట్ నుంచి ఎంబీఏ పూర్తిచేశారు. చదువవ్వగానే హెచ్‌యూఎల్ సేల్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగంలో ఉద్యోగంలో చేరారు. అంచెలంచెలుగా ఎదుగుతూ 2012కల్లా మేనేజ్‌మెంట్ బోర్డులో స్థానం సంపాదించారు. 2022లో బ్యూటీ అండ్ వెల్‌బీయింగ్ విభాగానికి గ్లోబల్ సీఎంఓ అయ్యారు. ప్రస్తుతం అదే విభాగానికి ప్రెసిడెంట్‌గా చేస్తున్నారు. తాజాగా సీఈఓ అండ్ ఎండీగా సెలెక్ట్ అయ్యారు. దాదాపు ముప్పై ఏళ్ల అనుభవం. అలాగని సులువుగా ఏమీ సాగలేదామె ప్రయాణం. ఫస్ట్ డేస్ లో మార్కెటింగ్‌లో, ఫ్యాక్టరీల్లో అమ్మాయిలే కనిపించేవారు కాదు. ఎంత కష్టమైన పనైనా చేస్తూ వెళ్లారామె. ఫ్యాక్టరీల్లో మహిళలకు టాయ్‌లెట్లూ ఉండేవి కాదు. అవి వచ్చేలా చూశారు. మార్గం లేదా? అయితే సృష్టించడమే అనే సిద్ధాంతాన్ని నమ్మేవారు ప్రియ. తను పడిన ఇబ్బందులు తరవాతి తరం మహిళలు పడొద్దు అనుకునేవారట. మనసుతో ఆలోచిస్తారు.. ప్రియ గురించి చాలామంది చెప్పే మాటలివి. ఆమె నడిపిన బ్రాండ్‌లన్నీ ఏదోక సందేశాన్ని మోసుకెళ్లేలా చూసేవారు. సస్టెయినబిలిటీ, కార్బన్ ఉద్గారాలు తగ్గించడం, తక్కువ నీరు వాడకం... ఇలా ఎన్నో మార్పులకు అనుగుణంగా ఉత్పత్తులను తీసుకొచ్చారు. నేను రెండు ప్రధాన సూత్రాలను బలంగా నమ్ముతా. మనం చేసే ప్రతి పనికీ ఓ కారణం ఉండాలి. అది నలుగురికీ సాయపడాలి అనుకుంటా. సహానుభూతితో ఆలోచించినప్పుడే వాటి గురించి తెలుసుకోగలం. అందుకే ఈగోలకు తావివ్వను. బోర్డు సభ్యులైనా, పల్లెటూరి వినియోగదారుడైనా... ఎవరు చెప్పినా వింటాను. శక్తిమంతమైన వ్యక్తులు, బ్రాండ్‌లుగా ఎదిగే ఎవరైనా పాటించే నియమాలే ఇవి. ఇక రెండోది.. నేర్చుకోవడానికి వయసు, స్థాయి అంటూ ఉండవు. ఇదో నిరంతర ప్రక్రియ అనే ప్రియ.. ఉద్యోగంలో పాతికేళ్ల అనుభవం వచ్చాక హార్వర్డ్ బిజినెస్ స్కూల్ నుంచి ఎగ్జిక్యూటివ్ కోర్సుని చేశారు. ఇందుకు స్ఫూర్తి మాత్రం తల్లే అంటారామె. అమ్మ డాక్టర్. పేదలకు ఉచితంగా వైద్యం అందించేవారు. 70ఏళ్ల వయసులోనూ కొవిడ్ సమయంలో ముంబయి మురికివాడల్లో తిరుగుతూ సేవలందించారామె. కరోనా సోకినా భయపడలేదు. నా మీద అమ్మ ప్రభావం చాలా ఎక్కువ అంటారామె. అంతేకాదు, ఎదగడానికి మారాల్సిన పనిలేదు. మనసుతో ఆలోచించేతత్వం, దృఢమైన సంకల్పం, మనం చేసే దానికో ప్రయోజనం ఉంటే చాలు... ఎవరైనా అగ్రస్థానానికి చేరుకోవచ్చనే ప్రియ ప్రయాణం... గాజు తెరలను బద్దలు కొడుతూ సీసూట్‌లో స్థానం సంపాదించాలనుకునే ఎంతోమంది అమ్మాయిలకు స్ఫూర్తిదాయకమే. ఆమె నడిచిన మార్గం నేడు ఎంతోమందికి మర్గదర్శకంగా నిలిచింది. అంతేకాకుండా ఆమె చూపించిన మార్గంలో ఇప్పటికే ఎంతోమందికి ఉపాధి లభించింది. అందుకే ప్రియ ఎంతోమందికి స్ఫూర్తి మాత్రమే కాదు.. ఆమె అంటే ఎంతోమంది ఉద్యోగులకు అపారమైన గౌరవం.

# నైట్ మొత్తం మీ ఫోన్‌ను ఛార్జ్ చేస్తున్నారా?




ఇప్పటి డిజిటల్ వరల్డ్ లో స్మార్ట్ ఫోన్‌లు మన లైఫ్‌లో చాలా వరకు ఒక భాగంగా మారాయి. ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, చెల్లింపులు, పని, వీడియోలు లేదా సోషల్ మీడియా కోసం అయినా స్మార్ట్‌ఫోన్ లేకుండా మనం ఏమీ చేయలేము. స్మార్ట్‌ఫోన్‌లు మన జీవితాల్లో చాలా వరకు కీ రోల్ ను ప్లే చేస్తున్నాయి. అలాంటి స్మార్ట్‌ఫోన్ లను సరిగ్గా నిర్వహించడం చాలా ముఖ్యం. ముఖ్యంగా ఛార్జింగ్ విషయంలో మనం చాలా తప్పులు చేస్తాం. చాలా మంది తమ ఫోన్‌లను రోజంతా ఉపయోగిస్తారు కాబట్టి వారు రాత్రిపూట మాత్రమే వాటిని ఛార్జ్ చేసి ఉదయం వాటిని బయటకు తీస్తారు. ఇది చాలా ప్రమాదకరమని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. మీరు మీ ఫోన్‌ను రాత్రంతా ఛార్జ్ చేసినప్పుడు ఏం జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం. చాలా మంది తమ ఫోన్‌లను రోజంతా ఉపయోగిస్తారు. అందుకే రాత్రిపూట వాటిని ఛార్జ్ చేస్తారు. ఇది ప్రపంచవ్యాప్తంగా ఒక సాధారణ పద్ధతి. రాత్రంతా ఫోన్‌ను ఛార్జ్‌లో ఉంచడం వల్ల బ్యాటరీ లైఫ్, ఫోన్ పనితీరుపై ప్రభావం చూపుతుందని వారు హెచ్చరిస్తున్నారు. దీని వల్ల మన ఫోన్ బ్యాటరీ దెబ్బతింటుంది. కొన్ని గంటల ఉపయోగం తర్వాత అది త్వరగా ఛార్జ్ కోల్పోయే ప్రమాదం ఉంది. దీని వల్ల మీరు దాన్ని తరచుగా ఛార్జ్ చేయాల్సి వస్తుంది. నేటి స్మార్ట్‌ఫోన్ కంపెనీలు లిథియంఅయాన్ బ్యాటరీలను ఉపయోగిస్తున్నాయి. ఇవి లేటెస్ట్ టెక్నాలజీతో రూపొందించబడినప్పటికీ, కొన్ని సమస్యలను నివారించలేము. ముఖ్యంగా ఫోన్ పూర్తిగా ఛార్జ్ అయినప్పుడు అది పూర్తిగా ఖాళీ అయిన తర్వాత మాత్రమే ఛార్జ్ అవుతుంది. అదే విధంగా పూర్తిగా ఛార్జ్ అయిన తర్వాత కూడా ఛార్జర్ నుండి బ్యాటరీని తీసివేయకపోవడం కూడా ప్రమాదకరం. 100% ఛార్జ్ అయిన తర్వాత కూడా ఫోన్‌ను ఎక్కువసేపు ఛార్జ్‌లో ఉంచడం వల్ల అది వేడెక్కుతుంది. ఇది బ్యాటరీ నిర్మాణాన్ని దెబ్బతీయడమే కాకుండా, కొన్నిసందర్భాల్లో ఫోన్ పేలిపోవడానికి లేదా మంటలు చెలరేగడానికి కారణమవుతుంది. ఫోన్లు పేలి కొంతమంది మరణించిన సంఘటనల గురించి మనం వార్తల్లో ఎన్నో చూశాము. అందుకే ఫోన్ 0% చేరకముందే ఛార్జ్ చేయండి. ఫోన్ 100% ఛార్జ్ అయిన తర్వాత ఛార్జర్ నుండి తీసివేయండి. అవసరం అనుకుంటే 80 శాతం మాత్రమే ఛార్జ్ చేస్తే ఇంకా మంచిది. అలాగే, ఛార్జింగ్‌లో ఉన్నప్పుడు ఫోన్‌ను ఉపయోగించవద్దు. దీనివల్ల వేడి పెరుగుతుంది. రాత్రంతా ఛార్జింగ్ పెట్టే అలవాటు మానుకోండి. నేటి స్మార్ట్‌ఫోన్‌లలో బ్యాటరీని రక్షించడానికి బ్యాటరీ రక్షణ వ్యవస్థలు ఉన్నాయి. మీరు 100 లేదా 80 శాతం వరకు మాత్రమే ఛార్జ్ కావాలంటే ఆటో ఫీచర్‌ను ఆన్ చేస్తే అటోమెటిక్‌గా నిలిచిపోతుంది. ఇంకో విషయం ఏంటంటే మీ ఫోన్ బ్యాటరీ కనీసం 20 శాతం ఉండగానే ఛార్జ్ చేయడం మంచిది.

# సెన్సేషనల్ యాప్.. ఫోన్‌లో నెట్ లేకున్నా ఉపయోగం?


పాపులర్ టెక్నాలజీ సంస్థ గూగుల్ మరో సంచలనానికి తెరతీసింది. ఇప్పటి వరకు ఏ యాప్ యూజ్ చేయాలన్నా మన ఫోన్‌లో ఇంటర్నెట్ ఉండాల్సిందే. అయితే.. తాజాగా గూగుల్ ఏఐ ఎడ్జ్ గ్యాలరీ పేరిట ఓ కొత్త AI యాప్‌ను తీసుకొచ్చింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రోజు రోజుకూ కొత్త తరహా ఫీచర్లు తీసుకొస్తున్న టైమ్ లో.. మన స్మార్ట్ ఫోన్లలో ఏఐ వినియోగాన్ని డిఫరెంట్ అండ్ ఇంట్రెస్టింగా మార్చే ఈ క్రేజీ యాప్‌ను తీసుకొచ్చింది. ఈ క్రేజీ యాప్ ద్వారా మన ఫోన్‌లో ఇంటర్నెట్ లేకున్నా మనం ఏఐ మోడల్స్‌ను ఉపయోగించుకోవచ్చు. ఈ ఏఐ ఎడ్జ్ గ్యాలరీ యాప్ ద్వారా మీ ఫోన్‌లో ఇంటర్నెట్ లేకున్నా ఏఐ మోడల్స్‌ను ఉపయోగించుకోవచ్చు. ఇంటర్నెట్ లేకున్నా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో ఇమేజ్‌లను క్రియేట్ చేయడం, కోడ్ రాయడం, సమాధానాలు రాబట్టడం వంటివి సులభంగా చేయొచ్చు. ఇందులో మరో మెయిన్ విషయం ఏమిటంటే.. యూజర్ ప్రైవసీకి ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఎందుకంటే యూజర్లు అందించే డేటా క్లౌడ్ సర్వర్లకు వెళ్లకుండా మొత్తం మొబైల్ ఫోన్లో బ్యాక్‌ఎండ్‌లో రన్ అవుతుంది. ఇది సెక్యూరిటీ రిస్క్‌ను కూడా తగ్గిస్తుంది. అలాగే పనితీరు కూడా చాలా చాలా వేగంగా ఉంటుంది. సర్వర్ కోసం వేచి చూడాల్సిన అవసరం లేకుండా యూజర్లు అడిగే ప్రశ్నలకు వెంటనే రిప్లయ్ ఇచ్చే ఆస్కారం ఏఐకి ఉంటుంది. అయితే గూగుల్ ఏఐ ఎడ్జ్ యాప్ గెమ్మా 31బీ అనే లాంగ్వేజ్ మోడల్‌పై ఆధారపడి పనిచేస్తుంది. కేవలం 529 ఎంబీ పరిమాణంలో వచ్చే కాంపాక్ట్ మోడల్. అపాచీ 2.0 లైసెన్స్‌తో వస్తోంది. ఇది విద్య, బిజినెస్ అవసరాలకు కూడా వినియోగించుకునేందుకు అనుమతిస్తుంది. ఇది ఒక సెకనుకు 2,585 టోకెన్లను ప్రాసెస్ చేయగలదు. పెద్ద మొత్తంలో టెక్స్ను ఇట్టే క్షణాల్లో జనరేట్ చేయగలదు.




గెమ్మా పరిమాణం చిన్నదైనప్పటికీ కంటెంట్ క్రియేట్ చేయడం, డాక్యుమెంట్లను విశ్లేషించడం, స్మార్ట్ రిప్లయ్ ఇవ్వడం వంటి పనులను క్షణాల్లో చేయగలదు. ప్రస్తుతానికి ఈ Google AI Edge Gallery యాప్ ఓపెన్ సోర్స్‌లో అందుబాటులో ఉంది. త్వరలోనే ఈ గూగుల్ ఏఐ ఎడ్జ్ గ్యాలరీ యాప్ ఐఓఎస్ వెర్షన్‌ను కూడా విడుదల చేయనున్నట్లు గూగుల్ ప్రకటించింది.

# కొలెస్ట్రాల్ కంట్రోల్.. సూపర్ ఫుడ్స్ ఇవే..

శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగడం అనేది ఇప్పటి లైఫ్ స్టైల్ లో మెయిన్ హెల్త్ ప్రాబ్లెమ్ గా మారింది. అధిక కొలెస్ట్రాల్ గుండె జబ్బులకు, స్ట్రోక్‌కు దారితీసే ప్రధాన కారణాలలో ఒకటి. అయితే మనం తీసుకునే ఆహారంలో కొన్ని రకాల సూపర్‌ఫుడ్స్ చేర్చడం ద్వారా చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ ను పెంచవచ్చు. అందుకే తినే ఆహారం విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఓట్స్, బార్లీ, బ్రౌన్ రైస్ వంటి తృణధాన్యాలలో సాల్యుబుల్ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఈ ఫైబర్ జీర్ణవ్యవస్థలో జిగురు లాంటి పదార్థాన్ని ఏర్పరుస్తుంది. అంతే కాకుండా ఇది ఆహారంలో ఉన్న కొలెస్ట్రాల్‌ను రక్తంలోకి గ్రహించకుండా అడ్డుకుంటుంది. రోజుకు ఒక కప్పు వోట్మీల్ లేదా బార్లీ తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు గణనీయంగా తగ్గుతాయి. బాదం, వాల్‌నట్స్, వేరుశనగ, చియా గింజలు, అవిసె గింజలు వంటి వాటిలో ఆరోగ్యకరమైన మోనో అన్శాచురేటెడ్, పాలీ అన్శాచురేటెడ్ కొవ్వులు, ఫైబర్ , ప్లాంట్ స్టెరాల్స్ ఉంటాయి. ఈ పోషకాలు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో హెల్ప్ చేస్తాయి. ముఖ్యంగా వాల్‌నట్స్ , అవిసె గింజలలో ఉండే ఒమేగా3 ఫ్యాటీ యాసిడ్స్ గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అవకాడోలో మోనోఅన్శాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడంలో సహాయపడతాయి. అంతేకాకుండా.. అవకాడోలో ఉండే బీటాసిటోస్టెరాల్ అనే ప్లాంట్ స్టెరాల్, కొలెస్ట్రాల్‌ను గ్రహించడాన్ని నిరోధిస్తుంది. అవకాడో ఆరోగ్య సమస్యలు కూడా రాకుండా చేస్తుంది. శనగలు, రాజ్మా, పెసలు, కందులు వంటి చిక్కుళ్ళు, బీన్స్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇవి కొలెస్ట్రాల్‌ను కంట్రోల్ చేయడంలో అద్భుతంగా పనిచేస్తాయి. అంతేకాకుండా.. వీటిలో ఉండే ప్రోటీన్, ఇతర పోషకాలు సంపూర్ణ ఆరోగ్యాన్ని కాపాడతాయి. అందుకే వీటిని తినడం చాలా మంచిది. సాల్మన్, మాకెరెల్, సార్డిన్ వంటి కొవ్వు చేపలలో ఒమేగా3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఈ ఆరోగ్యకరమైన కొవ్వులు ట్రైగ్లిజరైడ్స్ స్థాయిలను తగ్గించి..గుండె జబ్బుల ప్రమాదాన్నితగ్గిస్తాయి. వారానికి కనీసం రెండు సార్లు చేపలు తినడం మంచిది. యాపిల్స్, ద్రాక్ష, సిట్రస్ పండ్లు, బెర్రీస్ వంటి పండ్లలో పెక్టిన్ అనే కరిగే ఫైబర్ ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. అలాగే, వంకాయ, ఓక్రా, ఆకుకూరలు వంటి కూరగాయల్లో కూడా అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఈ సూపర్‌ఫుడ్స్‌ను మీ రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా కొలెస్ట్రాల్‌ను సహజంగా నియంత్రించుకోవచ్చు. కేవలం ఆహారం మాత్రమే కాకుండా.. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించడం కూడా చాలా ముఖ్యం. దీంతో పాటు మానసిక ఒత్తిడిని దరికి చేరనివ్వకండి. ప్రస్తుత పరిస్థితుల్లో మానసిక ఒత్తిడి అనేది ప్రతి ఒక్కరి జీవితంలో చాలా సాధారణ విషయంగా మారిపోయింది. అయినా వీలైనంతగా తగ్గించే ప్రయత్నం చేయాలని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.



## ఇలాంటి ఐడియాలు ఎలా వస్తాయో..

# ఈ ఏసీకి ఫిదా!



ఒక ఐడియా జీవితాన్నే మార్చేస్తుంది.. ఇది చాలామంది జీవితాల్లో ఎన్నో సందర్భాల్లో ప్రూవ్ అయ్యింది కూడా. జీవితాల్ని ఏమోగాని ఈ ఐడియా అక్కడి ప్రజల కష్టాలు మాత్రం మార్చేసింది. జుగాడ్ సహాయంతో తమ పనిని ఎలా నిర్వహించాలో బాగా తెలిసిన ప్రజలు ప్రపంచంలో చాలా దేశాలు ఉన్నాయి. ఈ వ్యక్తులు, సాధారణ వస్తువులను ఉపయోగించి అద్భుతాలు సృష్టిస్తుంటారు. అలాంటి జుగాడ్ వీడియో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన ఒక వ్యక్తి జుగాడ్ ఐడియాకు నెటిజన్స్ షాక్ అవుతున్నారు. సంతోషంగా జీవించాలంటే ధనవంతులై ఉండాల్సిన పని లేదని చిన్న చిన్న ఐడియాలో కూడా ఆనందంగా జీవించవచ్చని ఇది చాటి చెబుతుంది. వైరల్ అవుతున్న ఈ వీడియో దక్షిణ ఆఫ్ఘనిస్తాన్‌లోని కాందహార్ జిల్లాకు చెందినది. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, మండే వేడి ప్రజల పరిస్థితిని మరింత దిగజార్చుతున్నాయి. ఇక్కడ ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో, నీలిరంగు టాక్సీ డ్రైవర్ వేడి నుండి తప్పించుకోవడానికి ఓ జుగాడ్ ఆలోచనతో చేశాడు. వెంటనే ఓ పరికరాన్ని అమర్చాడు. ఇది చూసిన తర్వాత నెటిజన్స్ షాక్ అవుతున్నారు. అతను తన వాహనాల్లో చేతితో తయారు చేసిన ఎయిర్ కూలర్ను ఏర్పాటు చేసుకున్నాడు. ఇందులో, చాలా మంది కూలింగ్ సిస్టమ్‌లను ఇన్‌స్టాల్ చేసుకోగా మరొకొంత మంది ఎయిర్ కండిషనింగ్ యూనిట్లను ఇన్‌స్టాల్ చేసుకున్నారు. ప్రపంచంలోని అత్యంత పేద దేశాలలో ఒకటి ఆఫ్ఘనిస్తాన్. వాతావరణ మార్పుల ప్రభావం ఈ దేశంపై ఎక్కువగ ఉంటుంది. అత్యధిక ఉష్ణోగ్రతల ప్రభావం ఇక్కడి ప్రజలపై తీవ్ర ప్రభావం చపుతుంది. ఈ క్రమంలో కారు చౌకగా లభించిఏ వస్తువులతో కారు డ్రైవర్లు ఇలా జుగాడ్ ఏసీలు సృష్టించారు. తమకే కాకుండా ప్రయాణికులకు సైతం చల్లదనాన్ని అందిస్తున్నారు. ఈ వీడియోను చూసిన నెటిజన్స్ ఫన్నీ కామెంట్స్ పెడుతున్నారు. ఇక ఈ వీడియోనే కాదు.. ఈ ఏసీ కూడా చాలామందికి హెల్ప్ అవుతుంది.




# కేఎల్ రాహుల్ సూపర్ సెంచరీ..

లార్డ్స్ వేదికగా టీమిండియా వర్సెస్ ఇంగ్లాండ్ జట్ల మధ్య మూడో టెస్టు జరుగుతుంది. ఈ మ్యాచ్ లో మొదట ఇంగ్లాండ్ జట్టు బ్యాటింగ్ చేసింది. 387 పరుగులు చేసి ఆలౌట్ అయింది. ఇక టీమిండియా బ్యాటింగ్ చేస్తోంది. టీమిండియా 254/5 పరుగులు చేసింది. ఈ నేపథ్యంలో టీమిండియా ఓపెనర్ కే.ఎల్. రాహుల్ అద్భుతమైన సెంచరీ చేశాడు. 176 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అతని ఇన్నింగ్స్ లో 13 ఫోర్లు ఉన్నాయి. అయితే లంచ్ సమయానికి ముందు రాహుల్ సెంచరీ చేసేందుకు అవకాశం ఇచ్చేందుకు రన్ కి ట్రై చేశారు. రిషబ్ పంత్ 74 పరుగులు చేసి అనవసర రన్ కి ట్రై చేసి ఔట్ అయ్యాడు. కే.ఎల్. రాహుల్ సెంచరీ చేశాడనే సంతోషం కొద్ది సేపు కూడా నిలవలేకపోయింది. సెంచరీ చేసిన కొద్ది సేపటకే క్యాచ్ ఔట్ గా వెనుదిరిగాడు రాహుల్. దీంతో రాహుల్ ఔట్ కాగానే నితీశ్ రెడ్డి క్రీజులోకి వచ్చేశాడు. అయితే లంచ్ బ్రేక్ సమయానికి టీమిండియా 65.3 ఓవర్లకు 4 వికెట్లు మాత్రమే నష్టపోయింది. లంచ్ కంటే ముందు బషీర్ బౌలింగ్ లో సింగిల్ కోసం ప్రయత్నించిన పంత్ ను బెన్ స్టోక్స్ రన్ ఔట్ చేశాడు. 248 పరుగుల వద్ద టీమిండియా 4వ వికెట్ ను కోల్పోయింది. తర్వాత అంపైర్లు లంచ్ బ్రేక్ ప్రకటించేశారు. కేఎల్ రాహుల్ 98 పరుగుల వద్ద పంత్ రనౌట్ కాగానే.. క్రీజులోకి జడేజా వచ్చాడు. ఆ తరువాత సెంచరీ చేసిన రాహుల్ కొద్ది సేపటికీ క్యాచ్ ఔట్ అయ్యాడు. రాహుల్ కోసం పంత్ రన్ ఔట్ కావడం.. ఇక రాహుల్ కూడా ఔట్ కావడంతో టీమిండియా 5 వికెట్లు కోల్పోయింది. ప్రస్తుతం ఆల్ రౌండర్లు నితీశ్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా క్రీజులో ఉన్నారు. భారత బ్యాటర్లు ఆచితూచి ఆడుతున్నారు. ఇద్దరూ ఆల్ రౌండర్లు నెమ్మదిగా ఆడుకుంటున్నారు. ఒకవేళ వికెట్ కోల్పోతే.. టీమిండియా కష్టాల్లో పడుతుందని మెల్లగా ఆడేందుకు ప్రయత్నిస్తున్నారు. వాస్తవానికి మంచి ఫామ్ లో ఉన్న రిషబ్ పంత్, కేఎల్ రాహుల్ ఇద్దరూ లంచ్ కి ముందు ఒకరు ఔట్ అయితే.. లంచ్ తరువాత ఒకరు పెవిలీయన్ కి చేరడం విశేషం. టీమిండియా బ్యాటర్లలో కేఎల్ రాహుల్ ఒక్కడే సెంచరీ చేశాడు. అతనికి తోడు రిషబ్ పంత్ 4 పరుగులు చేసి సెంచరీ మిస్ చేసుకున్నాడు. మరో ఓపెనర్ యశస్వి జైస్వాల్ 1, కరుణ్ నాయర్ 40, గిల్ 16 పరుగులు మాత్రమే చేశారు. మరి ఈ టెస్ట్ లో టీమిండియా ప్రయత్నం ఎలా ఉంటుందో చూడాలి.

# నాకేమీ 21 ఏళ్లు కాదుగా: బుమ్రా

ఇంగ్లాండ్ తో లార్డ్స్ వేదికగా జరుగుతున్న మూడో టెస్టులో భారత పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. దీంతో లార్డ్స్‌లో ఆనర్స్ బోర్డు పై పేరు నమోదు చేసుకొనే అవకాశం దక్కించుకున్నాడు. ఐదో వికెట్ తీసిన తర్వాత పెద్దగా సంబరాలు చేసుకోలేదు. దీనికి కారణం ఏంటా? అని క్రికెట్ అభిమానుల్లో ప్రశ్నలు తలెత్తాయి. దానికి జస్ప్రీత్ బుమ్రానే సమాధానం ఇచ్చాడు. రెండో రోజు ఆట ముగిసిన తర్వాత బుమ్రా ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడాడు. నిజం చెప్పాలంటే నేను బాగా అలసిపోయా. అందుకే ఎక్కువగా సంబరాలు చేసుకోలేకపోయా. మైదానంలో చాలా సమయంపాటు బౌలింగ్ చేశా. దీంతో శారీరకంగా అలసిపోయా. ఎగిరి గంతులు వేయడానికి ఇప్పుడు నేనేమీ 2122 ఏళ్ల కుర్రాడిని కాదు. మామూలుగానే అలా చేయడానికి ఇష్టపడను. అయితే, నా ప్రదర్శనపై ఆనందంగా ఉన్నా. ఐదో వికెట్ వచ్చాక మళ్లీ బౌలింగ్‌ను కొనసాగించడానికి తర్వాత బంతి వేసేందుకు వెళ్లిపోయా అని బుమ్రా చెప్పుకొచ్చారు. లార్డ్స్ టెస్టులో తొలిరోజు 18 ఓవర్లు వేసిన బుమ్రా ఒక వికెట్ తీయగా.. రెండోరోజు 9 ఓవర్లు వేసి నాలుగు వికెట్లు పడగొట్టాడు. ఇందులో నలుగురు ఇంగ్లాండ్ బ్యాటర్లను బౌల్డ్ చేయడం హైలెట్ గా నిలిచింది. టెస్టుల్లో బుమ్రా 15వ సారి ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. విదేశాల్లో 12వ సారి కావడం గమనార్హం. దీంతో కపిల్ దేవ్ ను అధిగమిస్తూ విదేశాల్లో అత్యధిక ఫైఫర్‌లు నమోదు చేసిన భారత బౌలర్‌గా రికార్డు క్రియేట్ చేశారు. కాగా బుమ్రా బౌలింగ్ లో అత్యధిక వికెట్లు తీసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆయన సాలిడ్ రికార్డ్ ను సైతం క్రియేట్ చేశారు. దీంతో పాటు బుమ్రా తన ఫ్యామిలీకి కూడా అంతే ఇంపార్టెన్స్ ఇస్తూ.. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా కూడా ఉంటారు. దీంతో ప్రజంట్ బుమ్రా చేసిన ఈ కామెంట్స్ తెగ వైరల్ అవుతున్నాయి.







# ఆర్చరీ వరల్డ్ కప్.. భారత్‌కు రజతం, కాంస్యం

స్పెయిన్ వేదికగా జరుగుతున్న ఆర్చరీ వరల్డ్ కప్ స్టేజ్ 4లో భారత మహిళా టీమ్ పతకాల వేట కొనసాగిస్తోంది. జ్యోతి సురేఖ, పర్నీత్ కౌర్, ప్రీతికా ప్రదీప్ లతో కూడిన టీమ్ శనివారం జరిగిన కాంపౌండ్ టీమ్ ఈవెంట్లో రజతం కొల్లగొట్టింది. పోడియం మీద మువ్వన్నెల జెండాను ఈ ముగ్గురు రెపరెపలాడించగా.. మిక్స్‌డ్ టీమ్ విభాగంలో సురేఖ గురి అదరడంతో కాంస్యం కూడా వచ్చి చేరింది. క్వాలిఫికేషన్ రౌండ్‌లో 16 ఏళ్ల ప్రీతికా 2,116 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. దాంతో, భారత టీమ్ ఫైనల్ కు దూసుకెళ్లింది. అయితే.. పసిడి పోరులో ఒత్తిడికి లోనైన టీమ్ రెండో స్థానంతో సిల్వర్ మెడల్‌కే పరిమితమైంది. చైనీస్ తైపీ బృందం స్వర్ణం సొంతం చేసుకుంది. తర్వాత జరిగిన మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్లో సురేఖ, రిషభ్ యాదవ్ 1,431 పాయింట్లతో వరల్డ్ రికార్డు నెలకొల్పారు. పదో సీడ్ జంటను చిత్తు చేసి దేశానికి కాంస్యం అందించారు. అయితే.. మహిళల కాంపౌండ్ టీమ్ సెమీఫైనల్లో మాత్రం భారత ఆర్చర్లు తీవ్రంగా నిరాశపరిచారు. నెదర్లాండ్స్‌కు చెందిన 12వ సీడ్‌ల ముందు నిలువలేక వెళ్లిపోయారు. కాగా గత కొన్ని రోజులు భారత టీమ్ తీవ్రంగా కృషి చేస్తున్నారు.

# డ్యూక్స్ బాల్స్ వివాదంపై గావస్కర్ ఏమన్నారంటే?



ఇంగ్లాండ్, టీమిండియా టీమ్స్ మధ్య టెస్టు సిరీస్‌లో ఇప్పుడు బంతులపై చర్చ జరుగుతోంది. డ్యూక్స్ బంతులు త్వరగా తమ ఆకారాన్ని కోల్పోతున్నాయని రెండు టీమ్స్ ప్లేయర్స్ అసహనం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా లార్డ్స్ వేదికగా జరుగుతున్న మూడో టెస్టులోనూ ఇదే పరిస్థితి ఎదురైంది. రెండోరోజు కొత్త బంతి కేవలం పది ఓవర్లలోపే ఆకారం మారిపోవడం గమనార్హం. బంతిని మార్చే క్రమంలో అంపైర్లు సరిగ్గా వ్యవహరించలేదని భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్, పేసర్ సిరాజ్ అసహనం వ్యక్తం చేశారు. దీనిపై టీమిండియా క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ఒకవేళ ఇదే పరిస్థితి ఎదురై ఉంటే బ్రిటన్ మీడియా పెద్ద రాద్ధాంతం చేసి ఉండేదని కామెంట్ చేశారు. ఇంగ్లాండ్ మాజీ పేసర్ స్టువర్ట్ బ్రాడ్ కూడా సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నాడు. మార్చిన బంతిని చూస్తే అదేమీ 10 ఓవర్లు ఆడిన బాల్ మాదిరిగా లేదు. 20 ఓవర్ల కంటే ఎక్కువే అయి ఉండొచ్చు. ఒకవేళ ఇదే బంతి మార్పు అంశం భారత్ లో జరిగి ఉంటే.. కనీసం బంతిని మార్చేంత కూడా లేదా అని బ్రిటీష్ మీడియా దీనిపై పెద్ద రాద్ధాంతం చేసేసేది అని గావస్కర్ అన్నారు. క్రికెట్ బంతి ఇలా త్వరగా ఆకారం మారిపోవడం ఎప్పటికీ ఆమోదయోగ్యం కాదు. గతంలో లేనివిధంగా ఇప్పుడు ఎక్కువగా ఈ బాల్స్ గురించి మాట్లాడుతున్నామంటే సమస్య ఉన్నట్లేగా. ప్రతి ఇన్నింగ్స్‌లోనూ బంతిని మారుస్తున్నట్లు కనిపిస్తోంది. డ్యూక్స్ బంతుల్లో ప్రాబ్లమ్ ఉంది. త్వరగా సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉంది. బంతి కనీసం 80 ఓవర్ల వరకూ మార్చకుండా ఉండేలా చూడాలి. అంతేకానీ, 10 15 ఓవర్లకే మార్చుకుంటూ పోతే ఎలా? అని తన సోషల్ మీడియాలో పోస్ట్ ను షేర్ చేశారు. డ్యూక్స్ బంతుల తయారీ సంస్థ యజమాని దిలీప్ జగోడియా మాత్రం డిఫరెంట్ గా రెస్పాన్స్ అయ్యారు. క్రికెట్ సూపర్ స్టార్లకు కాస్త ఓపిక అవసరం. వివాదాస్పదమైన అంశం విషయంలో చర్యలు తీసుకొంటాం. మాది 18వ శతాబ్దం నుంచి వస్తోన్న కంపెనీ. ఎప్పటికప్పుడు మెరుగు పర్చుకుంటూనే వస్తున్నాం. ప్రస్తుతం యూకేలో అసాధారణమైన వేడి వాతావరణం కూడా బంతి ఇలా మారిపోవడానికి కారణమై ఉండొచ్చు. ప్రస్తుతం ఆడుతున్న క్రికెటర్లు బరువైన బ్యాట్‌లను వాడుతున్నారనే విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలి అని వెల్లడించారు. అయితే ఈ పోస్ట్ పై నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు.

# భారత్ చేతుల్లో మ్యాచ్.. క్రేజీ స్ట్రాటజీ..





మొదటి రెండు టెస్టులకు భిన్నంగా సాగుతోంది లార్డ్స్ టెస్ట్. ఈ మ్యాచ్‌లో సెషన్ సెషన్‌కూ ఆధిపత్యం చేతులు మారుతూ పోతోంది. డే 1 రెండు టీమ్స్ బాగా పోరాడాయి. అయితే ఇంగ్లండ్ కాస్త పైచేయి సాధించింది. కానీ రెండో రోజు ఆటలో బౌలర్లు చెలరేగడంతో భారత్ డామినేషన్ నడిచింది. ఆ తర్వాత బ్యాటర్లు కూడా రాణించడంతో డే 2ను సానుకూలంగా ముగించింది భారత్. కానీ శుబ్‌మన్ గిల్, అంతకంటే ముందు కరుణ్ నాయర్ వికెట్లను కోల్పోవడంతో ఎడ్జ్ సాధించలేకపోయింది మెన్ ఇన్ బ్లూ. ప్రత్యర్థి స్కోరుకు ఇంకా 242 పరుగుల దూరంలో ఉంది భారత్. మూడ్రోజులు మిగిలి ఉన్న ఈ టెస్టులో ఫలితం రావడం ఖాయంగా కనిపిస్తోంది. అయితే రిజల్ట్ మనకు అనుకూలంగా రావాలంటే మాత్రం ఓ మ్యాజిక్ జరగాల్సిందే. అదేంటంటే.. లార్డ్స్ పిచ్ నుంచి పేసర్లకు మంచి మద్దతు లభిస్తోంది. బంతి ఒక్కోసారి అనూహ్యంగా బౌన్స్ అవుతోంది. స్పిన్నర్లకూ కొంతమేర సపోర్ట్ దొరుకుతోంది. ఒక్కోసారి బాల్ ఊహించిన దాని కంటే కిందకు వస్తుండటంతో బ్యాటర్లు షాట్లు ఆడటం కష్టమవుతోంది. ఈ నేపథ్యంలో ఇంగ్లండ్ స్కోరును దాటాలంటే భారత్ చెమటోడ్చక తప్పని పరిస్థితి. ఒకవైపు వికెట్లను కాపాడుకుంటూనే మరోవైపు స్కోరు బోర్డును పరుగులు పెట్టించాల్సి ఉంటుంది. రాహుల్, పంత్ లీడ్స్‌లో చేసిన మ్యాజిక్‌నే మళ్లీ రిపీట్ చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఆ టెస్ట్ రెండో ఇన్నింగ్స్ లో వీళ్లిద్దరూ కలసి నాలుగో వికెట్ కు 195 పరుగుల భారీ పార్టనర్‌షిప్ యాడ్ చేశారు. రాహుల్, పంత్ ఔట్ అయినా నితీష్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ రూపంలో ఇంకా క్వాలిటీ బ్యాటర్లు టీమిండియాలో ఉన్నారు. అయితే రాహుల్‌పంత్‌కు ఇంగ్లండ్ బౌలర్లను ఎదుర్కొన్న అనుభవం ఉంది. దీనికి తోడు ఒకరు డిఫెన్స్‌తో ప్రత్యర్థుల ఓపికను పరీక్షిస్తే, మరొకరు అటాక్ చేస్తూ భయపెడుతుంటారు. కాబట్టి వీళ్లు సాధ్యమైనంత ఎక్కువ ఓవర్లు ఆడుతూ భారీ భాగస్వామ్యం నమోదు చేయాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. తర్వాతి బ్యాటర్లలో జడేజా తప్పితే మిగతా వారికి ఇక్కడ ఆడిన అనుభవం లేదు. నితీష్, సుందర్ పట్టుదలతో ఆడితే భారీ స్కోర్లు కొట్టగలిగే సమర్థులే. దీంతో నితీష్ ఎక్కువసేపు రాణించగలిగితే ఖచ్చితంగా స్కోర్ లో కీలక మార్పులు వస్తాయని క్రికెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# రణ్ వీర్ తో అట్లీ.. భారీ ప్లాన్స్!



సౌత్ ఇండియా స్టార్ డైరెక్టర్స్ లో రాజమౌళి తర్వాత ముందు వరుసలో అట్లీ ఉంటాడు అనడంలో ఎలాంటి డౌట్ లేదు. ఆయన దర్శకత్వంలో వచ్చిన జవాన్ సినిమా వెయ్యి కోట్లకు మించి వసూళ్లు సాధించడంతో పాటు, బాలీవుడ్ కి జీవం పోసినట్లుగా హిట్ అయింది. అందుకే అట్లీ దర్శకత్వంలో సినిమాలు చేసేందుకు బాలీవుడ్ స్టార్స్ క్యూ కడుతున్నారు. అంతే కాకుండా సౌత్ స్టార్ హీరోలు, సూపర్ స్టార్‌లు సైతం ఈయన దర్శకత్వంలో సినిమాలు చేసేందుకు గాను ఆసక్తిగా ఉన్నారు. ఈ సమయంలో అట్లీ సౌత్ లో సినిమాను మొదలు పెట్టాడు. అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో సినిమా కన్ఫర్మ్ అయింది. ఇప్పటికే AA22XA6 సినిమా షూటింగ్ ను స్టార్ట్ చేశారు. ప్రజంట్ అల్లు అర్జున్‌తో కీలక సన్నివేశాలను షూట్ చేస్తున్న అట్లీ త్వరలోనే మరో ప్రాజెక్ట్‌ను ప్రారంభించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే ఆ ప్రాజెక్ట్ సినిమా కాదని, అది ఒక యాడ్ ఫిల్మ్ అని తెలుస్తోంది. నిమిషం రెండు నిమిషాల డ్యూరేషన్ తో కాకుండా దాదాపు అయిదు నిమిషాల నిడివి ఉండే విధంగా ఆ యాడ్ ఫిల్మ్ ఉంటుందనే విషయం తెలుస్తుంది. ఇప్పటి వరకు అధికారికంగా ఆ యాడ్ ఫిల్మ్ గురించి ఎలాంటి సమాచారం లేదు. కానీ ఆ యాడ్ ఫిల్మ్‌లో బాలీవుడ్ స్టార్ రణ్వీర్ సింగ్ కనిపించబోతున్నాడు. ఆయన ఈ యాడ్ కోసం యాక్షన్ సీన్స్ లో కనిపిస్తాడని, కామెడీ, యాక్షన్ మెయిన్ గా ఈ కమర్షియల్ యాడ్ ఫిల్మ్ ను అట్లీ భారీ ప్లాన్స్ చేస్తున్నారట. రణ్వీర్ సింగ్‌తో పాటు ఈ యాడ్ ఫిల్మ్ లో కిస్సిక్ బ్యూటీ శ్రీలీల కనిపించబోతుంది. పుష్ప 2 సినిమాలోని ఆ ఐటెం సాంగ్ తర్వాత శ్రీలీల రేంజ్ అమాంతం పెరిగింది. అందుకే ఈ యాడ్‌లో రణ్వీర్ సింగ్ కాంబోగా శ్రీలీలను సెలెక్ట్ చేశారని వార్తలు వస్తున్నాయి. రణ్వీర్ సింగ్, శ్రీలీల కాంబోలో షాట్స్ ఉంటాయి, ఒక యాడ్ ఫిల్మ్ కోసం ఇంత భారీ ప్లాన్స్ చేయడం ఇదే మొదటి సారి అంటూ కొందరు కామెంట్ చేస్తున్నారు. ఈ యాడ్ ఫిల్మ్ లో ఈ మధ్య కాలంలో మోస్ట్ హ్యాపెనింగ్ స్టార్‌గా నిలిచిన బాబీ డియోల్ కూడా కనిపించబోతున్నాడు. ఈ మధ్య కాలంలో ఈయనకు స్టైలిష్ యాక్టర్, స్టైలిష్ విలన్ అనే పేర్లను అభిమానులు సోషల్ మీడియాలో పెట్టుకుని మాట్లాడుతున్న విషయం తెల్సిందే. ఇంత భారీ స్టార్ కాస్ట్ ఉండటంతో పాటు, ఇండియాస్ టాప్ దర్శకుల్లో ఒకరు అయిన అట్లీ ఈ యాడ్ ఫిల్మ్ కి డైరెక్షన్ చేస్తున్న నేపథ్యంలో అందరి దృష్టిని అట్రాక్ట్ చేస్తున్నారు. తక్కువ సమయంలోనే ఈ యాడ్ ఫిల్మ్ ను రూపొందించేందుకు గాను ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ వర్క్ ను చేస్తున్నారు. ప్రస్తుతం AA22XA6 షూటింగ్ లో ఉన్న అట్లీ అతి త్వరలోనే ఆ యాడ్ షూటింగ్‌కు హాజరు కాబోతున్నాడు. వచ్చే నెలలో ప్రేక్షకులు ఆ యాడ్ ఫిల్మ్ ను టీవీల్లో చూసే అవకాశాలు ఉన్నాయి. రణ్వీర్ సింగ్ వంటి స్టార్‌తో శ్రీలీలకు నటించే అవకాశం దక్కడంతో ముందు ముందు హీరోయిన్‌గా బాలీవుడ్‌లో మరిన్ని సినిమాలు చేస్తుందేమో చూడాలి అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు.




# అరెవ్వా.. పెద్ది నుంచి శివరాజ్ కుమార్ పోస్టర్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా జాన్వీ కపూర్ హీరోయిన్ గా దర్శకుడు బుచ్చి బాబు సానా తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా సినిమా పెద్ది కోసం అందరికీ తెలిసిందే. పక్కా మాస్ మసాలా స్పోర్ట్స్ విలేజ్ డ్రామాగా తెరకెక్కిస్తున్న ఈ సినిమా భారీ అంచనాలు సెట్ చేసుకుంది. అయితే ఈ సినిమాకి బుచ్చిబాబు సానా యాక్టర్స్ విషయంలో కానీ తన టెక్నికల్ టీమ్ విషయంలో కానీ ఎక్కడా వెనక్కి తగ్గలేదు. ఇలా కన్నడ నుంచి మాస్ ప్రెజెన్స్ కలిగిన పవర్ఫుల్ నటుడు శివ రాజ్ కుమార్ ని కూడా తీసుకున్న సంగతి తెలిసిందే. మరి శివ రాజ్ కుమార్ పుట్టినరోజు కానుకగా మేకర్స్ తనపై అదిరే పోస్టర్ ని రిలీజ్ చేసారు. ఇందులో పూర్తిగా కొత్త లుక్ లో శివ రాజ్ కుమార్ కనిపిస్తుండడం విశేషం. అంతే కాకుండా తాను గౌర్ నాయుడు అనే క్యారెక్టర్ లో కనిపిస్తారని తన క్యారెక్టర్ ని కూడా రివీల్ చేశారు. మరి సినిమాలో తన రోల్ ఏ లెవెల్లో ఉంటుందో చూడాల్సిందే. ఇక రామ్ చరణ్ సినీ కెరీర్ లో పెద్ది సినిమా మంచి సక్సెస్ అవుతుందని అంచనాలు పెట్టుకున్నారు. ఎందుకంటే రామ్ చరణ్ తీసిన గేమ్ ఛేంజర్ మూవీ భారీ డిజాస్టార్ గా మారడంతో రామ్ చరణ్ తో పాటు మెగా ఫ్యామిలీ ఫ్యాన్స్ కూడా పెద్ది మీదే అన్ని హోప్స్ పెట్టుకున్నారు. ఈ క్రమంలో పెద్ది నుండి వచ్చే ప్రతి అప్డేట్ పై మంచి ఫోకస్ క్రియేట్ అయ్యింది. అందుకే ఆ మూవీ నుండి వచ్చిన లుక్స్, గ్లింప్స్ లాంటివి క్షణాల్లో వైరల్ అవుతున్నాయి. ఇక పెద్ది మూవీతో ఖచ్చితంగా రామ్ చరణ్ పెద్ద సక్సెస్ అందుకోవాలని ఆడియన్స్ ఆసక్తి చూపిస్తున్నారు.

# మయసభ టీజర్.. తెలుగు రాజకీయాలపై టచ్

టాలీవుడ్ ఆడియన్స్ ని ఎంటర్ టైన్ చేసేందుకు మరో పొలిటికల్ స్టోరీ రెడీగా ఉంది. అయితే, ఇది సిల్వర్ స్క్రీన్ పై వచ్చే సినిమా కాదు.. అందుకే పాపులర్ ఓటీటీ సోనీ లివ్ లో స్ట్రీమింగ్ కి రెడీ అవుతుంది. అలాగే మయసభ అనేది కంప్లీట్ వెబ్ సిరీస్. ఈ సిరీస్ ను డైరెక్ట్ చేసేది రిపబ్లిక్ మూవీ ఫేమ్ దేవా కట్ట. ఈ సిరీస్ కు సంబంధించి టీజర్ ను ఫిల్మ్ టీమ్ లేటెస్ట్ గా రిలీజ్ చేశారు. ఈ ప్రాజెక్ట్ కంప్లీట్ గా పొలిటికల్ థ్రిల్లర్ గా రానుంది. ఇక ఈ టీజర్ విషయానికి వస్తే హై ఇంటెన్స్ తో ప్లాన్ చేశారు. అలాగే మన తెలుగు ప్రజలకు ఎంతో పరిచయం ఉన్న ఇద్దరు రాజకీయ నేతలకు సంబంధించిన కథ ఇది అని అర్థమవుతుంది. ఇద్దరు స్నేహితులు, రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనంగా ఎలా మారారు.. ఆ తర్వాత వారి మధ్య రాజకీయ వైరం ఎలా తయారైంది.. అనే కథతో ఈ సిరీస్‌ను దేవా కట్టా తెరకెక్కించాడు. ఇక ఈ సిరిస్‌లో ఆది పినిశెట్టి, చైతన్య రావు మెయిన్ లీడ్స్ లో యాక్ట్ చేస్తున్నారు. దేవా కట్టా మార్క్ డైలాగులు మనకు ఈ టీజర్‌లో వినిపించాయి. టీజర్ ఆసక్తికరంగా ఉండటంతో ఈ వెబ్ సిరీస్‌ను ఎప్పుడెప్పుడు చూద్దామా అని అందరూ ఆసక్తిగా ఉన్నారు. ఇక ఈ సిరీస్‌ను ఆగస్టు 7 నుంచి స్ట్రీమింగ్ చేయనున్నట్లు సోనీ లివ్ పేర్కొంది. ఇక ఈ సిరీస్ తో మరోసారి దేవా కట్టా తన మార్క్ ను ప్రూవ్ చేసుకోనున్నారు. ప్రీవియస్ గా వచ్చిన రిపబ్లిక్ మూవీ ఇండస్ట్రీలో తనదైన స్టైల్ ఆఫ్ మార్క్ ను క్రియేట్ చేసింది. ఆ తర్వాత ప్రాజెక్ట్స్ పై ఎలాంటి ఫోకస్ చేయని దేవా కట్టా ఇప్పుడు ఈ సిరీస్ తో మళ్లీ ఆడియన్స్ ముందుకు రానున్నారు.






# వార్ 2 ట్రైలర్ పై స్పెషల్ కేర్!

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ తో పాటు బాలీవుడ్ గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్ ల కాంబినేషన్ లో డైరెక్టర్ అయాన్ ముఖర్జీ తెరకెక్కించిన భారీ పాన్ ఇండియా మూవీ వార్ 2. ఈ సినిమా కోసం అటు బాలీవుడ్, ఇటు టాలీవుడ్ కూడా చాలా ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు. నార్త్ లో హృతిక్ చూసుకుంటే సౌత్ సహా యూఎస్ మార్కెట్ లో ఎన్టీఆర్ తన స్టామినా చూపిస్తున్నాడు. అయితే ట్రైలర్ తర్వాత ఇతర పాటలు, ట్రైలర్ లాంటివి ఇంకా రావాల్సి ఉంది. మరి వీటిలో ట్రైలర్ పై ఇంట్రెస్టింగ్ రూమర్ వినిపిస్తుంది. దీనితో అయాన్ ముఖర్జీ స్పెషల్ కేర్ ని విఎఫ్ఎక్స్ విషయంలో తీసుకుంటున్నట్టుగా తెలుస్తుంది. అలాగే ఈసారి ఎన్టీఆర్ పై ఎలివేషన్స్ కూడా గట్టిగా ఉండేలా చూస్తున్నారట. అయితే టీజర్ కి విజువల్ ఎఫెక్ట్స్ విషయంలో వచ్చిన కామెంట్స్ ఇపుడు రాకుండా మరింత నాచురల్ విజువల్ ఎఫెక్ట్స్ కనిపించే విధంగా డిజైన్ చేయిస్తున్నట్టు తెలుస్తుంది. మరి ఈ ట్రైలర్ ఎప్పుడు రిలీజ్ అనేది ఇంకా తెలియాల్సి ఉంది. ఇక ఈ సినిమాలో కియారా అద్వానీ హీరోయిన్ గా వర్క్ చేస్తున్నారు. పైగా ఈమె క్యారెక్టర్ కూడా చాలా సాలిడ్ యాక్షన్ తో ఉండబోతుంది. ముఖ్యంగా ఈ సినిమాలో ఎక్కడా కూడా డిజప్పాయింట్ చేసేలా కనిపించడం లేదు. దీంతో పాటు ఎన్టీఆర్ దేవర మూవీ తర్వాత మరింత ఎఫెక్టివ్ వర్క్ ని అందించే పనిలో ఉన్నట్లు కూడా తెలుస్తుంది. దీంతో ఆడియన్స్ ఆయన లుక్స్ అండ్ యాక్షన్ సీక్వెన్స్ ల కోసం ఎంతగానో వెయిట్ చేస్తున్నారు. ఇక దేవర 2 పై కూడా ఎన్టీఆర్ ఫోకస్ చేయగా.. ప్రశాంత్ నీల్ తో డ్రాగన్ ప్రాజెక్ట్ పై ఫోకస్ చేస్తున్నారు. మరి ఎన్టీఆర్ నుండి నెక్స్ట్ వచ్చే ప్రాజెక్ట్స్ పై కూడా ఆడియన్స్ ఫుల్ గా ఫోకస్ చేస్తున్నారు.

# స్పిరిట్.. మ్యూజిక్ వర్క్ ఫినిష్?

ప్రభాస్ పాన్ ఇండియా క్రేజ్‌తో చేస్తున్న సినిమాల లైన్ లో స్పిరిట్ ప్రాజెక్ట్ పై స్పెషల్ అంచనాలు ఉన్నాయి. సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్ లో వస్తున్న ఈ యాక్షన్ డ్రామా సినిమాపై ఇప్పటికే భారీ హైప్ క్రియేట్ అయ్యింది. అర్జున్ రెడ్డి, కబీర్ సింగ్, యానిమల్ వంటి సినిమాలతో భారీ హిట్స్ అందుకున్న వంగా.. ఇప్పుడు ప్రభాస్‌ను పోలీస్ గెటప్‌లో చూపించబోతున్నాడు. ఇది సందీప్ కు, ప్రభాస్ కు కలిసొచ్చే క్రేజీ కాంబినేషన్ గా ఇండస్ట్రీ అంతా ఇంట్రెస్టింగ్ గా వెయిట్ చేస్తుంది. ప్రభాస్ ఈ సినిమాకి సెప్టెంబర్ నుండి పూర్తిగా డేట్స్ కేటాయించనున్నాడు. ఇప్పటికే రాజాసాబ్ షూట్ ను కంప్లీట్ చేసుకోగా.. వేగంగా పనులు జరుపుతున్న ప్రభాస్, ఆ తర్వాత స్పిరిట్ కోసం పూర్తిగా డెడికేట్ అయ్యేలా ప్లాన్ చేసుకున్నట్టు టాక్. కాగా, రీసెంట్ గా రిలీజ్ అయిన అప్డేట్ ప్రకారం.. సందీప్ తన మ్యూజిక్ డైరెక్టర్ హర్షవర్ధన్ రమేశ్వర్‌తో కలిసి ఈ సినిమా మ్యూజిక్ పనులు పూర్తి చేశారట. స్పిరిట్ సినిమాను మ్యూజికల్ బ్లాక్ బస్టర్ గా క్రియేట్ చేయాలని దర్శకుడు, మ్యూజిక్ డైరెక్టర్ కలిసి లక్ష్యంగా పెట్టుకున్నారట. ఇప్పటికే హర్షవర్ధన్ తన అద్భుతమైన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో అర్జున్ రెడ్డి, యానిమల్ సినిమాలకు స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచాడు. ఇప్పుడు స్పిరిట్ కోసం కూడా కంటెంట్ ఉన్న మ్యూజిక్‌తోనే ముందుకు వెళ్తున్నట్లు టాక్. ఈ సినిమాకు సంబంధించి పాటల కంపోజింగ్ పనులు పూర్తయ్యాయని తెలుస్తుండగా, ప్రస్తుతం లిరిక్స్, వోకల్స్ పనులు మాత్రమే మిగిలి ఉన్నాయట. ఈ మ్యూజికల్ స్ట్రాటజీ వల్ల సినిమా నాన్ థియేట్రికల్ మార్కెట్ కూడా పవర్ఫుల్ గా ఉండే అవకాశం ఉంది. ప్రత్యేకంగా ప్రతి ఎమోషన్‌కు తగిన బీజీఎం ప్లాన్ చేయడం, కథనంలో మ్యూజిక్ కు సెంటర్ స్టేజ్ ఇవ్వడం వంటి పాయింట్లపై సందీప్ చాలా సీరియస్‌గా పనిచేశాడట. ఇదే వంగా స్టైల్‌లో ఉండే మరో సినిమా కావడం వలన స్పిరిట్ లోని సాంగ్స్, స్కోర్ భారీగా ఆకట్టుకుంటాయని యూనిట్ అంటోంది. ఇదిలా ఉంటే.. సెప్టెంబర్ రెండో వారం నుండి సినిమా రెగ్యులర్ షూట్ మొదలు పెట్టేందుకు టీమ్ ఏర్పాట్లు పూర్తి చేసింది. హైదరాబాద్‌లో మొదటి షెడ్యూల్ ప్లాన్ చేయగా, తర్వాత యూరప్‌లో మేజర్ పోర్షన్ షూట్ చేయనున్నారు. కథ మొత్తం పోలీస్ పాత్ర చుట్టూ తిరుగుతుందట. అందుకే ఇందులో ప్రభాస్ లుక్, నటన రెండూ కొత్తగా ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. ఇక ప్రభాస్ ప్రజంట్ బ్యాక్ టు బ్యాక్ భారీ ప్రాజెక్ట్స్ లో యాక్ట్ చేస్తున్న సంగతి తెలిసిందే.

